మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 15.07.2026 | సంపుటి : 01 | సంచిక : 192 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 15.07.2026 | Volume : 01 | Issue : 192 | Pages : 12 | Cost : 2/- |







## ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులు
# ప్రారంభించాలి..

### ఫ్యూచర్ సిటీ-బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారికి అనుమతులు

- రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయ రహదారి నిర్మించాలి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



**న్యూఢిల్లీ,జులై 14 :** రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి ఇప్పటికే 95 శాతం భూసేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర క్యాబినెట్ అనుమతి ఇప్పించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఆర్ఆర్ఆర్ రెండువైపులా ఏకకాలంలో పనులు ప్రారంభమైతే నిర్మాణం త్వరగా పూర్తవుందుని, నిర్మాణ వ్యయం తగ్గుతుందని సీఎం తెలిపారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తామని ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్నందున వెంటనే ఆ రహదారికి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్‌కు 12 వరుసల రహదారి మంజూరు చేస్తే హైదరాబాద్-విజయవాడల మధ్య 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను బందరు పోర్ట్‌కు సరకు రవాణా వేగవంతమవుతుందని సీఎం వివరించారు. మన్ననూరు-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి అటవీ

మిగతా2లో...

## అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో
# విమానాశ్రయాల నిర్మాణం

- ఎంఆర్‌వో, ఎయిర్ కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలి..
- కాకతీయ సంస్కృతికి అద్దం పట్టేలా వరంగల్ విమానాశ్రయం
- ఆదిలాబాద్‌కు అవసరమైన భూ సేకరణచేపడతాం
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,జులై 14 :** తెలంగాణ రాష్ట్రంలో నిర్మించనున్నవరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతోనిర్మించాలని పౌర విమాన యాన శాఖ మంత్రి రామ్మోహన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యూహాత్మకంగా, వాణిజ్య పరంగా వరంగల్, ఆది లాబాద్ విమానాశ్రయాలకు ఉన్న మెరుగైన పరి స్థితులను సీఎం వివరించారు. మిగతా2లో...

## ఎన్యూమరేషన్ ఫారాలను
# అందజేయండి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి



**హైదరాబాద్,జులై 14 :** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా అందజేసిన ఎన్యూరేషన్ ఫారాలను వెంటనే పూర్తి చేసి బిఎల్ఒలకు వెంటనే

మిగతా2లో...

# మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఇకలేరు..!



**అమరావతి,జులై 14 :**ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైకాపా సీనియర్ నాయకుడు ముద్రగడ పద్మనాభం కాపు ఉద్యమంతో ప్రసిద్ధి చెందిన ముద్రగడ పద్మనాభం ఇకలేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన 73 ఏళ్ల వయసులో అందర్నీ విషాదంలో

మిగతా2లో...

## నాణ్యమైన, నిరంతరాయ
# విద్యుత్ సరఫరా

- రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాలు
- ఎర్రవల్లి వద్ద రూ.155 కోట్లతో ఉప కేంద్రం నిర్మాణం
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



2లో



## ఎల్‌నినో పరిస్థితులకనుగుణంగా
# పంటల ప్రణాళిక

**మెట్ట పంటలకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలి**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్,జులై 14 :**ఈ రోజు నిర్వహించిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసు కున్నారు. ఈ ఏడాది తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా నమోదవుతోందన్నారు. దీంతో కృష్ణా, గోదావరి ఆయకట్టు ప్రాంతాల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు సరైన సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయశాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల శాఖ, భారత వాతావరణ శాఖ అధికారులు సమన్వయంతో మిగతా2లో...

## ఊరూరా బిఆర్ఎస్
# కుట్రలపై ప్రచారం

- కెసిఆర్ హయంలోనే కూలిన కాళేశ్వరం
- కేంద్ర నిపుణలు సూచనల మేరకు నీటి విడుదల
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్,జులై 14 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే కాళేశ్వరం కుంగిపోయిందని బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విరుచుకుపడ్డారు. కాళేశ్వరం కూలడానికి కారణం బీఆర్ఎస్ అని ఆరోపించారు. ఊరూరా తిరిగి బీఆర్ఎస్ చేసిన కుట్రలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రక్తం ప్యాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. ఎన్‌డీఎస్ఏ తుది నివేదిక ఇచ్చి కాళేశ్వరంలో నీటిని నింపమని చెబితే.. వెంటనే నింపుతామని చెప్పారు. ఇంజినీర్లు ఇచ్చిన సలహాలను పాటిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉపయోగంలోకి

మిగతా2లో...



## ఆషాఢ బోనాలకు
# భారీగా ఏర్పాట్లు

- భక్తులకు ఇబ్బంది లేకుండా భద్రతా చర్యలు
- నగర పోలీస్ అధికారులతో సజ్జన్నార్ సమీక్ష

**హైదరాబాద్,జులై 14 :** ఆషాఢ బోనాల ఉత్సవాలు శాంతియుతంగా, వైభవంగా నిర్వహించడమే లక్ష్యమని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ బోనాలు.. మొదటి 15 రోజులు అత్యంత కీలకమని తెలిపారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. మంగళవారం బంజారా హిల్స్‌లోని టీజీఐసీసీసీలో ఆషాఢ బోనాలపై ఆ శాఖ అధికారులతో సజ్జన్నార్ సమీక్ష నిర్వహించారు. ఈ బోనాలకు పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. జూలై 16 నుంచి ఆగస్టు13వ తేదీ వరకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గోల్కొండ, బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ ఆలయాలపై మిగతా2లో...

## సోషల్ మీడియాలో
# ఇందిరమ్మ ఇండ్ల హవా

- హోం టూర్ వీడియోల హల్ చల్
- ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేస్తాం-
- ఎక్స్ వేదికగా మంత్రి పొంగులేటి



2లో

# అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విమానాశ్రయాల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి ఢిల్లీలోని పౌరవిమానయాన శాఖ కార్యాలయం లోమంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగావరంగల్ విమానాశ్రయ పనులపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానమైఉండడంతో పాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఇతరపరిశ్రమలతో వరంగల్కీలకనగరంగా ఉందని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా మరింతగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం తెలియజేశారు. ఉత్తరతెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలతో పాటు నల్గొండజిల్లాలకు కేంద్రంగా వరంగల్ ఉంటుందని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలో ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్), ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే భూ సేకరణ పూర్తి చేసినందున టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు. 2028, జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగావరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లపై కేంద్ర మంత్రి, సీఎం చర్చించారు. వరంగల్‌కు ఘనమైన చరిత్ర ఉన్నందున, కాకతీయ చరిత్ర, సంస్కృతికి అద్దంపట్టేలా డిజైన్లు ఉండాలనిభావిస్తున్నట్లు సీఎం తెలిపారు. అందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సుముఖత వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణశాఖ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్ట్‌తో పాటు పౌర విమానాశ్రయంనిర్మించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం విజ్ఞప్తి చేశారు. రెండు ఎయిర్‌పోర్ట్‌లకు అవసరమైన భూమిని సేకరించి అందజేస్తామని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలో మాదిరే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ లోనూ ఎంఆర్‌వో, ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు నెలకొల్పాలన్నారు. వరంగల్, ఆదిలాబాద్ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణసంస్థలు (ఈ-ఃక్ష)నెలకొల్పాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హుస్సేన్ సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలని రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సూచించారు. అందుకు అవసరమైనప్రతిపాదనలుసమర్పించాలని కేంద్ర మంత్రి సీఎంకు సూచించారు. సమావేశంలోనల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వసలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీకె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీకోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, పౌరవిమానయాన శాఖ సెక్రటరీ మురళీధర్మోహోల్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ విపిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయాలు ఎన్నికల సమయానికే పరిమితం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశం అనంతరం సీఎం విలేకరులతో మాట్లాడారు. దేశాల అభివృద్ధిలో విమానాశ్రయాలుకీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణలోనూ విమానాశ్రయాల అభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగాల కల్పన, అభివృద్ధికి తాము పాటుపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ అంశాల్లో తమకుసహకరిస్తుందని, ఎక్కడైనా సమస్యలుంటే కేంద్ర మంత్రులను కలిసి చర్చిస్తున్నామని తెలిపారు.

# నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా

**మహబూబ్‌నగర్,జులై 14 :** నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం వడ్డేపల్లి మండలం శాంతినగర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చాపర్ లో వచ్చిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర అతిధులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు, మొక్కలతో స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. జులేకల్ గ్రామానికి రోడ్డు మార్గంలో చేరుకొని అలంపూర్ నియోజకవర్గంలోని జులేకల్, పచ్చర్ల, పుల్లూరు, మేడికొండ ప్రాంతాల్లో నిర్మించిన 33/11 కెవి ఉపకేంద్రాలను ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. అలాగే ఎర్రవల్లి మండల కేంద్రం వద్ద రూ.155 కోట్ల నిధులతో 220/132/33 కెవి ఉపకేంద్రం నిర్మాణానికి కూడా ఇక్కడే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రసంగించారు. జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మంగళవారం రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, సంస్థ డైరెక్టర్లు శివాజీ, నరసింహులు, రూరల్ జోన్ సీఈ బాలస్వామి, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఇన్చార్జి ఎస్ఈ నాగరాజు, డిఈ రవి ప్రసాద్, ఇతర ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, జిల్లా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితులకనుగుణంగా పంటల ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

పనిచేసి రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని చెప్పారు. వర్షపాతం తక్కువగా ఉన్నందున జొన్న, సజ్జ, కొర్ర, పెసర, మినుము, కంది వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని మంత్రి సూచించారు. అలాగే శాస్త్రవేత్తలు సూచించిన విధంగా తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే అధిక దిగుబడి పంట రకాలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఐఐఎంఆర్ డైరెక్టర్ మాట్లాడుతూ కొర్ర, సజ్జ, జొన్న వంటి చిరుధాన్యాల సాగును పెంచాలని రైతులకు సూచించారు. భారత వాతావరణ శాఖ, హైదరాబాద్ సంచాలకురాలుస్టెల్లా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటివరకు సాధారణం కంటే 30 నుంచి 35 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. వచ్చే మూడు నెలల్లో కూడా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున తక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ ఎగువ రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా ఉండటంతో కృష్ణా, గోదావరి నదుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందన్నారు. అందువల్ల నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలు సాగు చేయాలని సూచించారు. భూగర్భ జలాల శాఖ డైరెక్టర్ జిల్లాల వారీగా భూగర్భ జలాల పరిస్థితిని వివరించారు. రాబోయే రోజుల్లో నీటి మట్టం మరింత తగ్గే అవకాశం ఉన్నందున వరి, చెరకు వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి . సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి, సహకార శాఖ ప్రత్యేక సంచాలకులు రాహుల్ రాజ్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, నీటిపారుదల శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్ మధుసూదన్ రావు, భూగర్భ జలాల శాఖ సంచాలకులు లక్ష్మణ్, భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ సత్యవతి, ఐఎండీ శాస్త్రవేత్త డాక్టర్ శ్రావణి, భారత నూనెగింజల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ సురేష్, మెట్ట పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ కె.వి. రావు, అలాగే ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ మహాదేవప్ప పాల్గొ న్నారు. కార్యక్రమంలో ఆయా రంగాలకు సంబం ధించిన నిపుణులు రైతులకు ఎల్‌నినో పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే పంటల నిర్వహణ, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై పలు సూచనలు చేశారు.

# ట్రైబల్ ఏరియాల్లో ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధి

**ఆస్పత్రుల్లో అభివృద్ధికి కొత్త పాలసీతో ముందుకు వెళుతున్నాం**

**ప్రజలకు సమీపంలో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు**

**భద్రాద్రిని కొత్తగూడెం జిల్లా ప్రతినిధులతో మంత్రి దామోదర సమీక్ష**



**హైదరాబాద్,జులై 14** భద్రాద్రి కొత్తగూడెం సహా, రాష్ట్రంలోని అన్ని ట్రైబల్ ఏరియాల్లో ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధికి కొత్త పాలసీని తీసుకొస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఐటీడీఏల పరిధిలో ఉన్న అన్ని ఏరియా హాస్పిటల్స్‌లో, దశలవారీగా సీటీ స్కాన్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో జనాభా ప్రాతిపదికన కాకుండా, ప్రజలకు సమీపంలో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా దూరాన్ని బట్టి హాస్పిటళ్లను అభివృద్ధి చేస్తామని, అవసరమైన చోట కొత్త సబ్ సెంటర్లు, పీహెచ్‌సీలను మంజూరు చేస్తామన్నారు. అవసరాన్ని బట్టి ప్రస్తుతం ఉన్న పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా హాస్పిటళ్లలను అప్‌గ్రేడ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సెక్రటేరియట్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనుకయ్య, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవిందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. కొత్తగూడెం మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంత్రిని కోరారు. ఎంసీహెచ్, జీజీహెచ్ నడుమ డిస్టన్స్ ఎక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో ఎంసీహెచ్‌కు ప్రత్యేకంగా ఒక ఇంచార్జ్ సూపరింటెండెంట్‌ను నియమించాలన్నారు. కొంత మంది డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కూనంనేని కోరారు. జిల్లాలో ప్రతి మండలానికి ఒక అంబులెన్స్, కొత్తగా 4 దయాలసిస్ సెంటర్లు మంజూరు చేసినందుకుగానూ ఎమ్మెల్యేలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కమ్యునిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్‌కు అనుబంధంగా అంబులెన్స్‌లను మంజూరు చేయాలని ఎమ్మెల్యేలు కోరారు. కొత్తగూడెం జిల్లాల్లోని ఏరియా హాస్పిటల్స్‌లో సీటీ స్కాన్ యంత్రాలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని పీహెచ్‌సీలలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వాటిని అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. టీచింగ్ హాస్పిటల్, జిల్లా హాస్పిటల్, ఏరియా హాస్పిటళ్లు, సీహెచ్‌సీలలో జనరేటర్లు ఇటీవలే ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, తమది అటవీ ప్రాంతం అయినందున వర్షాల సమయంలో పవర్ కట్ సమస్య ఉంటుందని, ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని పీహెచ్‌సీలలోనూ జనరేటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి దామోదర మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అడవులు, కొండలు, దూర ప్రాంతాలు, రవాణా సమస్యలు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో అడ్డంకులు కాకూడదు అన్నారు.

## మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఇకలేరు..!

(మొదటి పేజీ తరువాయి)

ముంచుతూ ఈ లోకాన్ని విడిచి వెళ్లారు. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో జన్మించిన ముద్రగడ.. తండ్రి వీర రాఘవరావు స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చారు. వీర రాఘవరావు ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందగా.. 1978లో జనతా పార్టీ ఎమ్మెల్యేగా ముద్రగడ తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన మంత్రిగా సేవలందించారు.కన్నుమూశారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధ పడుతున్న ముద్రగడ మంగళవారం సాయంత్రం ప్రాణాలు విడిచారు. హైదరాబాద్ సింధు ఆస్పత్రిలో శ్వాసకోస సమస్యకు చికిత్స పొందుతూ.. పరిస్థితి విషమించడంతో ముద్రగడ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో ఏపీలో విషాదం నెలకొంది.

## ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం పనులు ప్రారంభించాలి..

(మొదటి పేజీ తరువాయి)

శాఖ అనుమతులు ఇప్పించేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్‌ధరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. నల్లమల అభయారణ్యం, శ్రీశైలం ఆలయం, శ్రీశైలం జలాశయాలు ఈ కారిడార్ పరిధిలో ఉంటాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా మంచిర్యాల నుంచి హైదరాబాద్‌కు ఆరు వరుసల ప్రత్యామ్నాయ రహదారికి అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యామ్నాయ రహదారికి అవసరమైన భూ సేకరణ తాము చేపడతామని సీఎం తెలిపారు. ఈ ప్రత్యామ్నాయ రహదారి వ్యవసాయ, వ్యాపారపరంగా నూతన అవకాశాలను సృష్టిస్తుందని సీఎం తెలిపారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ దితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో ఇందిరమ్మ ఇండ్ల హవా

**హైదరాబాద్,జులై 14 :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన రోజు నుంచి గృహ ప్రవేశం వరకు తమ ఆనందాన్ని, అనుభవాలను అనేక మంది లబ్దిదారులు యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తొలిదశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రెండో దశలో 2.5 లక్షల ఇండ్లు.. మూడో దశ, నాలుగో దశ, ఐదో దశ.. ఇలా ప్రతి పేదవాడి సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల రూపంలో సాకారం చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేదల చిరునవ్వులే మా ప్రభుత్వానికి గొప్ప పురస్కారాలని పేర్కొన్నారు. గతంలో లాగా మభ్య పెట్టే కార్యక్రమంగా కాకుండా పేదలకు ఇళ్లను నిర్మించి ఇస్తున్నామని, అందుకు వీడియోలే సాక్ష్యమనితెలిపారు.

## ఊరూరా బిఆర్‌ఎస్ కుట్రలపై ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

రావాలంటే ఏం చేయాలో నిపుణులు చెబితే వెంటనే అమలు చేస్తామని మంత్రి వెల్లడించారు. ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. కరవును దృష్టిలో పెట్టుకొని ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే మేడిగడ్డ, కన్నెపల్లి విషయంలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వర్షాలు తక్కువ పడతాయని శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణులు చెబుతున్నారన్నారు. ఎల్‌నినోను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తరఫున సూచనలు చేస్తున్నామని చెప్పారు. కరవును దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్నామ్యాయ పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలుగా అంతర్గతంగా ఎన్ని సమస్యలు ఉన్నా కలిసి ఎదుర్కోవాలని.. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఆషాఢ బోనాలకు భారీగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. టాస్క్‌ఫోర్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, సిటీ ఆర్మ్‌డ్, రిజర్వ్, క్విక్ రియాక్షన్ టీమ్స్ భారీగా మోహరిస్తున్నట్లు వివరించారు. భక్తులకు సమాచారం కోసం ఆలయాల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ వివరించారు. మహిళా భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని.. అందుకోసం షీ టీమ్స్‌తో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈవ్ టీజింగ్, గొలుసు దొంగతనాలు, మొబైల్ స్నాచింగ్, జేబుదొంగలపై ఉక్కుపాదం మోపనున్నట్లు చెప్పారు.

గత బోనాల్లో 644 మంది ఆకతాయిలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని ఆయన గుర్తు చేశారు. బోనాల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, ఘటాల ఊరేగింపులకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని నగర సీపీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయండి

(మొదటి పేజీ తరువాయి)

అందజేసి మీ యొక్క అమూల్యమైన ఓటుహక్కును కాపాడుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఐఎఎస్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. బిఎల్‌ఒలు అందజేసిన ఫారాల్లో ఎలాంటి తప్పులు లేకుండా పూరించి, ఫోటోలను అతికించి బిఎల్‌ఒలకు అందించాలని సిఇఒ కోరారు. ఎన్యూమరేషన్ ఫారంలో తప్పనిసరిగా ఓటర్ సంతకం, తేదీతో పాటు బిఎల్‌ఒల సంతకం ఉండేలా చూసుకోవాలని సూచించారు. బిఎల్‌ఒలు ఓటర్లకు అందజేసిన రెండు ఎన్యూమరేషన్ ఫారాల్లో ఒకటి బిఎల్‌ఒలకు ఇవ్వాలని, మరొకటి ఓటర్ భద్రపరుచుకోవాలని పేర్కొన్నారు. పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను బిఎల్‌ఒలకు ఇస్తేనే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో ఓటరు పేరు నమోదు అవుతుందని స్పష్టం చేశారు. 2002 ఓటరు జాబితాలో ఓటర్ వివరాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా నింపాలని, ఒకవేళ అటువంటి వివరాలను లేకపోయిన ప్రస్తుత వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాలను నింపి బిఎల్‌ఒలకు అందజేయాలన్నారు. రాష్ట్రంలోని మొత్తం3,38,26,448 మంది ఓటర్లలో ఇప్పటివరకు 1,66,70,610 మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను సమర్పించారు. సర్ పక్రియ జూన్ 25 నాడు ప్రారంభమైందని, మరో పది రోజుల్లో ఈ పక్రియ ముగుస్తుందని, ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే బిఎల్‌ఒలకు అందజేయాలని సూచించారు.

# మండల కాంగ్రెస్ నియామకాల్లో విశ్వకర్మలకు ప్రాధాన్యత నివ్వాలి

● పోలోజు శ్రీనివాస్ డిమాండ్



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జులై 14 (ప్రజావాణి):**కాంగ్రెస్ పార్టీ మండల సంస్థాగత, అనుబంధ సంఘాల నియామకాల్లో విశ్వకర్మ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని విశ్వకర్మ సంఘం జిల్లా నాయకులు, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్ విశ్వకర్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుంచి నిరంతరం అంకితభావంతో, విధేయతతో పనిచేస్తూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి విశ్వకర్మలు శాయశక్తులా కృషి చేశారని ఆయన గుర్తుచేశారు. అయినప్పటికీ, ఇటీవల ప్రకటించిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ నియామకాల్లో విశ్వకర్మ సామాజిక వర్గాన్ని పూర్తిగా విస్మరించి మొండిచేయి చూపడం విచారకరమన్నారు. "పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడిన విశ్వకర్మలకు జిల్లా కమిటీలో అన్యాయం జరిగిందని. రాబోయే మండల కాంగ్రెస్ కమిటీలు, అనుబంధ సంఘాల కార్యవర్గ నియామకాల్లోనైనా ఆ తప్పును సరిదిద్ది, విశ్వకర్మలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సానుకూలంగా స్పందించి, తమ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా పోలోజు శ్రీనివాస్ విశ్వకర్మ విజ్ఞప్తి చేశారు.

# మైనర్ డ్రైవింగ్‌కు ప్రోత్సాహమిస్తే శిక్షలు తప్పవు

● ఈ. రాహుల్ కుమార్, మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్,ఆర్మూర్



**ఆర్మూర్ టౌన్, జూలై 14(మన సమగ్ర ప్రజావాణి)**:ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలో మైనర్లు వాహనాలు నడపకుండా నిరోధించేందుకు రవాణా శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) ఈ. రాహుల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు ద్విచక్ర లేదా నాలుగు చక్రాల వాహనాలు నడిపేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని విజ్ఞప్తి చేశారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే మోటారు వాహనాల చట్టం--1988లోని సెక్షన్ 199ఏ ప్రకారం వాహన యజమాని లేదా సంరక్షకుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం రూ.25 వేల వరకు జరిమానా, జైలు శిక్ష, సంబంధిత వాహనం రిజిస్ట్రేషన్‌ను ఒక సంవత్సరం పాటు రద్దు చేసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే నేరానికి పాల్పడిన మైనర్‌కు 25 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేయరాదనే నిబంధన కూడా అమల్లో ఉంటుందని వివరించారు.ఇటీవల నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మైనర్లు నడిపిన వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సంబంధిత వాహన యజమానులు, తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ. రాహుల్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే సురక్షితమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి ఎస్సై పరమేష్



**ప్రజావాణి శాయంపేట** మండలంలోని అప్పయ్యపల్లి గ్రామంలో సర్పంచ్ కౌడగాని సుప్రియ వినయ్ కుమార్ మరియు గ్రామ పాలకవర్గం సభ్యుల, గ్రామ పెద్దల సహకారంతో 60 వేల రూపాయల విలువైన 8 ఎల్ పి , 4 మెగా పిక్సెల్ సిసి కెమెరాల కోసం ఎస్సై పరమేష్ సమక్షంలో సీసీ కెమెరాలు డెమోన్స్ట్రేషన్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై పరమేష్ మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని చెప్పారు ప్రతి గ్రామంలో పెద్దలు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు

# ప్రభుత్వ భూములను కాపాడండి.. హైడ్రా ప్రజావాణిలో బంధంకొమ్ము వాసుల ఫిర్యాదు



**అమీన్పూర్, జూలై 14 (ప్రజావాణి):** అమీన్పూర్ డివిజన్ పరిధిలోని బంధంకొమ్ము ప్రాంతంలో ప్రజా అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి రక్షించాలని బంధంకొమ్ము వాసులు హైడ్రా ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. స్థానికుల వివరాల ప్రకారం, బంధంకొమ్ము సర్వే నంబర్ 343లోని సుమారు 2.15 ఎకరాల ప్రభుత్వ భూమిని స్మశానవాటిక, వాటర్ ట్యాంక్, ప్రభుత్వ పాఠశాల కోసం కేటాయించారు. 2003లో అప్పటి అమీన్పూర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి శశికళ యాదవ్ రెడ్డి హయాంలో ప్రభుత్వ నిధులతో వాటర్ ట్యాంక్, ప్రభుత్వ పాఠశాల నిర్మాణాలు చేపట్టినట్లు వారు తెలిపారు. అయితే, 2007లో రెవెన్యూ అధికారులు ఈ భూమిని కొందరు వ్యక్తులకు కేటాయించారని కబ్జాదారులు చెబుతున్నప్పటికీ, ఆ వాదనలో ఎలాంటి వాస్తవం లేదని స్థానికులు పేర్కొన్నారు.అదేవిధంగా బీరంగూడ గ్రామంలోని సర్వే నంబర్ 993లో ఉన్న సుమారు 15 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా కబ్జాలకు గురవుతోందని, ఆ భూమిని వెంటనే సర్వే చేసి ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని హైడ్రా అధికారులకు వినతి చేశారు.ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా ప్రజావాణి అధికారులు సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించి, భూ వివరాలను ధృవీకరించి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సూచించినట్లు తెలిసింది.ప్రజా అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములు, 2003లో ప్రభుత్వ నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంక్, ప్రభుత్వ పాఠశాల, స్మశానవాటిక వంటి ప్రజా ఆస్తులను పరిరక్షించి ఆక్రమణల నుంచి కాపాడాలని బంధంకొమ్ము వాసులు ప్రభుత్వాన్ని కోరారు.

# పెర్కిట్ జడ్పీహెచ్ఎస్‌లో సామాజిక తనిఖీ

● పాఠశాల రికార్డులు, మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సేవలపై జిల్లా విద్యాశాఖ (సర్వ శిక్షా అభియాన్) అధికారిణి హరిణి పరిశీలన





**ఆర్మూర్ టౌన్, జూలై 14 (మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ పట్టణ పరిధిలోని పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ (సర్వ శిక్షా అభియాన్) అధికారిణి హరిణి గురువారం పాఠశాలను సందర్శించి ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యా, పరిపాలనా వ్యవస్థపై సమగ్ర తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు, మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం) రికార్డులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, పేరెంట్స్--టీచర్స్ మీటింగ్, సిబ్బంది సమావేశాల రిజిస్టర్లను పరిశీలించారు. అదేవిధంగా సైన్స్ ల్యాబ్, మ్యాథ్స్ ల్యాబ్, గ్రంథాలయం, తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, వంటగది, బాలురు, బాలికల మరుగుదొడ్ల పరిశుభ్రతను తనిఖీ చేశారు.విద్యార్థులకు అందుతున్న స్కాలర్‌షిప్‌లు, క్రీడా సామగ్రి, పాఠశాల గ్రాంట్ల వినియోగం, ఉచిత నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాల పంపిణీ వివరాలను రికార్డుల ద్వారా పరిశీలించారు. అలాగే విద్యార్థుల ఫిర్యాదుల రిజిస్టర్లను పరిశీలించి సమస్యలపై ఆరా తీశారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, కొత్తగా చేరిన వారి వివరాలు, రోజువారీ హాజరు, అమలవుతున్న ఆరోగ్య శిబిరాలు, విద్యార్థులకు అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె, అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళేశ్వరాన్ని రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ వాడుకుంటోంది:

● ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 14**కరీంనగర్, కాళేశ్వరం ప్రాజెక్టును కరువు సమస్యతో ముడిపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆరోపించారు. కరీంనగర్ ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కేటీఆర్ కరీంనగర్ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన విజయరమణరావు, వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ వరుస వైఫల్యాలను చవిచూశారని, ఇప్పుడు ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో భారీ అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచే చెబుతోందన్నారు. అప్పట్లో ఆ ప్రాజెక్టు ద్వారా లబ్ధి పొందిన బీఆర్ఎస్ నాయకులే ఇప్పుడు కరువు పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.మాజీ మంత్రి హరీష్‌రావు మూడు నెలలు మంత్రి పదవి ఇస్తే కాళేశ్వరం ప్రాజెక్టును సరిచేస్తానని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. ఆయన మంత్రిగా ఉన్న కాలంలోనే ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు బయటపడ్డాయని, బ్యారేజీలు దెబ్బతిన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం మంత్రి పదవి కోరడం పెండింగ్ వసూళ్ల కోసమేననే అనుమానాలు కలుగుతున్నాయని ఎద్దేవా చేశారు.తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ఉంటే రాష్ట్రానికి మరింత ప్రయోజనం చేకూరేదని, కానీ రాజకీయ ప్రయోజనాలు, అక్రమార్జనే లక్ష్యంగా గోదావరిపై ప్రాజెక్టు నిర్మించారని విమర్శించారు. నిర్మాణం పూర్తయి కొద్ది కాలంలోనే మూడు బ్యారేజీలు దెబ్బతినడానికి కారణాలపై బీఆర్ఎస్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ఎండీ) ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోందని పేర్కొన్నారు. అలాగే స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి దూరదృష్టితో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇప్పటికీ ఉత్తర తెలంగాణకు జీవనాడిగా నిలిచిందన్నారు.కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోస్తే ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ఇంజినీరింగ్ నిపుణులు నివేదించినందునే ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరిస్తోందని చెప్పారు. ఎన్‌డీఎస్ఏ సూచనలు, నివేదికల మేరకే ప్రభుత్వం తదుపరి నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మాజీ సూడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆకుల నర్సయ్య, కార్పొరేటర్లు పడాల అజయ్ గౌడ్, చెల్లోజ రాజు, అజయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుల బాంధవులకు సేవ చేయడమే మున్నూరు కాపు సంఘం కర్తవ్యం:

● జిల్లా అధ్యక్షుడు జడల సురేందర్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 14** పెద్దపల్లి పట్టణంలోని సుభాష్ నగర్‌కు చెందిన మున్నూరు కాపు కుల బాంధవుడు, వైద లింగన్న కుమారుడు వైద లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో పరమపదించారు. ఈ క్రమంలో స్థానిక సుభాష్ నగర్ మిత్రులు, కుల సోదరులు మరియు జిల్లా మున్నూరు కాపు సంఘం అందరూ కలిసికట్టుగా స్పందించి, వారి కుటుంబానికి రూ. 42,000ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు జడల సురేందర్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుల బాంధవులకు సేవ చేయడమే తమ సంఘం యొక్క ముఖ్య కర్తవ్యమని స్పష్టం చేశారు. కుల సేవలో ఎవరు ఎన్ని అనుకున్నా, ఎన్ని ఆటంకాలు ఎదురైనా తాము వెనకడుగు వేయకుండా చేతనైనంత వరకు సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా చేసుకుంటూ పోతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో అందుగులపల్లెలో ఇల్లు కూలిపోయిన బాధితులకు సహాయం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఏ మండలంలో కుల సోదరులకు ఆపద వచ్చినా ఆ యొక్క మండల సంఘంతో కలసి కుల బంధువులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జిల్లాలోని కుల సోదరులంతా ఇదే సహాయ గుణం మరియు ఐక్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సహాయం చేసిన కుల బంధువులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజయ్య మాట్లాడుతూ వైద లక్ష్మణ్ మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. సుభాష్ నగర్ ప్రాంతానికి చెందిన కుల సోదరులు, మిత్రులు పెద్ద ఎత్తున స్పందించి కేవలం ఒక్క రోజులోనే రూ. 42,000 జమ చేయడం చాలా గొప్ప విషయమని, స్పందించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. స్థానిక మండల నాయకులు ముందడుగు వేస్తే, జిల్లా మున్నూరు కాపు సంఘం తరపున మేము అండగా నిలబడతామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, వైద తిరుపతి మరియు పెద్దపల్లి మున్సిపల్ ఛైర్మన్ నుగిళ్ళ మల్లయ్య, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు అమీరిశెట్టి రామస్వామి, ఉనుకొండ శ్రీధర్, జిల్లా నాయకులు పూదరి శ్రీనివాస్, ఉప్పు రాజ్ కుమార్, అమ్మిరి శెట్టి పూర్ణచందర్, స్వామి వివేక్ పటేల్, కొమిరిశెట్టి కనకయ్య, గండు రంగయ్య, ఉనుకొండ వైకుంఠం, సొల్లూరి రాజిరెడ్డి, వెన్నం రవీందర్, ఉనుకొండ రాజు, ఉనుకొండ భూమయ్య, దేవానంది శ్రీనివాస్, ఉప్పు రమేష్, కల్వల శ్రీనివాస్, తూముల రాజేశం, తూముల ,రవితేజ పటేల్, గండు రామ్మూర్తి, సుభాష్ నగర్ మిత్రులు మరియు కుల బంధువులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

● ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్






**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 14, ప్రజావాణి:** వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు నిర్వహించనున్న "చలో సెక్రటేరియట్" కార్యక్రమానికి ముందుగా, ఈరోజు తెల్లవారుజామున మంథనిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆర్ల సందీప్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల కోసం చేపట్టిన ఉద్యమాన్ని అణచివేయడానికి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫాంలు, సరిపడా పాఠ్యపుస్తకాలు అందించలేదని, ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లకు శాశ్వత భవనాలు నిర్మించాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడంతో ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

బుధవారం , జూలై 15, 2026 | మన పత్రిక ప్రజావాణి తెలుగు డైలీ | 4

# ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వ కుట్ర

- ఎబివిపి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలో బంద్ విజయవంతం
- ఎబివిపి రాష్ట్ర నాయకులు గోస్కుల అజయ్







**జమ్మికుంట జులై 14 (ప్రజావాణి)**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏ బి వి పి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎబివిపి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలో బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు గోస్కుల అజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలుపేరుకు పోయాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని మా ప్రభుత్వంలో బకాయిలు చెల్లించడంతో పాటుగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టుమెట్లుఎక్కిందనీ అన్నారు( ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని బడ్జెట్ కాలేజిలు సైతం మూతపడుతున్నాయని పొట్టకూటి కోసం లెక్చరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారురీయింబర్స్ మెంట్ స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాదన్నారు రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారని నిరసన చేస్తే లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు రేవంత్ రెడ్డి మాట తప్పారని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామనిఅన్ని కళాశాల ప్రాంగణాలు విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తాయన్నారుపేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పాలిక నిరూప్ నగర సంయుక్త కార్యదర్శి అరీఫ్ రాజు ఆఫ్రిద్ నగర సోషల్ మీడియా కన్వీనర్ రోహిత్ మూవీస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అవసరమైన సామగ్రి పంపిణీ



**ప్రజావాణి ప్రతినిధి చింతూరు మండలం జూలై 1** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం నియోజకవర్గం చింతూరు మండలం చింతూరు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఎస్సీ హాస్టల్ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రగ్గులు, టవళ్లు, ప్లేట్లు, గ్లాసులు, స్పోర్ట్స్ షూస్, డ్రెస్సులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ పాల్గొని విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు, నిత్యావసర వస్తువులను అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మహమ్మద్. రియాజ్,హాస్టల్ వార్డెన్ తాతాజీ ,సిబ్బంది ,పాఠశాల ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డ ఈశ్వరమ్మ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ యూత్ జక్కిడి శివచరణ్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

- కాంగ్రెస్ నాయకుల్లారా నోరు జాగ్రత్త పెట్టుకొని మాట్లాడండి ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులు
- డిమాండ్ చేస్తున్నఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్



**జమ్మికుంట జులై 14 (ప్రజావాణి)**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలిగా నియమితులైన బీసీ బిడ్డ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు బీసీ మహిళను అవమానించేలా మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని వెంటనే ఈశ్వరమ్మ యాదవ్ కి యాదవ జాతికి బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిం చడమే కాకుండా, అవసరమైతే జక్కిడి శివచరణ్ రెడ్డి నివాసాన్ని ముట్టడించి నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి వ్యాఖ్యలనైనా సహించబోమనిబీసీసమాజంఐక్యంగా తగిన సమాధానం ఇస్తుందని ఉప సర్పంచ్ ల ఫోరం జమ్మికుంట మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్ తెలిపారు.

# ప్రజలకు అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి.. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి: ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి









**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో, ప్రజాప్రతినిధులతో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్లు పాల్గొన్నారు.ఒక్కో శాఖకు సంబంధించిన అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ సమస్యలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.ముఖ్యంగా వ్యవసాయ శాఖ,ఇరిగేషన్ శాఖ అధికారులతో రైతుల సమస్యలు, సాగునీటి పరిస్థితులు, వర్షాకాల పంటలపై చర్చించారు. వర్షాకాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు మరియు ఇతర వ్యవసాయ సంబంధిత అవసరాల్లో ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రైతులకు అందించే ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీ పథకాలు, పౌల్ట్రీ ఫార్మ్, ఫిష్ పాండ్స్, హార్టికల్చర్ తదితర రంగాల్లో లభించే ప్రోత్సాహకాలు, రాయితీల గురించి క్షుణ్ణంగా వివరించాలని కోరారు.విద్యుత్ శాఖకు సంబంధించి గ్రామాల్లో విద్యుత్ సమస్యలు, విద్యుత్ స్తంభాల అవసరాలు, సరఫరా పరిస్థితిపై సమీక్షించారు. రైతులకు, ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే మండలంలోని ప్రభుత్వ వైద్య సేవలు, హెల్త్ సెంటర్ల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సౌకర్యాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్కు సంబంధించి కాలువల పరిస్థితి, మల్లన్న సాగర్ నీటి సరఫరా, రైతులకు సాగునీరు అందించే అంశాలపై అధికారులతో చర్చించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు, గృహ నిర్మాణాలపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అవసరమైన సేవలు త్వరగా అందేలా అధికారులు పనిచేయాలని సూచించారు.గ్రామాల్లో అధికారులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, అవసరమైన పనులు సకాలంలో చేసి పెట్టాలని అన్నారు. చిన్నా చితకా నాయకులు చెప్పారంటూ నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తే అలాంటి విషయాలు తమ దృష్టికి వస్తాయని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు, అన్ని శాఖల అధికారులు ప్రజలతో సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విధులు నిర్వహించాలని కోరారు. ప్రతి శాఖ అధికారి గ్రామ సర్పంచ్లతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.దౌల్తాబాద్ ప్రాంతంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి రోడ్లు, కాలువల సమస్యలను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రావడం లేదని అన్నారు.మల్లన్న సాగర్ ప్రాజెక్టు ఈ ప్రాంత రైతులకు గుండెకాయ లాంటిదని, అలాంటి ప్రాజెక్టు నుంచి కాలువల ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో నీరు అందకపోవడం బాధాకరమని అన్నారు. రైతులు వర్షాకాలంలో వరి నాట్లు వేసుకుని సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. దుబ్బాకపై జిల్లా యంత్రాంగం చిన్నచూపు చూస్తుందనే భావన కలుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నూతన సర్పంచ్లు గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆయన సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# డిసిసి బ్యాంకు పొదుపు డిపాజిట్ లపై ప్రజలకు అవగాహన



**ప్రజావాణి శాయంపేట** మండలం గోవిందాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా గోవిందపూర్ సర్పంచ్ దాసి స్వాతి-శ్రావణ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం డిసిసి బ్యాంక్ ఆత్మకూర్ వారి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా పొదుపు యొక్క ప్రాముఖ్యత, రుద్రమదేవి డిపాజిట్ పథకం, బ్యాంకు ఖాతా సౌకర్యాలు, ప్రధానమంత్రి ఇన్సూరెన్స్ స్కీమ్స్, బ్యాంకు ద్వారా లభించే వివిధ రుణాల సద్వినియోగం, తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించడం వలన లాభాలు, క్రెడిట్ క్రమశిక్షణ, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, సైబర్ భద్రత గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ హరిత, శాయంపేట పిఎసిఎస్ సీఈఓ మోహన్, బ్యాంకు సిబ్బంది, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ ఫారాల స్వీకరణ కార్యక్రమం

- గ్రామసర్పంచ్ వంతడుపుల కస్తూరి ఆధ్వర్యంలో
- వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి, బూత్ స్థాయి అధికారులు బి ఎల్ ఓలు గ్రామపంచాయతీ సిబ్బంది





**జమ్మికుంట జులై 14 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లాహుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వంతడుపుల కస్తూరి ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ ఫారాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా సర్పంచ్ వంతడుపుల కస్తూరి మాట్లాడుతూ ఓటర్లు ఎస్ ఐ ఆర్ ఫారాలను పూర్తి వివరాలతో ఎలాంటి పొరపాట్లు లేకుండా నింపాలని సూచించారు. అలాగే బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓలు) ఫారాలను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు నమోదు అయ్యేలా అత్యంత శ్రద్ధతోపనిచేయాలనితెలిపారుఇంకా ఇప్పటివరకు ఎస్ ఐ ఆర్.ఫారాలు అందని వారికి తహసీల్దార్ కార్యాలయం నుంచి వెంటనే ఫారాలు తెప్పించి అందరికీ పంపిణీ చేయాలని గ్రామపంచాయతీ అధికారి రాజుకి సూచించారు గ్రామంలోని ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరూ నమోదు కాకుండా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారుఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి, బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓలు) గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొని తమ ఎస్ ఐ ఆర్ ఫారాలను సమర్పించారు.

# దళితుల భూమి కబ్జా-- వదిలిపెట్టే ప్రసక్తే లేదు.

- అక్కపాక సంపత్ కుమార్. మాదిగ జేఏసి జిల్లా నాయకులు.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం చిల్లపల్లి గ్రామంలోని దళితులకు సిరిపురం శివారులోని 170 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిని 30 సంవత్సరాల క్రితం 15 మంది దళితులకు 75 ఎకరాల ప్రభుత్వ భూమిని అసైన్డ్ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది అట్టి భూమిని కొందరు కబ్జా చేసి దున్నుకుంటున్నారు దీని విషయంలో కబ్జాదారులను మేము ఇది మా భూమి కబ్జా చేశారు మా భూమిని మాకు ఇవ్వాలి అని అడగగా మీరు ఎక్కడ చెప్పుకుంటారు చెప్పుకోండి అని బెదిరిస్తున్నారు దీని విషయంలో మంథని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదు దీనిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలియజేస్తున్నాం ఇప్పటికైనా అధికారులు స్పందించి మా బ్రతుకు తెరువుకు ఇచ్చిన భూమిని సర్వే చేయించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నాం లేని పక్షంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని తెలియజేస్తున్నాం

# ఖమ్మం బంధువులు బీటెక్ పేదవిద్యార్థికి ఆర్థిక సహాయం



**మన ప్రజావాణి మధిర ఆర్ సి జులై 14**ఖమ్మం జిల్లా ఎర్రిపాలెం మండలం ములుగు మాడు గ్రామానికి చెందిన కొత్తపల్లి దీపిక తండ్రి కొత్తపల్లి లాలు అనే నిరుపేద విద్యార్థిని హైదరాబాద్ అనురాగ్ యూనివర్సిటీ లో బీటెక్ చదువుతున్న అమ్మాయి మన ఖమ్మం బంధువులను ఆశ్రయించటం జరిగింది. ఈ అమ్మాయి బీటెక్ సెకండియర్ లో 92% తెచ్చుకొని ఈ సంవత్సరం థర్డ్ ఇయర్ కి రెన్యువల్ చేసుకొనుటకు గాను 30000 రూపాయలు ఫీజ్ కట్టాలని మన ఖమ్మం బంధువుల ను ఆశ్రయించటం జరిగింది . తల్లి తండ్రి కూలి పని చేసుకుని తన బిడ్డని నెలకు హాస్టల్ ఫీజు 6000 చెల్లించి చదివిస్తున్నారు. కావున ఖమ్మం బంధువులందరూ ఆలోచన చేసి ఈ పేద విద్యార్థికి మన ఖమ్మం బంధువు తరఫున బీటెక్ థర్డ్ ఇయర్ రెన్యువల్ చేయుటకు 35 వేల రూపాయలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం బంధువులు మాట్లాడుతూ దీపిక సదుల కొరకు ముందు రోజు కూడా ఇలాగనే సహాయం చేయటంలో ముందడుగు ఉంటామని ఖమ్మం బంధువులు ఆ కుటుంబానికి అండగా ఉంటామని చెప్పటంతో ఆ కుటుంబం చాలా సంతోషంగా ఉందని సంతోషించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం బంధువులు అధ్యక్షులు డాక్టర్ పొట్ట పెంజర మోహన్ రావు మంగళ పూడి వెంకటేశ్వర్లు ఇరిగేషన్ సి ఈ వెల్లంకి వెంకటేశ్వరరావు సక్కుర్తి ప్రకాష్ రావు జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు పొట్ట పెంజర రాము వెల్లంకి జైపాల్ జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు జిల్లపల్లి ప్రభాకర్ రావు వెల్లంకి భాను వెల్లంకి ఆంధ్ర వాణి పాలపర్తి వాణి మేరీ కుమారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఓసి 2. బ్లాస్టింగ్స్ -- పగులుతున్న ఇండ్లు.





**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం దుబ్బ పల్లి గ్రామంలోని సింగరేణి ఓసి టు బాంబు బ్లాస్టింగ్ వల్ల ఇండ్ల గోడలు నెర్రెలు బారుతున్నాయి అని దుబ్బ పల్లి గ్రామస్తులు అంటున్నారు భారీ శబ్దాల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇండ్లు ఎప్పుడు కూలిపోతాయో అని ప్రజలు భయపడుతున్నారని అంటున్నారు బ్లాస్టింగ్ దెబ్బలకు ఇండ్లలోని సామాగ్రి కిందపడిపోతున్నాయని ఇండ్ల పగుళ్ల వల్ల గోడల రంధ్రాల నుండి పాములు తేళ్లు విషపురుగులు వస్తున్నాయని అంటున్నారు ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి దుబ్బపల్లి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలకు డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంథనిలో కళాశాలల బంద్








**మంథని నియోజక వర్గ ప్రతినిధి, జూలై 14, ప్రజావాణి:** ఏబీవీపీ రాష్ట్ర పిలుపు మేరకు మంథని శాఖ, ముత్తారం శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను మంగళవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగపల్లి అభి మాట్లాడుతూ, విద్యార్థులకు చెల్లించాల్సిన సుమారు రూ.11,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు బుర్ర యశ్వంత్, మల్యాల వర్షిత్, జంగపల్లి శివాజీ, మడిశెట్టి అనిష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా వచ్చిన ఎంపీడీవో విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం

- దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు



**జమ్మికుంట జులై 14 (ప్రజావాణి)** ఇటీవల నూతనంగా వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో విజయ్.కుమార్. నిమర్యాద పూర్వకంగా కలిసిన శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామా రావు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు దేవుని మేమంటో అలాగే ముత్యాల తలంబ్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓతో మాట్లాడుతూ మండల అభివృద్ధి గ్రామాల పురోగతి ఇల్లంతకుంట మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారం చేసే కృషిలో, గ్రామాల అభివృద్ధిలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అదించడంలో వారి పదవికాలం విజయవంతం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గొడిశాల పరమేష్ డిసిసి కార్యదర్శి మేకమల్ల అశోక్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పుల అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ రామదాసు భక్తి మండలి

- కీర్తి రెడ్డి రామదాసు భక్త మండలి వ్యవస్థాపక అధ్యక్షులుశ్రీ రామదాసు తిరుపతమ్మ-తిరుపతి దంపతులు
- సభ్యులు సింగిరెడ్డి ఉమాదేవి మధుసూదన్ రెడ్డి



**జమ్మికుంట జులై 14 ( ప్రజావాణి)**సింగరేణి బొగ్గు గనుల పరిశీలనలో భాగంగా భూపాలపల్లికి విచ్చేసి కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు లో విడిది చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మాత్యులు గంగాపురం కిషన్ రెడ్డిని శ్రీ రామదాసు భక్తి మండలి చెల్పూర్ జయశంకర్ భూపాలపల్లి తరపున మర్యాదపూర్వకం గా కలిసి భద్రాచల సీతారామ చంద్రుల నిత్య కళ్యాణం శేష వస్త్రాలు శ్రీరామనవమి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు జ్ఞాపిక అందించి చిరు సత్కారం చేయడం జరిగినది కిషన్ రెడ్డి సంతోషిస్తూ రాముల వారి కళ్యాణ తలంబ్రాలు పొందడం చాలా సంతోషదాయకమని పేర్కొన్నారు కార్యక్రమంలో కీర్తి రెడ్డి రామదాసు భక్త మండలి వ్యవస్థాపక అధ్యక్షులుశ్రీ రామదాసు తిరుపతమ్మ-తిరుపతి దంపతులుసభ్యులు సింగిరెడ్డి ఉమాదేవి మధుసూదన్ రెడ్డి దంపతులు రేగూరి కిరణ్ రెడ్డితీగల తిరుపతిరావు తిరుమలేష్, నరేష్ పాల్గొన్నారు

## అంగులూరు శివారు భూముల రీ-సర్వేపై గ్రామసభ నిర్వహణ



**మంథని నియోజక వర్గం ప్రతినిధి, జులై 14, ప్రజావాణి:** మంథని మండలం మల్లెపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ అధ్యక్షతన అంగులూరు శివారు భూముల రీ-సర్వే పై గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్‌డీఓ సురేష్,తహశీల్దార్ ఆఫోపోద్దిన్, సర్వేయర్ హాజరై భూముల సర్వే ప్రక్రియ,రికార్డుల ఆధునీకరణ, సరిహద్దు వివాదాల పరిష్కారంపై రైతులకు అవగాహన కల్పించారు.సర్వే సిబ్బందికి రైతులు పూర్తి సహకారం అందించాలని కోరారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎరుకల రాజమల్లు, గ్రామ పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్లో ఏరులై పారుతున్న నిధుల వరద

- మల్లాపూర్ డివిజన్ కి 5 రోజుల లో 3.5 కోట్ల రూపాయల నిధులు మంజూరు





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 14 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి అన్న సహకారం తో మల్లాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మి నగర్ ఓల్డ్ మీర్పేట వరకు బాక్స్ డ్రిన్ కి సుమారు 2.7 కోట్లు మంజూరు ఐన సదర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు జెమిలా బేగం మాజీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ జిల్లా కార్యదర్శిలు దంతూరి రాజు గౌడ్, కోయగూర బాలరాజ్ గౌడ్ ,చౌదరిపల్లి పర్వతాలు ,సినియర్ నాయకులు , నెమలి అనిల్, సుదర్శన్, మెరుపుల బాలరాజ్, బెల్లం శ్రీను, జాని పాషా, పంజాల శ్రీనివాస్, సురేష్ గౌడ్, మక్తల రాజు గౌడ్, జాన్ వేణు, టిల్లు ముదిరాజ్,నిక్కి, కోయిలకొండ రాజేష్, షేక్ అన్వర్, అన్వర్ ,అక్బర్, మహిళా నాయకురాలు, శైలజ ఇంతియాజ్, సోనీ, లావణ్య ,సునీత , ఇష్రాత్ భాను, అశు, డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం వినేష్ యాదవ్ , మైథిల్, విజయ్ గౌడ్, కాలనీ నాయకులు ,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రేగులపాడు సచివాలయంలో 90% సబ్సిడీతో వరి విత్తనాల పంపిణీ చేయటం జరిగినది-- కూటమి ప్రభుత్వానికి రైతుల తరఫున ధన్యవాదాలు

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం 14.**పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం, రేగులపాడు సచివాలయం పరిధిలో రైతులకు ఖరీఫ్ సాగు కోసం ప్రభుత్వం అందిస్తున్న వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా 90% సబ్సిడీతో రైతులకు వరి విత్తనాల పంపిణీ చేయడం జరిగింది.అదేవిధంగా రేగులపాడు సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీమతి నాగలక్ష్మి గారు, పంచాయతీ సెక్రటరీ ఎస్. అభిలాష్ గారు, లింగాపురం సచివాలయ సెక్రటరీ గారు కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవసరమైన సూచనలు అందిస్తూ విత్తనాల పంపిణీని సమర్థవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందిస్తున్న ఆంధ్రప్రదేశ్



కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్లు సమయానికి అందించడం వల్ల సాగు పనులు వేగవంతం అవుతాయని, రైతుల ఆదాయం పెరగడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, అధికారులు కలిసి పనిచేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో సోడే మధుసూదన్ రావు (టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ -- ఎస్టీ సెల్), మోసం రాము (క్లస్టర్ ఇన్‌చార్జ్), సోడే వీరభద్రం (బూత్ ఇన్‌చార్జ్), బుగ్గ ముత్తయ్య (గ్రామ కమిటీ అధ్యక్షులు), పైదరాజు, బుగ్గ కన్నయ్య, గుండం ఏడుకొండలు (యూత్ ఉపా అధ్యక్షులు), టీ తమ్మయ్య, సోడే రాఘవయ్య తదితరులు నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గం లోని చెరువులలో పేరుకుపోయిన వ్యర్థ్యాలను తొలగించాలి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసిన
- ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 14 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం దృష్ట్యా చెరువుల అభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణ కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి మంగళవారం నాడు వినతిపత్రం సమర్పించారు.నియోజకవర్గ పరిధిలోని నాచారం పటేల్‌కుంట చెరువు రామంతాపూర్ చిన్న చెరువులో విస్తృతంగా పెరిగిన గుర్రపు డెక్క జల కలుపు మొక్కలు కారణంగా



దోమల వ్యాప్తి పెరిగి ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే చెరువులను శుభ్రపరిచి గుర్రపు డెక్కను తొలగించాలని కోరారు అదేవిధంగా ఉప్పల్ నియోజక వర్గంలోని అన్ని చెరువుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, చెరువుల సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ స్టేజ్‌లను ఏర్పాటు చేయాలని, తద్వారా స్థానిక ప్రజలు, వృద్ధులు ఆరోగ్యకరమైన వాతావరణంలో నడకకు అవకాశం కల్పించడంతో పాటు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు,సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుంటుందని వివరించారు.ప్రజలకు మేలు చేకూరే ఈ అభివృద్ధి పనులపై తక్షణ చర్యలు తీసుకుని సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైడ్రా కమిషనర్‌ను కోరారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు బీఆర్ఎస్ హయాంలోనే ప్రజాక్షేత్రంలో చర్చకు సిద్ధం

- కాంగ్రెస్ నాయకుల సవాల్

**బెజ్జంకి,జూలై 14(ప్రజావాణి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల, నర్సింహులపల్లి ప్రాంతాల్లో ఉన్న ఇథనాల్ ఫ్యాక్టరీలకు అనుమతులు బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) ప్రభుత్వ హయాంలోనే మంజూరయ్యాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్,బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్ ఆరోపించారు.బెజ్జంకి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఇథనాల్ కంపెనీలకు అనుమతులు ఇచ్చి ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిందని బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సంబంధిత అనుమతుల పత్రాలు, అప్పటి గ్రామ పంచాయతీల తీర్మానాల ప్రతులు తమ వద్ద ఉన్నాయని, అవసరమైతే వాటిని ప్రజల



ముందుంచేందుకు సిద్ధమని తెలిపారు.ప్రస్తుతం కాలుష్య సమస్యపై ప్రజల్లో వ్యతిరేకత పెరగడంతో బీఆర్ఎస్ నాయకులు బాధ్యత నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలతో రాజకీయాలు చేయడం సరికాదని, కమిషన్ల కోసం గత ప్రభుత్వం ఇథనాల్ కంపెనీలకు సహకరించిందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, రైతుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు.
ప్రజాక్షేత్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహా దేవస్థాన మాజీ ఆలయ చేర్మెన్ జెల్ల ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం జలాలను కనిష్టస్థాయిలో ఉంచి పంప్ హౌస్ల ద్వారా నీళ్లను లిఫ్ట్ చేయాలి

- కాళేశ్వరం జలాలపై పోచారం శ్రీనివాస్ రెడ్డి పెదవి విరపాలి.
- రైతు వ్యతిరేక ప్రభుత్వంపై బాన్సువాడ వ్యాప్తంగా ధర్నా,నిరసన కార్యక్రమాలు.
- నేడు కోటగిరిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు మహాధర్నా.
- రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్ రావు.

**కోటగిరి/ప్రజావాణి:-**కాళేశ్వరం ప్రాజెక్ట్ జలాలను కనిష్ట స్థాయిలో నిలువ ఉంచి పంప్ హౌస్ల ద్వారా నీళ్లను లిఫ్ట్ చేసి రాష్ట్ర రైతాంగానికి కరువు సమయంలో ఆదుకోవాలని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్ రావు రాష్ట్ర



ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మంగళవారం కోటగిరి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవహరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎలమంచిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ.కెసిఆర్ కుటుంబ సభ్యుల రక్తంతో పంటలు పండించా లన్న సీఎం రేవంత్ రెడ్డి వాక్యాలను బాన్సువాడ బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామని అన్నారు.రాష్ట్ర రైతాంగం విషయంలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలపై బాన్సువాడ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నెలరోజుల పాటుగా రైతు ధర్నా,నిరసన కార్యక్రమాలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారులైన పోచారం శ్రీనివాస్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు జలాల అంశాలపై తన అభిప్రాయాన్ని బహిరంగంగా వెల్లడించాలని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ,స్పీకర్గా పని చేసినటువంటి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆనాడు కాళే శ్వరం ప్రాజెక్టుపై గొప్పగా మాట్లాడి ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. గతంలో నిజాంసాగర్ ఆయకట్టు రైతుల నీటి కోసం అనేక ధర్నాలు నిరసనలు జరిగాయని గుర్తు చేశారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కన్నేపల్లి పంప్ హౌస్ ద్వారా కాళేశ్వరం జలాలను ఎత్తి నిజాంసాగర్ ప్రాజెక్టును నింపాలని డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ మీట్లో మాజీ ఎంపీపీ మోరే సులోచన కిషన్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తేల్ల రవికుమార్, సూదం నవీన్,వై.ఎస్.దాస్,నాయకులు అంబటి గంగాప్రసాద్, రుద్రంగి సందీప్, వడ్ల మంజునాథ్,వడ్ల ఉమాకాంత్, గంగాధర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ 9-10వ తరగతులను వెంటనే సీజ్ చేయాలి..

- ఎస్ఎఫ్ఐ డిమాండ్
- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్






**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి, జూలై 14:**పరిగి మండల పరిధిలోని శ్రీ చైతన్య స్కూల్‌లో ప్రభుత్వ అనుమతులు లేకుండా 9వ,10వ తరగతులను నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ కమిటీ ఆరోపించింది. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ మాట్లాడుతూ.విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాల యాజమాన్యం అక్రమంగా తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని పేర్కొంది.ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి(ఎమ్ ఈ ఓ)కి ఎస్ఎఫ్ఐ వినతిపత్రం అందజేసింది.సంబంధిత అధికారులు వెంటనే పాఠశాలలో తనిఖీలు నిర్వహించి,అనుమతులు లేకుండా కొనసాగుతున్న 9వ,10వ తరగతులను నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ తక్షణమే స్పందించాలని ఎస్ఎఫ్ఐ కోరింది. అక్రమాలకు పాల్పడే విద్యాసంస్థలను ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ కమిటీ చరణ్,రోహిత్,ప్రేమ్, శివ తదితరులు పాల్గొన్నారు.

బుధవారం ,
జూలై 15, 2026
మన సమస్యల ప్రజావాణి తెలుగు డైలీ



## మూర్ఛతో అపస్మారక స్థితిలో పడిపోయిన వ్యక్తికి ప్రాణదాతగా నిలిచిన జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ -- రూ.1.08000లక్షలు యజమానికి అప్పగించి నిజాయితీ చాటిన పోలీసులు

**జన్నారం,(ప్రజావాణి):** జన్నారం పోలీసుల అప్రమత్తత, మానవత్వం, నిజాయితీ మరోసారి వెలుగుచూసింది. జూలై 12వ తేదీ రాత్రి 10:37 గంటల సమయంలో ఓ వ్యక్తి మూర్ఛ వచ్చి నోటి నుంచి నురుగు వస్తూ అపస్మారక స్థితిలో రోడ్డుపై పడివుండగా, బ్లూ కోల్ట్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దేవన్న, హోంగార్డు నీలయ్య, కానిస్టేబుల్ సురేష్ వెంటనే జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఎస్సై ఉదయ్ కిరణ్ తక్షణమే స్పందించి ప్రైవేట్ అంబులెన్స్ ఏర్పాటు చేసి బాధితుడిని లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. దీంతో బాధితుడి ప్రాణాలు సురక్షితమయ్యాయి.అనంతరం బాధితుడు పడివున్న ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్సై ఉదయ్ కిరణ్‌కు అక్కడ ఉన్న కవర్‌లో రూ.1,08,000 నగదు లభించింది. వెంటనే ఆ నగదు యజమాని ఎవరో ఆరా తీయగా, అతను లోతేరా గ్రామానికి చెందిన కుర్సెంగా దేవరావుగా గుర్తించారు.ఈ నెల 14వ తేదీన లోతేరా గ్రామ సర్పంచ్ బోడ శంకర్ సమక్షంలో ఎస్సై ఉదయ్ కిరణ్ బాధితుడు కుర్సెంగా దేవరావుకు రూ.1,08,000 నగదును పూర్తి స్థాయిలో అప్పగించారు. తన ప్రాణాలను కాపాడటమే కాకుండా, పోయాయని భావించిన నగదును కూడా తిరిగి అందజేయడంతో దేవరావు ఆనందభాష్పాలు పెట్టి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. జీవితాంతం జన్నారం పోలీసులు, బ్లూ కోల్ట్




సిబ్బందికి రుణపడి ఉంటానని భావోద్వేగానికి గురయ్యారు. జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఎస్సై ఉదయ్ కిరణ్ రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత పటిష్ఠం చేస్తూ, ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని మండలంలోని 29 గ్రామపంచాయతీల ప్రజలు,ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు అభినందించారు.ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అవసరమైన సమయంలో తక్షణ సహాయం అందిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కృషి చేస్తున్న ఆయన సేవలను కొనియాడారు.ఈ



సందర్భంగా ఎస్సై ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, రాత్రి వేళల్లో ఎవరూ తమ వెంట పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రామాపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**చిలుకూరు జూలై 14(ప్రజావాణి):** చిలుకూరు మండలం రామాపురం గ్రామ పంచాయతి అవరణలో బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ (డిబిసిఎస్) వారి సహకారంతో శ్రీ లక్ష్మి సొసైటి కోదాడ ఆధ్వర్యంలో లక్ష్మి కంటి హాస్పిటల్ వారిచే ఉచిత కంటి పరీక్షలు చేయబడునని.ఈ శిబిరంలో కంటిలో శుక్లములు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ చేయబడునని ఇట్టి అవకాశాన్ని గ్రామ ప్రజలు వినియోగించు కోగలరని ఆపరేషన్లకి వచ్చేవారు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకొనిరాగలరని రామాపురం గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.



## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా 'పుట్టల గిద్యోన్'ఎన్నిక



**ప్రజావాణి వేములపల్లి జూలై 14** హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర నూతన జనరల్ సెక్రెటరీగా పుట్టల గిద్యోన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ ఉన్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవం గా ఎన్నుకోవడం హర్షవ్యక్తం చేశారుఈ సందర్భంగా నూతన రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పుట్టల గిద్యోన్, మాట్లాడుతూతనపై నమ్మకం తో నాపై బాధ్యతను అప్పగించిన కమిటీ పెద్దలకు, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా చూసేందుకు, బాధితులకు అండగా నిలిచేందుకు తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని ఆయన మాట్లాడారు సమాజంలో ప్రతి ఒక్కరికీ హక్కులపై అవగాహన కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.గిద్యోన్ నియామకం పట్ల పలువురు సామాజిక విశ్లేషకులు, హక్కుల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా...?

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు చలో సచివాలయం
- జిల్లా నాయకులను అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు

**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ తో పాటు వివిధ వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన "చలో సచివాలయం" కార్యక్రమశీ ఉద్రిక్తతకు దారితీసింది. భారీ సంఖ్యలో విద్యార్థులు సచివాలయం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకుని నాయకులను అదుపులోకి తీసుకున్నారు. సచివాలయం సమీపంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విద్యార్థి నాయకులు, పోలీసుల మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. నిరసనకారులను చెదరగొట్టిన పోలీసులు పలువురు నాయకులను



అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ....వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలపై ఆధారపడి ఉందని, ప్రభుత్వం వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని



ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులను అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్లకు తరలించరు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల డిమాండ్లపై స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని విద్యార్థి సంఘాలు మరోసారి డిమాండ్ చేశాయి.ఈ కార్యక్రమంలో పాల్గొని అరెస్టయిన ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పెండెల అధిత్య నాయకులు అక్షయ్, వినీత్, ప్రశాంత్ లు ఉన్నారు.

## వైన్స్ షాప్ వద్ద ఇష్టారాజ్యంగా సిట్టింగ్‌లు

- వాహనదారుల అవస్థలు

**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూలై 14 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని స్థానిక వైన్స్ షాప్ వద్ద ఇష్టానుసారం గా ఏర్పాటు చేసిన సిట్టింగ్‌లు, రహదారిపై కార్లు, ద్విచక్ర వాహనాల



అక్రమ పార్కింగ్‌తో జగిత్యాల -- ధర్మారం ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఇదే ప్రాంతంలో రెండు, మూడు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం కూడా సంభవించిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా.... అనుమతి లేకుండా నిర్వహిస్తున్న సిట్టింగ్‌లు, షాపులను గుర్తించి వెంటనే నోటీసులు జారీ చేసి తొలగించే చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే ఎక్సైజ్, పోలీసు శాఖలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ సిట్టింగ్‌లు, రహదారిపై అక్రమ పార్కింగ్‌ను నియంత్రించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పెద్దపల్లిలో ఏసీబీ వలలో మున్సిపల్ అధికారి

- రూ.2 లక్షల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 14:** పెద్దపల్లి జిల్లాలో మరోసారి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు లంచం కేసును బట్టబయలు చేశారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న అధికారి సతీష్ ఏ ఈ కాంట్రాక్టర్ నుంచి రూ.4 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. ఇందులో భాగంగా తొలి విడతగా రూ.2 లక్షలు లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు చేసే విషయంలో కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటుండగా, ముందస్తు సమాచారంతో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.ఈ దాడులు అవినీతి నిరోధక శాఖ జాయింట్ డైరెక్టర్ (జేడీ) ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిసింది. కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్లు మరియు సిబ్బంది ఏ ఈ ట్రాప్ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.ఈ ఘటనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలను





అధికారులు వెల్లడించారు పెద్దపల్లి పట్టణములోని కలకలం రేపింది మందుస్తూ ప్రకారం బాధితుడు ఏ సి బి ని ఆశ్రయించగా వారు సతీష్ ఇంటికి రాసాయాణము పూసిన నోట్లను బాధితుని ఇచ్చి పంపంచారు అవి తీసుకునే సమయములో క్కసారిగా దాడి చేసి రేడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు నిందితునికి ఫీవప్తలిన్ పరీక్ష నిర్వహించగా అయన చేతులకు రసాయన పరీక్ష పాజిటివ్ గా వచ్చినట్లు అధికారులు తెలిపారు లంచం తీసుకున్న నగదును స్వాధీనం చేసుకోవడం తో పాటు కాంట్రాక్టు పనులకు సంబందించిన ఫైల్లా బిల్లును సంబంధిత పత్రాలనుకూడా అధికారులు పరిశీలించారు కీలక ఆధారలను సేకరించి స్వాధీనం చేసుకున్నాట్లు తెలిపారు నిండుతినిపై అవినీతి నిరోధక చట్టాములోని సెక్షండ్ల కింద కేసు నమోదు చేసి వైద్య పరీక్షల అనంతరం కరీంనగర్ లోని ఏ సి బి ప్రత్యేక కోర్టులో హాజరు పరుస్తామని అధికారులు తెలిపారు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి తావులేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయని ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా విధి నిర్వహణలో లంచాలు డిమాండ్ చేసిన లేదా స్వికరించిన ప్రజలు వెంటనే ఏ సి బి ని ఆశ్రయించాలని అధికారులు సూచించారు ఫిర్యాదు చేసిన వివరాలు గొప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేసారు

## కోటిలింగాల పుష్కర ఘాట్ల పరిశీలన

- 2027 పుష్కరాలకు ఘనంగా ఏర్పాట్లు



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్ జులై 14 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థాన పుష్కర ఘాట్లను దేవాదాయ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ సంయుక్తంగా పరిశీలించారు. 2027 లో జరగబోయే గోదావరి పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కనీవినీ ఎరుగని రీతిలో ఈ ఉత్సవాలను నిర్వహించేందుకు పూర్తి కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు వారు తెలిపారు. పుష్కర ఘాట్ల నిర్మాణం, ఆలయ అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణ కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, దేవాదాయ కమిషనర్ సుదీర్ఘంగా చర్చించారు. పనులన్నీ సకాలంలో పూర్తి కావాలని ఆదేశించారు. క్షేత్రానికి చేరుకున్న దేవాదాయ కమిషనర్, కలెక్టర్‌లకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో దేవాదాయ కమిషనర్, కలెక్టర్, ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్‌లను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి, తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీవో, ఆలయ ఈఓ కాంతారెడ్డి, ఎండోమెంట్ ఏఈ సంతోష్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పుదరి రమేష్, సర్పంచ్ కోటయ్య, ధర్మకర్తలు రవి, కోటయ్యలతో పాటు ఆలయ అర్చకులు నాగరాజ్ శర్మ, సంజీవ్ శర్మ, కార్తీక్ శర్మ, అన్వేష్ శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర: ఏబీవీపీ ఆరోపణ

- పెద్దపల్లిలో ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలల బంద్ విజయవంతం
- జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 14:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కళాశాలల బంద్ విజయవంతమైంది. పట్టణంలోని పలు కళాశాలల విద్యార్థులు బంద్‌కు మద్దతు తెలిపి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో రూ.11 వేల కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయని ఆరోపించారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి సంవత్సరం సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు



చదువులకు దూరమవుతున్నారని, వేలాది మంది విద్యార్థులు కళాశాలల నుంచి తమ విద్యా సర్టిఫికెట్లు పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల వల్ల తెలంగాణ విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా చెల్లించి, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెలా ఫీజులు విడుదల చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయలేదని విమర్శించారు.ప్రైవేట్ కళాశాలలు,ప్రభుత్వం కలిసి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడుతున్నాయని, దీనివల్ల పలు విద్యాసంస్థలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల హక్కులని, వాటిని ప్రభుత్వం ఆలస్యం చేయడం అన్యాయమని పేర్కొన్నారు.రీయింబర్స్‌మెంట్ కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేసులు నమోదు చేయడం, లాఠీచార్జీలు చేయడం వంటి చర్యలు సరైనవి కావని అన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేసి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర ఉపాధ్యక్షుడు విఘ్నేష్‌తో పాటు నాయకులు గణేష్, దినేష్, రిషిక్, రోహిత్,జస్వంత్,మారుతి, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ర్యాగింగ్ నిరోధంపై న్యాయ అవగాహన కార్యక్రమం...!

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లా న్యాయ సేవా సంస్థ (డి ఎల్ ఎస్ ఏ) కార్యదర్శి పి. దేవి మానస ఆధ్వర్యంలో ఖమ్మం బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రభుత్వ ఎస్ఆర్‌జేసీ (బాలికల) కళాశాలలో ర్యాగింగ్ నివారణపై న్యాయ అవగాహన కార్యక్రమం




నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ర్యాగింగ్ అనేది చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వివరించారు. విద్యార్థినులు ఎటువంటి వేధింపులకు గురైనా వెంటనే కళాశాల యాజమాన్యానికి, యాంటీ ర్యాగింగ్ కమిటీకి లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యాసంస్థల్లో సురక్షితమైన, స్నేహపూర్వకమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.అనంతరం విద్యార్థినులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. యువతులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్య, నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు

## జాన్సన్ గ్రామర్ స్కూల్ ముందు ముంపు సమస్యను పరిష్కరించండి

- జోనల్ కమిషనర్ రాధికా గుప్తా కి వినతి
- ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 14 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఎచ్ ఎమ్ టి నగర్ డివిజన్ జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద నెలకొన్న ముంపు సమస్య కు కారణం శాంతి గార్డెన్స్ వెనకాల ఉన్న ఓపెన్ నాలా పూర్తిగా పూడిక ఏర్పడడంతో వర్షపు నీళ్ళు నాలాగుండా వెళ్లకుండా జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద నిలిచి ఉంటున్నాయి.కనుక తక్షణమే ఈ ఓపెన్ నాలా మీద ఉన్న స్లాబ్ తొలగించి పూడిక తీసి అనంతరం ఫ్రీ కాస్ట్ స్లాబ్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జోనల్ కమిషనర్ కు సూచించారుఇందుకోసం 35 లక్షల రూపాయలు ప్రతిపాదనలు పంపడం జరిగిందని తక్షణమే నిధులు మంజూరు చేయించాలని జోనల్ కమిషనర్ కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు

# పప్పుదినుసుల పంటలతోనే రైతులకు లాభం



● వ్యవసాయ అధికారి రాంప్రసాద్

టేక్మాల్ జూలై 14 : మన ప్రజావాణి టేక్మాల్ మండలంలోని కాదులూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ జాతీయ ఆహార భద్రతా పథకంలో భాగంగా పెసరి, మినుము పంటలను మంగళవారం పరిశీలించారు. లోటు వర్షపాతం కారణంగా రైతులంతా అవరాల పంటలపై దృష్టి సారించాలని సూచించారు. అతి తక్కువ పెట్టుబడి తో కంది పెసరి మినుము పంటలు వేస్తేనే రైతులకు మేలు జరుగుతుందన్నారు. పప్పుదినుసుల పంటలు సాగు చేస్తున్న రైతులు అధికమందులను పిచికారి చేయరాదని సూచించారు. రైతులు ప్రతి ఏటా వరి పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. వాణిజ్య పంటలే కాకుండా పప్పుదినుసుల పంటలు , చిరుధాన్యాలు సాగు చేయాలని సూచించారు. వరి నాటు వేసే రైతులు బోర్ల వద్ద వృథాగా నీరు ఉంటేనే నాట్లు వేసుకోవాలని సూచించారు.

# పలువురు మంత్రులను కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ప్రజావాణి వేములవాడ టౌన్ 14 జూలై 2026 వేములవాడ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ను, మైనార్టీ సంక్షేమ ఐ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి అజారుద్దీన్ ను, మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలో ఆరోగ్య సేవల బలోపేతం, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సౌకర్యాల కల్పన, అభివృద్ధి పనుల వేగవంతం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల సమర్థ అమలు వంటి అంశాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు..

# తొలి తెలుగు ప్రజాకవి గరిమెళ్ళ సత్యనారాయణకు ఘన నివాళులు

● "మాకొద్దీ తెల్లదొరతనం" గేయం స్వాతంత్ర్యోద్యమానికి స్ఫూర్తి: హెచ్ఎం లక్ష్మీనారాయణ



ప్రజావాణి వేములవాడ టౌన్ 14 జూలై 2026 తెలుగు జాతికి జాతీయ చైతన్యాన్ని నూరిపోసిన ప్రజాకవి గరిమెళ్ళ సత్యనారాయణ 133వ జయంతి సందర్భంగా వేములవాడలోని న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ గరిమెళ్ళ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ కవుల్లో గరిమెళ్ళ సత్యనారాయణకు విశిష్ట స్థానం ఉందన్నారు. ఆయన రచించిన "మాకొద్దీ తెల్లదొరతనం" గేయం సత్యాగ్రహ యోధుల్లో అపారమైన ధైర్యాన్ని, ఉత్తేజాన్ని నింపిందని పేర్కొన్నారు. అలాగే "దండాలు దండాలు భారతమాత" వంటి గేయాలు ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేలా ప్రేరేపించాయని తెలిపారు. దేశభక్తి కవిత్వం ద్వారా బ్రిటిష్ పాలనను ఎదిరించి జైలు శిక్ష అనుభవించిన తొలి తెలుగు కవిగా గరిమెళ్ళ నిలిచారని, నిజాయితీ, నిర్భీతి ఆయన వ్యక్తిత్వానికి ప్రతీకలని కొనియాడారు. ఒకప్పుడు "మాకొద్దీ తెల్లదొరతనం" పాట ప్రతి తెలుగు వాడి నోట మార్మోగేదని, తెలుగు జాతీయ కవిత్వానికి ఒరవడి వేసిన మహాకవిగా గరిమెళ్ళ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారదతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటరు ఫారాల ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలి



చిలుకూరు జూలై 14(ప్రజావాణి): చిలుకూరు మండలంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల నుంచి స్వీకరించిన ఫారాలను వెంటనే ఆన్లైన్ చేయాలని మండల తహశీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఓటర్లు సరైన వివరాలతో ఫారాలు నింపి బీఎల్వోలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఎల్వోలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఫారాలు పూరించడం లో ఓటర్లకు అవగాహన కల్పించే బాధ్యత బి ఎల్ ఓ లదే

● మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ డి విజయేందర్ రెడ్డి





మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూలై 14 గాడిపల్లి పరమేశ్వర్

జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా పూరించిన ఫారాలను తీసుకోవడం, డిజిటలైజ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, ఫారాలు పూరించడంలో ఓటర్లకు అవగాహన కల్పించడం బిఎల్ఓ ల బాధ్యతని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మంగళ వారం ఉప్పల్ లోని 375, 376 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటుచేసిన ఎన్యూమరేషన్ సెంటర్లలో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫారాల ప్రక్రియను వేగవంతం చేయాలని, స్వీకరించిన ఫారాలను వెంటవెంటనే డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఫారాలు పూరించడంలో ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత బి ఎల్ వో లదేనని స్పష్టం చేశారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలను పూరించడంలో బి ఎల్ వో లు ఓటర్లకు సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్ ఏఆఆర్వోలు, బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఇ ఎఫ్ ఖమ్మం జిల్లా నాయకులు చెరుకుపల్లి వెంకాయ మాదిగ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎంఎస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ





మన ప్రజావాణి మధిర ఆర్ జూలై 14ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై అకాల మరణానికి గురి అయిన ఖమ్మం జిల్లా ముదిగొండ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఖమ్మం జిల్లా నాయకులు చెరుకుపల్లి వెంకయ్య మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ రాష్ట్ర జిల్లా మండల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి నారు ఈ సందర్భంగా ఆనందరావు మాదిగ మాట్లాడుతూ చెరుకుపల్లి వెంకయ్య మాదిగ మాదిగ ఉద్యోగుల సమాఖ్య తరుపున కాక ఖమ్మం జిల్లాలో ఎమ్మార్పీఎస్ తరుపున వారి సేవలు అనిర్వచనీయమైనవని వారు లేని లోటు మాదిగ ఉద్యోగుల సమాఖ్య కే కాక మాదిగ జాతికే తీరనిలోటని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసినారు ఉద్యమ కార్యాచరణలో భాగంగా అనేక ఉద్యమ ఘట్టాలలో వెంకయ్య మాదిగ సేవలు మరిచిపోలేనివని ఉద్యమ అవసరాల రీత్యా ఉద్యమకారులకు గాని ఉద్యోగులకు సర్వైక్య తరుపున గాని వెంకయ్య మాదిగ అందించిన సేవలు తనదైన శైలిలో అందించినారు అని ఈ సందర్భంగా గుర్తు చేసినారు ఉద్యమ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గ్రామస్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు వెంకయ్య మాదిగ సేవలు మర్చిపోలేనివని తెలియజేసినారు వెంకయ్య మాదిగ కు సతీమణి సావిత్రమ్మ కుమారుడు చెరుకుపల్లి శివ కుమార్తె హిందూ కుమారి కలరు వెంకయ్య మాదిగ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వారిలో ఎంఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడికత్తుల ఈదయ్య మాదిగ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు కొలకపాగు వెంకట్రావు మాదిగ గూడూరి వీరస్వామి మాదిగ ముదిగొండ మండల ఇన్చార్జి బంజపల్లి వీరభద్రం మాదిగ ఎమ్మార్పీఎస్ ముదిగొండ మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరావు మాదిగ మాజీ మండల అధ్యక్షులు కట్టగూరు సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ముదిగొండ మండల అధికార ప్రతినిధి ఎం రాతి నాగరాజు మాదిగ మాదాపురం గ్రామ ఎంఆర్పీఎస్ అధ్యక్షులు పడిశాల గురవయ్య మాదిగ ముదిగొండ ఎమ్మార్పీఎస్ గ్రామ అధికార ప్రతినిధి కట్టగూరి బాబు మాదిగ లు ఉన్నారు

# సమస్యల వలయంలో ఖమ్మం ప్రభుత్వాస్పత్రి...

● ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిని 1000 పడకలు పెంచాలి

● సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరావు





ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి సమస్యల వలయంలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి కొటుమిట్టాడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. మంగళవారం సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు . ఈ సర్వేలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి . ఈ సర్వేలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకి ఒకే ఒక ఆసుపత్రి ప్రభుత్వ ఆసుపత్రి ఉందని ,ఈ ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా నుండి కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, తెలంగాణ నుండి వేల సంఖ్యలో వైద్యం చేయించుకోవడానికి రోగులు వస్తున్నారని, వైద్య సదుపాయాలు సరిగా లేవని అన్నారు. ఓపీలో నిలబడి చీటీ రాయించుకోవాలని, చీటీ రాయించుకోవడానికి లైన్లో సరిపోక జనం కిక్కిరిసిపోతున్నారని అన్నారు . వెంటనే ఓపీ సెంటర్ ని పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మందుల తీసుకునే కౌంటర్ దగ్గర కూడా జనాలు చాలామంది నిలబడి ఉంటున్నారని, మందుల కౌంటర్ ను కూడా మరొకటి పెంచాలని అన్నారు. 575 పడకలు ఉన్న ఈ ఆసుపత్రిని వెయ్యి పడకలుగా పెంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలన్నారు. అంతేకాకుండా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తగ్గట్లుగా కాంట్రాక్ట్ డాక్టర్లు కాకుండా రెగ్యులర్ డాక్టర్లను నియమించాలన్నారు. అంతేకాకుండా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గైనకాలజిస్ట్ కొరత తీవ్రంగా ఉందని, వెంటనే డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి భవన నిర్మాణాల కోసం 300 కోట్లు మంజూరు చేయాలని అన్నారు. ఇప్పటికే నిర్మించిన కొత్త భవనాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. ఇప్పుడు ఉన్న పాత ఆస్పత్రిలోనే ఓపీలను సౌకర్యవంతమైన విధిగా మార్చడానికి ఇప్పటికే సుమారు 20 కోట్లు మంజూరు అయి ఉన్నాయని, అంతేకాకుండా పాత ఆస్పత్రిని రికన్స్ట్రక్ట్ చేసి రోగులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యవంతంగా నిర్మించాలన్నారు. ఇప్పటికే 6 కోట్లకు మంజూరైన ఎమ్మారై ని ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా కోట్లది రూపాయల ఖర్చుపెట్టి మూలన పడేసిన స్కానింగ్ సెంటర్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మారై, స్కానింగ్ లేకపోవడం వల్ల నిరుపేదలు పరీక్షలు చేయించుకోవాలంటే వేల రూపాయల ఖర్చు అవుతున్నాయని దీంతో పేదలు ఎవరి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వాటికి మరమ్మత్తులు చేసి ఉపయోగంలోకి తేవాలని కోరారు. ఆస్పత్రిలో రెగ్యులర్ గుండె సంబంధిత వ్యాధి వైద్యులు లేరని, వెంటనే రెగ్యులర్ డాక్టర్ను నియమించాలని అన్నారు. ఆస్పత్రిలో సిబ్బంది కూడా తగినంత మంది లేరని అన్నారు. శానిటేషన్ , పారిశుద్ధ కార్మికులు తగినంత మంది లేరని, తగినంత మందిని పెంచాలని అన్నారు. ఉన్న వారికి కూడా మూడు నెలలు ఆరు నెలలు పాటు జీతాలు సరిగా ఇవ్వకపోవడంతో వారు మధ్య మధ్యలో సమ్మెలు చేస్తుండడంతో పారిశుద్ధ సమస్య తీవ్రమవుతుందన్నారు. కార్మికులను కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా సదరన్ క్యాంపు లో కూడా సౌకర్యాలు లేకపోవడంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా క్యాంపులు కూడా పెంచాలని కోరారు. అలాగే కాళ్లు విరిగిన చేతులు విరిగిన ఆర్థోపెడిక్ సంబంధిత ఎక్స్ రేలు తీసి వెంటనే ఇవ్వాలని , ఎక్సరే దగ్గర కనీసం మూడు నాలుగు గంటలు పడుతుందని, దీనివల్ల ప్రజలకి ఇబ్బంది అవుతుందని, రోగులకు ఆలస్యం కాకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు అలాగే రక్త పరీక్షలు దగ్గర కూడా చాలా ఆలస్యం అవుతుందని ,పరీక్షలు కూడా సుమారు మూడు నాలుగు గంటలు పడుతుందని రిపోర్టు త్వరగా వచ్చే విధంగా చూడాలన్నారు . ఆసుపత్రిలో రోగులందరికీ నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని, వారానికి ఒకసారి నాన్ వెజ్ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రోగులకు మందులన్నీ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొంతమందికి ఈ మందులు దొరకవు బయట తెచ్చుకోండి అని చెప్పి చిట్టీలు రాస్తున్నారని ఆరోపించారు. అన్ని జబ్బులకు మందులు ఆసుపత్రిలోని ఇవ్వాలని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేందర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు యర్రా శ్రీనివాసరావు, బండారు రమేష్, ఎస్ఏ జబ్బార్, ఎస్కే మీరా సాహెబ్, టి విష్ణు, పి రమ్య, మెరుగు రమణా, ప్రవీణ్, మధు, ఎస్కే నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, వజినేపల్లి శ్రీనివాసరావు, పి నాగసులోచన, ఎస్కే ఇమామ్, అమరావతి, కూరపాటి శ్రీను,బాగం అజిత,రాజు,సదానందం, కుటుంబరావు, పోతురాజు వెంకట్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ సుల్తాన ఉమర్ కు నేషనల్ సేవ రత్న అవార్డు



రాయపోల్,/సిద్దిపేట్. జూలై 14.( ప్రజావాణి) సిద్దిపేట జిల్లాసామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ కు జన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక 'నేషనల్ సేవా రత్న' అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డును మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జేబీ రాజు, జన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డా. పాముల రమణ సంయుక్తంగా ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మహమ్మద్ సుల్తాన ఉమర్ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సమాజంలో నిరుపేదలు, మహిళలు, అనాథలు, సంచార జాతుల సంక్షేమం కోసం సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ ద్వారా ఆమె ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, సామాజిక బాధ్యతతో ప్రజలకు అండగా నిలుస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు వారు తెలిపారు. అనంతరం నేషనల్ సేవ రత్న అవార్డు గ్రహీత మహమ్మద్ సుల్తాన ఉమర్ మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి ప్రతిష్ఠాత్మక అవార్డుతో సత్కరించిన జన సాహిత్య అకాడమీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని ఆమె పేర్కొన్నారు. అలాగే సామాజిక, సాహిత్య, ప్రజా సంఘాల ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ టీవీ ఫౌండర్ బరిగెల శివ, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు ఉపేందర్, రజక సంఘం రాష్ట్ర నాయకులు ముత్యాల నర్సింలు, జన సాహిత్య అకాడమీ సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఓబీ కాంట్రాక్ట్ కార్మికుల వినతి

● సింగరేణిలో సమాన పనికి సమాన వేతనం కల్పించాలి.

● ఓబీ వోల్వో డ్రైవర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి.





రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూలై 14సింగరేణిలో పనిచేస్తున్న ఓబీ కాంట్రాక్ట్ వాల్వో డ్రైవర్లు,హెల్పర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డికి కార్మికులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఆయన పర్యటన సందర్భంగా ముస్త్యాల గ్రామం వద్ద కార్మికులు నేరుగా కలిసి తమ సమస్యలను వివరించారు. వినతిపత్రంలో ప్రధానంగా ఓబీ కాంట్రాక్ట్ వోల్వో డ్రైవర్లు,హెల్పర్లకు చాలా ఏళ్లుగా వేతనాల్లో తీవ్ర అసమానతలు కొనసాగుతున్నాయని,కోల్ ఇండియా పరిధిలో నడిచే ఓసీపిలలో 26 పనిదినాలకు 36 వేలు ఇస్తుండగా సింగరేణిలో మాత్రం 26 రోజుల పనిదినానికి 22,800 ఇస్తున్నారని దాని ద్వారా 13210 రూపాయలు నష్టపోతున్నామని పేర్కొన్నారు. ఒకే విధమైన పని చేస్తున్నప్పటికీ మన తెలంగాణ లో సింగరేణి శాశ్వత ఉద్యోగులతో పోలిస్తే కాంట్రాక్ట్ కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాపూర్లో కోల్ మైనింగ్ ఉన్న రాష్ట్రాలలో హై పవర్ కమిటీ వేతనాలు అమలవుతున్నాయని మన తెలంగాణలో మాత్రం హై పవర్ కమిటీ వేతనాలు అమలు కావడం లేదని,హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని కోరడం జరిగింది.సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను పరిరక్షించేలా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు.అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఈఎస్ఐ,వేతన చిట్టీల ఇతర చట్టబద్ధమైన సంక్షేమ సౌకర్యాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వేతనాల విషయంలో నెలకొన్న వ్యత్యాసాలను తొలగించి న్యాయం చేయాలని,కార్మికుల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్మికుల సమస్యలను పరిశీలించి,చట్టపరంగా సాధ్యమైన మేరకు పరిష్కారానికి చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం అర్జీ వన్,అర్జీ టు,అర్జీ త్రి ఓబీ కంపెనీల వాల్వో డ్రైవర్స్ హెల్పర్స్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

- రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గ పాల్గొనాలి.
- బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**ప్రభుత్వ పథకాలకు, కాంగ్రెస్ ప్రజాపాలనకు ఆకర్షితులై మాజీ ప్రజాప్రతినిధులు,ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర బీసీసంక్షేమ,రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో మండల అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండలం జగన్నాధపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆరెపల్లి భాగ్యలక్ష్మి,



బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ వార్డ్ సభ్యులు బండి కుమారస్వామిలు కాంగ్రెస్ పార్టీలో చేశారు. వీరికి మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సేవలను ప్రజలకు వివరించాలని కోరారు. అనంతరం పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, హనుమాన్ దేవస్థానం కమిటీ చైర్మన్ పెండ్యాల భాస్కర్,వార్డు సభ్యులు ఆరెపల్లి చిరంజీవి,రేణుక ఎల్లమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ పంజాల చటరీ, పెండ్యాల తిరుపతి (నవ్య చికెన్ సెంటర్),పంజాల ఉప్పలయ్య,పంజాల స్వామి,పంజాల కనకయ్య,పంజాల రమేష్,మాజీ వార్డు సభ్యులు పంజాల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో శాశ్వత బతుకమ్మ వేదిక ఏర్పాటు చేయాలి.

- మహిళల విజ్ఞప్తి

**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగకు ఇంకా మూడు నెలల సమయం ఉన్న నేపథ్యంలో,ఎల్కతుర్తి మండల కేంద్రంలో మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు శాశ్వత స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎల్కతుర్తి బ్యాంకు సమీపంలో, మరోసారి సీఐ కార్యాలయం ముందు, ఇంకొన్ని సందర్భాల్లో అంబేద్కర్ సర్కిల్ వద్ద ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించేవారని తెలిపారు. అయితే ప్రస్తుతం గ్రామంలో మహిళలందరూ ఒకేచోట చేరి బతుకమ్మ ఆడుకునే విశాలమైన స్థలం లేకపోవడం వల్ల ప్రతి ఏడాది ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఎల్కతుర్తి చెరువు సమీపంలో ప్రభుత్వానికి చెందిన సుమారు



ఐదు ఎకరాల భూమి ఉందని, ప్రస్తుతం ఆ భూమిలో కొంత భాగాన్ని ఒక భూస్వామి సాగు చేస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు ఆ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, గ్రామ ప్రజల అవసరాల కోసం కేటాయిస్తే, అక్కడ శాశ్వత బతుకమ్మ వేదికను అభివృద్ధి చేయవచ్చని మహిళలు సూచిస్తున్నారు. చెరువు పక్కనే విశాలమైన ప్రదేశం ఉండడం వల్ల బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా, ఆనందంగా నిర్వహించుకునేందుకు ఎంతో అనుకూలంగా ఉంటుందని మహిళలు అభిప్రాయపడుతున్నారు. దాదాపు ఇరవై ఏళ్లుగా ఈ సమస్య కొనసాగుతోందని, ఇకనైనా ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖలు స్పందించి ప్రభుత్వ భూమిని గ్రామప్రజల అవసరాలకు కేటాయించాలని వారు కోరుతున్నారు. రానున్న బతుకమ్మ పండుగ నాటికైనా ఎల్కతుర్తి మహిళలకు శాశ్వత బతుకమ్మ ఆడుకునే స్థలం ఏర్పాటు చేసి,తెలంగాణ సంస్కృతికి తగిన గౌరవం కల్పించాలని గ్రామ మహిళలు,ప్రజలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# చదువుతోనే సమాజంలో గౌరవం

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్యార్థినులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టి విద్యతో పాటు క్రీడలను దినచర్యలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలోని వివిధ విభాగాలను పరిశీలించారు. వంట గదిని తనిఖీ చేసి విద్యార్థినులకు అందిస్తున్న ఆహార నాణ్యత, మెనూ అమలు, ప్రతిరోజు వండుతున్న భోజన పదార్థాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వండుతున్న ఆహార పదార్థాల నిల్వ, కూరగాయాల నాణ్యత చూశారు. వంటశాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని, మెనూ ప్రకారం షాష్టికాహారం అందించాలని, నాణ్యమైన కూరగాయలను ఎప్పటికప్పుడు తాజావి వండాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినులకు విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అన్నారు. పాఠశాలలోని విద్యార్థినులతో ఏమైనా సమస్యలు ఉన్నాయా ధైర్యం గా చెప్పండని కలెక్టర్ ఆరాతీశారు. పాఠశాలలో గ్రౌండ్ వాటర్ ఇబ్బందితో నీటి సమస్య ఉందని వివరించారు. తక్షణమే స్పందించి కలెక్టర్ ఆర్.డబ్ల్యూ.ఎస్, గ్రౌండ్ వాటర్ అధికారులను చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కంప్యూటర్ గది, తరగతి గదులు, ఇతర గదులను పరిశీలించి వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర





టిఎస్ మాట్లాడుతూ విద్యార్థినులకు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సాహం అందించేందుకు ప్రతి కేజీబీవీలో క్రీడా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో విద్యార్థినులు ప్రతిరోజూ కనీసం రెండు గంటలు ఆన్‌లైన్ తరగతులను ఆసక్తితో నేర్చుకోవాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మాక్ టెస్టులు నిర్వహించి, విద్యార్థినుల ప్రతిభను అంచనా వేయాలని తెలిపారు. ప్రాథమిక అంశాల్లో నైపుణ్యం పెంపొందించుకోవడం భవిష్యత్‌లో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చదివితేనే ఏదైనా సాధ్యం అవుతుందని, నిరంతర సాధనతో ఏ రంగంలోనైనా నైపుణ్యం సాధించవచ్చు అని విద్యార్థినులకు కలెక్టర్ గారు సూచించారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థినులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలన్నారు. మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు విద్య, క్రీడలను దినచర్యలో భాగంగా



చేసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఎంఈవో వీరయ్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్, 102 తల్లీ--పిల్లల ఎక్స్‌ప్రెస్, 1962 పశువైద్య అత్యవసర వాహనాలపై ప్రత్యేక తనిఖీ

- ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యమని అధికారుల వెల్లడి
- వాహనాల నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని సూచనలు

**ఆర్మూర్ టౌన్, జూలై 14 (మన సమగ్ర ప్రజావాణి):**ప్రభుత్వ అత్యవసర సేవల వాహనాల పనితీరు, సాంకేతిక సామర్థ్యం, సేవల నాణ్యతను అంచనా వేయడానికి స్టేట్ ఫ్లీట్ హెడ్ ఆఫీసర్ సూర్య నారాయణ మంగళవారం నిజామాబాద్ జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి, ఆర్మూర్ మండలాల్లో నిర్వహించగా, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్, ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఇంజనీర్ (ఈఎంఈ) స్వరాజ్ పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా 108 అంబులెన్స్, 102 తల్లీ-



-పిల్లల ఎక్స్‌ప్రెస్, 1962 పశువైద్య అత్యవసర సేవల వాహనాల ఫిట్‌నెస్, సాంకేతిక స్థితి, పరిశుభ్రత, నిర్వహణ ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే వాహనాల్లో అత్యవసర పరిస్థితుల్లో అవసరమయ్యే మందులు, ఆక్సిజన్ సిలిండర్లు, వైద్య పరికరాలు, ఇతర అత్యవసర సామగ్రి అందుబాటులో ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించారు. అదేవిధంగా అత్యవసర సేవల సిబ్బంది విధి నిర్వహణ, అప్రమత్తత, స్పందన తీరు, రికార్డుల



నిర్వహణను సమీక్షించిన అధికారులు, సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా పలు సూచనలు చేశారు. ప్రజలకు అత్యవసర సమయంలో వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలంటే వాహనాలు ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉండటంతో పాటు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని స్టేట్ ఫ్లీట్ హెడ్ ఆఫీసర్ సూర్య నారాయణ సూచించినట్లు అధికారులు తెలిపారు.

# పలాస యాదవులను చిన్న చూపి చూసినా మాజీ మంత్రి అప్పలరాజు పై పలాసలో యాదవుల ఆగ్రహము

- బడుగు వర్గానికి చెందిన దానయ్య ను మృతికి కారణమైన అప్పల రాజు తనయుడిని కాపాడే ప్రయత్నము లో యాదవులకు అన్యాయం చేసిన మాజీ మంత్రి అప్పలరాజు
- మూడు రోడ్లు జంక్షన్లో యాదవులు ధర్నా చేసారు.
- మాజీ మంత్రి అప్పలరాజు పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలనీ యాదవులు డిమాండ్

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస లో మాజీ మంత్రి అప్పలరాజు తీరుపై యాదవ సామాజికి వర్గానికి చెందిన దానయ్య చావుకు కారణం మైన దానయ్యకు న్యాయం చేయా లంటూ రోడ్డెక్కిన వేలాది మందిమాజీ మంత్రి అప్పలరాజుపై చట్ట పరమైన చర్యలకు డిమాండ్..చేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు దిష్టిబొమ్మ దహన యత్నంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా పలాస--కాశీబుగ్గలో హిట్ అండ్ రన్ కేసు రాజకీయ, సామాజికంగా మరింత వేడెక్కింది. గొర్రెల కాపరి దుబ్బ దానయ్య మృతి ఘటనలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ యాదవ సంఘాలు మంగళవారం భారీ జైత్రయాత్ర నిర్వహించాయి. రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు లొడగల కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళన పలాస పట్టణంలో ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించింది. శ్రీనివాస లాడ్జి జంక్షన్ నుంచి మూడు రోడ్ల కూడలి వరకు వందలాది



మంది యాదవులు ప్లకార్డులు, బ్యానర్లు చేతబట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. "దానయ్య కుటుంబానికి న్యాయం చేయాలి", "నిజమైన నిందితులకు శిక్ష పడాలి", "సాక్ష్యాలు తారుమారు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి" అంటూ నినాదాలతో పలాస పట్టణం దద్దరిల్లింది. ర్యాలీ అనంతరం మూడు రోడ్ల కూడలిలో మానవహారం, ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి, పోలీసు యంత్రాంగానికి తమ డిమాండ్లను వినిపించారు. ఆందోళనకారులు మాట్లాడుతూ, ఈ కేసులో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసులో సాక్ష్యాలను తారుమారు చేశారనే ఆరోపణలపై విచారణ జరిపి కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి నిజాలను దాచిపెట్టే ప్రయత్నాలు జరిగాయని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ



పోరాటం ఆగదని హెచ్చరించారు. ధర్నా అనంతరం మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యాదవ సంఘాల నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసులు అప్రమత్తమై అడ్డుకున్నారు. దీంతో కొంతసేపు ఆందోళనకారులు, పోలీసుల మధ్య తోపులాట జరగడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘాల నాయకులు లొడగల కామేశ్వరరావు,సప్ప నవీన్,డి. నరిసింగులు, వంకల కూర్మారావు మాట్లాడుతూ, దానయ్య కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు. కేసులో ఉన్న ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


**CHANGE OF NAME**

I, **MOHAMMED SHADULLA** (old Name), S/o **MOHAMMED HUSSAIN-SHA**, R/o. H.No.3-100, RAM RAO PALLY, METPALLY Mandalam: PEDDAPUR Pincode: 505325, Dist. JAGTIAL, Telangana State, India, have changed my name to **IBRAHIM** Here after my name is known as **IBRAHIM s/o HUSEN SHA**

**CHANGE OF NAME**

I, **MOHAMMED HUSSAINSHA** (old Name), S/o **SHAIK JAMAL**, R/o. H.No.3-100, RAM RAO PALLY, METPALLY Mandalam: PEDDAPUR Pincode: 505325, Dist. JAGTIAL, Telangana State, India, have changed my name to **HUSEN SHA** Here after my name is known as **HUSEN SHA s/o SHAIK JAMAL**

**CHANGE OF NAME**

I, **ABDUL RIYYAN** (old Name), S/o **MOHAMMED ABDUL KAREEM**, R/o. H.No.1-1-120/2,HAJIPURA,Post :KORUTLA ,Dist JAGTIYAL 505326 Telangana State, India, have changed my name to **MOHAMMAD RAYYAN** Here after my name is known as **MOHAMMAD RAYYAN**



Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అల్లీపూర్ కేజీబీవీలో విద్యార్థులకు స్కూల్ యూనిఫాంల పంపిణీ



**చిన్నకోడూరు, జూలై 14 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని అల్లీపూర్ గ్రామ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో మంగళవారం విద్యార్థినులకు ఉచిత స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ మీసం మహేందర్, రాష్ట్ర చేనేత అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్,నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థినులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు,యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు తదితర సౌకర్యాలను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు కాటం కిషన్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 15నిమిషల్లో బాలికాను తల్లిదండ్రులకు అప్పాగిన్చినా పెనుమూరు పోలీస్ సిబ్బంది

**పెనుమూరు (ప్రజావాణి ప్రతినిధి)జూలై 14:** పెనుమూరు మండలంచార్వగానిపల్లిగ్రామానికి చెందిన ఓ 13 ఏళ్ల విద్యార్థిని ఈ రోజు ఉదయం స్కూల్ బస్సు తప్పి పోవడంతో, ఆమె పిన్ని ఒక గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్రవాహనంలో పెనుమూరుకు పంపించారు. అయితే స్కూల్కు ఆలస్యంగా వెళితే ఉపాధ్యాయులు మందలిస్తారని, ఇంటికి తిరిగి వెళితే తల్లిదండ్రులు కోప్పడతారనే భయంతో బాలిక పెనుమూరులోని రెడ్డెమ్మ హోటల్ సమీపంలో ఒంటరిగా కూర్చుంది. ఉదయం సుమారు 10:30 గం టలకు సదరు విద్యార్థిని స్కూల్కు రాలేదని స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించగా, వారు 10:45 గంటలకు పెనుమూరు పోలీస్ స్టేషన్లో ఫి ర్యాదు చేశారు. వెంటనే పెనుమూరు పోలీసులు స్పందించి, పరిసర ప్రాంతాల్లోని సిసి కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని, సి.సి. కెమెరాల ఫుటేజీలను వినియోగించి కేవలం 15 నిమిషాల్లోనే, అంటే ఉదయం 11:00 గంట లకు బాలికను గుర్తించి సురక్షితంగా ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి కేవలం 15 నిమిషాల్లోనే బాలికను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన పెనుమూరు ఎస్.ఐ. శ్రీనివాసులు, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పి ల్లల భద్రత పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యమైన బాధ్యత అని తెలిపారు. చిన్నారు లకు సంబంధించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి సాంకేతిక పరిజ్ఞానంతో వెంట నే సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల విషయం లో జాగ్రత్తగా ఉండాలని, సమస్య తలెత్తితే పోలీసులకు సమాచారం

# తిరుపతి ఘటనపై పాత్రికేయుల ఆగ్రహం

- విలేకరులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి





**మన ప్రజావాణి చౌడేపల్లి: జూలై 14** తిరుపతిలో ఈ నెల 13న ఓ ప్రైవేటు హోటల్లో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సమావేశం సందర్భంగా విధులు నిర్వహిస్తున్న విలేకరులపై జరిగిన దాడిని ఖండిస్తూ స్థానిక పాత్రికేయులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీసు స్టేషన్లో స్టేషన్ హౌస్ అధికారికు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ, రాజ్యాంగం గుర్తించిన నాలుగో స్తంభమైన మీడియాపై దాడులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్తల సేకరణలో నిమగ్నమైన విలేకరులపై దాడి చేసి, కెమెరాలను ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేసి, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పాత్రికేయుల భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు .అనంతరం స్థానిక పోలీసు స్టేషన్లో స్టేషన్ హౌస్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, మురళీ, లీలాకుమార్ రమేష్, నాగరాజ, కూరపర్తి శ్రీనివాసులు, రామారావు, సుదీర్, దేవేంద్ర, లక్ష్మీకుమార్, పెద్దన్న తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత : కేంద్ర సహాయ మంత్రి సురేష్ గోపి

- పరిసరాల పరిశుభ్రతకు స్వచ్ఛమైన గాలి కోసం స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి
- మా కే నామ్ ఏక్ పేడ్' కార్యక్రమంలో మొక్కలు నాటిన కేంద్ర సహాయ మంత్రి, ఎంపీ,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ కార్పొరేటర్





**శేరిలింగంపల్లి,జూలై 14(మన సమగ్ర ప్రజావాణి):-** స్వచ్ఛ భారత్ మిషన్లో భాగంగా దేశవ్యాప్తంగా 15 రోజుల పాటు నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్వాడ ప్రత్యేక పారిశుధ్య, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఈ రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డిలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ బాలికల మరియు బాలుర పాఠశాలలో తెలంగాణ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమానికి కేంద్ర పెట్రోలియం,సహజ వాయు శాఖ మరియు కేంద్ర పర్యాటక శాఖ సహాయ మంత్రి,ప్రముఖ సినీ నటుడు సురేష్ గోపి,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'మా కే నామ్ ఏక్ పేడ్' కార్యక్రమంలో భాగంగా అతిథులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సందేశమిచ్చారు. పెరుగుతున్న కాలుష్యం,వాతావరణ మార్పులు, పచ్చదనం తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ఇచ్చిన "ఏక్ పేడ్ మా కే నామ్" పిలుపు దేశవ్యాప్తంగా పర్యావరణ చైతన్యాన్ని పెంపొందిస్తోందని పేర్కొన్నారు. తల్లి గౌరవార్థం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతికి మన వంతు సేవ చేయాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిం చిన చిత్రలేఖన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

- విధులకు దుమ్మా కొడుతున్న మెడికల్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి







**జమ్మికుంట జులై 14 ( ప్రజావాణి)** కరీంనగర్. జిల్లాఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలనీ, విధులకు దుమ్మా కొడుతున్న మెడికల్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డిడిమాండ్. చేశారుమంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీపీఎం ఇల్లందకుంట మండలం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించిన అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారుఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్, హెల్త్ ఎడ్యుకేటర్ ఫార్మసిస్ట్, అటెండర్, స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారుఈ పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల ఆసుపత్రి నిర్వహణ, పరిశుభ్రత, మందుల పంపిణీ వంటి సేవలు ప్రభావితమవుతున్నాయని అన్నారుఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ విధులకు దుమ్మా కొడుతూ ఆసుపత్రి పని నిమిత్తం పై అధికారుల వద్దకు వెళుతున్నట్లు ఆసుపత్రి వర్గాలకు చెబుతుండడం హాస్యాస్పదం లక్షల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ డ్యూటీ కి దుమ్మా కొడుతున్న మెడికల్ ఆఫీసర్. సొంత పనులకు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సమయం కేటాయిస్తున్నారని ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయన్నారు. ఈ మెడికల్ ఆఫీసర్ కు పై అధికారుల అండదండలు కూడా పుష్కలంగా ఉన్నాయని స్థానికులు బాహాటంగా చర్చించుకుంటున్నారు దీంతో మెడికల్ ఆఫీసర్ లేని లోటును పల్లె దావకాన ఇన్చార్జి డాక్టర్. భర్తీచేస్తున్నారన్నారుమెడికల్ ఆఫీసర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను డిమాండ్ చేశారుఅదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో అవసరమైన టాబ్లెట్లు, ఇతర అత్యవసర మందులు అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు బయట మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారుబీపీ మాత్రలు, ఇన్సులిన్ లేకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు అన్నారుపేషంట్ల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న నర్సులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు జూనియర్ అసిస్టెంట్ ఇతర సిబ్బంది మధ్యాహ్నం 12 గంటలైనా ఆసుపత్రికి రాలేదని సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఆసుపత్రిలో తాగునీటి సౌకర్యం లేకపోవడంతో చికిత్స కోసం వచ్చే రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారుగ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే ప్రధాన వైద్య ఆధారమని, ప్రభుత్వం వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేసి, అవసరమైన మందులను సమృద్ధిగా అందుబాటులో ఉంచడంతో పాటు, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రత మరియు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలనిడిమాండ్. చేశారుఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మిల్కూరి వాసుదేవరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము, తిప్పర బోయిన శ్రీకాంత్, కొత్తూరు మల్లయ్య, రావుల రమేష్, నరేష్, సంపత్, పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

- టీయూ జేఏసీ రాష్ట్ర నాయకురాలు బాల్ లక్ష్మి





**రాయపోల్/సిద్దిపేట్ జూలై 14 (ప్రజావాణి)** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నాయకురాలు బాల్ లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్ అమరజ్యోతిలో కేకే కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా తెలంగాణ ఉద్యమకారులతో నిర్వహించిన సంప్రదింపుల సమావేశంలో ఆమె పాల్గొని తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీలు కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ కమిటీ ఉద్యమకారుల అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాల్ లక్ష్మి,తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారులకు తగిన గుర్తింపు, గౌరవం, సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన గౌరవభృతి, ఇంటి స్థలం, గుర్తింపు కార్డులు, ఇతర సంక్షేమ ప్రయోజనాలను త్వరితగతిన అమలు చేయాలని కోరారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఉద్యమకారుడిని అర్హత ఆధారంగా గుర్తించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన పలువురు ఉద్యమకారులు తమ సమస్యలు, సూచనలు కమిటీ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పలువురు అభిప్రాయపడ్డారు. కమిటీ సభ్యులు ఉద్యమకారుల సూచనలను పరిశీలించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేస్తామని హామీ ఇచ్చారు.

# పలాస ఉద్దానం లో రేషన్ బియ్యము అమ్మే డీలర్లు వేళలు పాటించడము. లేదు..?

- ఉదయము. ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఐదు వరకు రేషన్ సరుకులు అమ్మాల్సి ఉంది.
- డిపోలను తనిఖీ చేయాల్సిన రెవిన్యూ అధికారులు మౌనమెందుకు?
- వృద్ధులకు ఇవ్వాల్సిన రేషన్ బియ్యం పై అనుమానాలు?





**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస ఉద్దానం లో నీ రేషన్ బియ్యం అమ్మే డీలర్లు కొందరు డిపోల్లో టైం పద్ధతి పాటించకుక పోవడము వల్ల రేషన్ కార్డులు దారులు ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు. ఎప్పుడూ రేషన్ దుకాణాలు తీస్తారో తెలియని పరిస్థితి ఉంది. నిజానికి ఉదయము ఎనిమిది గంటల నుంచి సాయంకాలము వరకు డిపోలు తెరిచి ఉంచాలిసి ఉంది. అయితే ఆచరణలో నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ డిపోల డీలర్లు వ్యవహతీస్తున్నారని ఇక్కడ ప్రజలు చర్చ జరుగుతుంది.

బియ్యము,చీనీ తప్ప నిత్యవసర సరుకులు అమ్మకాలకు డిపోల్లో అమ్మకాలు చేయడం లేదనీ వినియోగదారులు వాపోతున్నారు.

బియ్యము తుకాల్లో తేడాలు ఉన్నాయి..?

లబ్ధిదారులకు ఇవ్వాల్సిన రేషన్ బియ్యము పంపిణీలో అవినీతి జరిగేందుకు ఆస్కారం ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం.

డీలర్లకు రెవిన్యూ అధికారులు సఖ్యత ఉండడం వల్ల రేషన్ డిపోల్లో రేషన్ అమ్మకాల పై రెవిన్యూ అధికారులు తనిఖీల్లు లేక పోవడము వల్ల ఇక్కడ రేషన్ డీలర్లు కొందరు తమ ఇష్టాను సారంగా వ్యవహాము చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు.

అడిగిన లబ్ధి దారులు పై దురుస సమాధానములు

తమకు రేషన్ బియ్యం అందని వయోవృద్ధులు అడిగితే దురుసు సమాధానాలు ఇవ్వడం వల్ల ఎవరికి చెప్పాలో తెలియని అయోమయము లో ఉన్నామని బాధితులు అవేదన వ్యక్తము.

ఇప్పటి కైన రెవిన్యూ అధికారులు జోక్యం చేసుకొని రేషన్ డిపోలు ను తనిఖీ చేసి వాస్తవాలు బయటకు తేవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

# ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజు రీయర్మెంట్ సత్యాగ్రహ దీక్ష విజయవంతం

- సత్యాగ్రహ దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సంఘీభావం
- సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపిన బేరి రామచంద్ర యాదవ్





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 14 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఫీజు రీయర్మెంట్ సాధనకై ఆర్. కృష్ణయ్య హైదారాబాద్ లోనీ ధర్నా చౌక్ వద్ద సత్యాగ్రహ దీక్షచేపట్టారు. ఈ దీక్షకు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మద్దతు తెలిపారు. ఆర్. కృష్ణయ్యతో పాటు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఫీజు బకాయిల స్కీమును రద్దు చేయాలనే ప్రభుత్వ కుట్రను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల బకాయిలు 8 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని, పాత విధానం కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్. కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు పెద్ద ఎత్తున విద్యార్థులతో ర్యాలీగా తరలి వచ్చి మద్దతు ప్రకటించారు. ఈ సత్యాగ్రహ దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విచ్చేసినారు , తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు కొంటు ముకుందం , తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ,మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల సంఘాల ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్ , శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు బీసీ యువజన నాయకులు భేరి చంద్రశేఖర్ యాదవ్, మరియు బిసి సంఘాల నాయకులు కార్యకర్తలు యువజనులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బుధవారం ,
జూలై 15, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ


# ఎల్ నినో ప్రభావంపై ఏపీసీఎన్ఎఫ్ సిబ్బందికి అవగాహన

**మన ప్రజావాణి చౌడేపల్లి: జూలై 14** ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు అనుసరించాల్సిన సాగు విధానాలపై చౌడేపల్లి, సోమల మండలాల ఏపీసీఎన్ఎఫ్ సిబ్బందికి అమనిగుంట రైతు సేవా కేంద్రంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నమయ్య జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిపుణులు రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రస్తుత ఏడాది ఎల్ నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, వడగాలుల తీవ్రత కూడా అధికంగా ఉండొచ్చని తెలిపారు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగుకు బదులుగా తక్కువ కాలంలో పండే, తక్కువ నీటితో సాగు



చేయగలిగే జొన్న, సజ్జ, రాగులు వంటి చిరుధాన్య పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే, వర్షాకాలం ప్రారంభానికి ఒకటి నుంచి రెండు వారాల ముందే పొడి నేలలో విత్తనాలు నాటే ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతిని అనుసరిస్తే మొక్కల వేర్లు బలంగా పెరిగి బెట్ట పరిస్థితులను తట్టుకుని మంచి దిగుబడి సాధించవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఎస్టీ రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై కంది విత్తనాలను పంపిణీ చేశారు. బోర్‌బావులు కలిగిన రైతులు ప్రభుత్వ రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఏర్పాటు చేసుకుంటే తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో సాగు చేసి మంచి దిగుబడులు పొందవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి రామకృష్ణంరాజు, కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సోమశేఖర్, పుంగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్, ఆత్మ బీటీఎం అమృత్‌కుమార్, వ్యవసాయ అధికారులు మోహన్‌కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# అమావాస్య సందర్భంగా బోయకొండ గంగమ్మ ఆలయంలో చండీహోమం.. ఆషాఢమాస రద్దీకి ప్రత్యేక ఏర్పాట్లు





**మన ప్రజావాణి చౌడేపల్లి జూలై 14**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం దిగువపల్లి గ్రామంలో వెలసిన ప్రముఖ శక్తి క్షేత్రం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానంలో మంగళవారం అమావాస్య సందర్భంగా వైభవంగా చండీహోమం నిర్వహించారు. హోమంలో ఓ దంపతులు పాల్గొని తమ అభీష్ట సిద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి జె. ఏకాంబరం దంపతులకు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇదే సందర్భంగా ఆషాఢమాసం ప్రారంభమైన నేపథ్యంలో దేవస్థానానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఈఓ జె. ఏకాంబరం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దేవస్థాన కార్యాలయంలో అర్చకులు, సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఆయన, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని, క్యూలైన్ల నిర్వహణ, తీర్థ ప్రసాదాల పంపిణీ, పరిశుభ్రత, తాగునీరు, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా దేవస్థానంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా సేవలు అందించాలని, భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి దేవస్థాన ప్రతిష్ఠను మరింత పెంచేలా విధులు నిర్వహించాలని అర్చకులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఆషాఢమాసం సందర్భంగా విచ్చేసే భక్తులకు అన్ని విధాలా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దేవస్థానం సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు.

# ప్లంబర్ ఎలక్ట్రీషియన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి ర్యాలీ వచ్చి తాసిల్దార్ కు వినతి

- ప్లంబర్ యూనియన్ అధ్యక్షులు మోరే రవి ప్రధాన కార్యదర్శి జున్నుతుల శ్రీనివాస్ శుభజ్యోతి
- ఎలక్ట్రీషియన్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సంగెం వెంకటస్వామి జున్నుతుల శ్రీనివాస్





**జమ్మికుంట జులై 14 (ప్రజావాణి)**సమాజంలో మధ్యతరగతి జీవితాన్ని గడుపుతున్న ప్లంబర్ ఎలక్ట్రీషియన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని స్వయంకృషి ప్లంబర్ యూనియన్ అధ్యక్షులు మోరే రవి ప్రధాన కార్యదర్శి జున్నుతుల శ్రీనివాస్ శుభజ్యోతి ఎలక్ట్రీషియన్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సంగెం వెంకటస్వామి జున్నుతుల శ్రీనివాస్ లు పేర్కొన్నారు మంగళవారం హుజూరాబాద్ పట్టణంలో ప్లంబర్లు ఎలక్ట్రీషియన్ లు తమ సమస్యలు పరిష్కరించాలంటూ పట్టణంలో వేర్వేరుగా ర్యాలీ నిర్వహించి హుజురాబాద్ తహసిల్దార్ జక్కని నరేందర్ కు వినతి పత్రంలు అందజేశారు అనంతరం వారుమాట్లాడుతూ ప్లంబర్ ఎలక్ట్రీషియన్ లు పని చేసుకుంటూ జీవిస్తున్న కార్మికులు పేదరికంలో ఉన్నారని వారికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని సంఘ భవనంల కోసం ప్రభుత్వ స్థలం ఒక గుంట కేటాయించాలని అన్నారు. పెరిగిన నిత్యావసర ధరలను దృష్టిలో పెట్టుకొని తమ కూలీ రేట్లను పెంచడం జరిగిందని పెంచిన కూలి రేట్లు అమలయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వం లేబర్ కార్డులను 60 ఏళ్ల నుండి 70 ఏళ్ల వరకు వర్తించేలాపెంచాలన్నారుఈ కార్యక్రమంలో ప్లంబర్ ఎలక్ట్రీషియన్ వర్కర్స్ అసోసియేషన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారిని పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** ఇటీవల వరంగల్ కన్నెపల్లి రిజర్వాయర్ పర్యటనకు వెళ్తున్న నేపథ్యంలో మార్గమధ్యలో జరిగిన ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారిని శంభీపూర్ లోని నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు. ఈ సందర్భంగా వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు దిశగా కీలక అడుగు

- అమరజ్యోతి వద్ద రాష్ట్ర కమిటీతో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల ఉద్యమకారుల సంప్రదింపుల సమావేశం.

**కొండాపూర్ ,జూలై 14 (ప్రజావాణి):**తెలంగాణ ఉద్యమంలో వివిధ దశల్లో విశిష్ట సేవలందించిన ఉద్యమకారులను గుర్తించి, వారికి గౌరవం, సంక్షేమం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం ఎదురుగా ఉన్న తెలంగాణ అమరవీరుల స్మారకం (అమరజ్యోతి) వద్ద సంప్రదింపుల సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశం ప్రత్యేకంగా సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలకు చెందిన తెలంగాణ ఉద్యమకారుల కోసం నిర్వహించబడింది. ఉద్యమంలో వారు పోషించిన పాత్రను గుర్తిస్తూ, వారి అభిప్రాయాలు, సూచనలు సేకరించి సమగ్ర నివేదిక రూపొందించేందుకు కమిటీ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కొండాపూర్ మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు నర్సింహారెడ్డి, సిరాజ్, గౌతమ్ రెడ్డి,



రాజు,సూర్యకుమార్,లక్ష్మణ్,నందకిషోర్,రవికుమార్ సమావేశానికి హాజరై తెలంగాణ ఉద్యమ అనుభవాలను, ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన పలు సూచనలు కమిటీ సభ్యులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి సముచిత గుర్తింపు, గౌరవం, సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యమ చరిత్రను భావితరాలకు చేరవేసే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, ఉద్యమకారుల కుటుంబాలకు కూడా భరోసా కల్పించే సంక్షేమ చర్యలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కె. కేశవరావు, పొన్నం ప్రభాకర్, ఎం. కోదండరామ్, అద్దంకి దయాకర్, రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి పాల్గొని ఉద్యమకారుల అభిప్రాయాలను శ్రద్ధగా విన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించనున్న సమగ్ర నివేదికలో వారి సూచనలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. సమావేశానికి ఆహ్వానం అందుకున్న ఉద్యమకారులు మాత్రమే హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమకారుల గౌరవం, గుర్తింపు, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉద్యమకారులు స్వాగతించారు.

# మల్కాపూర్‌లో ఎస్ఐఆర్ నమోదు ప్రత్యేక శిబిరం ప్రారంభం

- బస్ స్టాండ్--ఆటో స్టాండ్ వద్ద 1, 2, 3, 4 ,5 వార్డుల ప్రజలకు సేవలు -- సందేహాలకు అక్కడికక్కడే నివృత్తి.





**కొండాపూర్, జూలై 14 (ప్రజావాణి):**సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ ప్రజలకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ముఖ్యమైన ప్రకటన చేశారు. రేపటి నుండి గ్రామంలోని బస్ స్టాండ్ (ఆటో స్టాండ్) వద్ద 1, 2, 3, 4 ,5 వార్డులకు సంబంధించిన ఎస్ ఐ ఆర్ ( స్పెషల్ ఎంట్రెన్స్ రివిజన్) నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఓటరు జాబితా సంబంధిత సందేహాలను అధికారులు నివృత్తి చేయడంతో పాటు, అవసరమైన వారికి ఎస్ ఐ ఆర్ దరఖాస్తు ఫారాలను నింపించి, ఆన్‌లైన్‌లో నమోదు చేసే సౌకర్యం కూడా కల్పించనున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని గ్రామ పంచాయతీ సూచించింది. గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా నమోదు ప్రక్రియను సులభతరం చేయడమే ఈ ప్రత్యేక శిబిరం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అందువల్ల సంబంధిత వార్డుల ప్రజలు అవసరమైన పత్రాలతో శిబిరానికి హాజరై సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు శ్వేత అనంతయ్య, ముస్కాన్ ఫాతిమా ఫహీం, అజ్గర్ అలీ, లక్ష్మణ్ , సమాధానం అనిల్ కుమార్ , శ్రీశైలం, నరేష్ , బి ఎల్ ఓ లు మార్తమ్మ, వనిత పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తూ, నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట

- మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన గోగుల సరిత, తుంగతుర్తి రవి

**మేడిపల్లి జూలై 14( మన ప్రజావాణి)** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత అన్నారు. బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత, మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవితో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన గోగుల సరిత,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల, విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి,భోజన నాణ్యత, పరిశుభ్రత,పాఠశాల వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన వారు పాఠశాలలో సిబ్బంది కొరత ఉన్న విషయాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు తెలిపిన సమస్యలను నమోదు









చేసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బలరాం,మహ్మద్ మజర్,ప్రణయ్,బర్రె నాగరాజు,సోమయ్య, కాటపాక కుమార్,సునిల్,జయందర్,పంగ రాజు,శరత్ గౌడ్, సాయిరాం గౌడ్, భరత్,మేడిపల్లి మండల యంఈఓ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ సత్య ప్రసాద్,ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యా ర్థులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న యువకుడిని ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం

**బెజ్జంకి జూలై 14 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం రాజీవ్ రహదారిపై బెజ్జంకి క్రాసింగ్ సమీపంలో మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపక్కన నడుచుకుంటూ వెళ్తున్న ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ యువకుడిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు కాగా, స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన వారాహి గుప్త నవరాత్రులు.. బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ఆలయంలో ప్రత్యేక పూజలు

- నేటి నుంచి ఈ నెల23 వరకు వైభవంగా ఉత్సవాలు
- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి: ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్

**అమీన్పూర్, జూలై 14 (ప్రజావాణి):**అమీన్పూర్ మండలంలోని బీరంగూడ గుట్టపై వెలసిన ప్రసిద్ధ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నేటి నుంచి ఈనెల 23 వరకు శ్రీ వారాహి గుప్త నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి శ్రీ వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించడంతో పాటు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఉత్సవాల నిర్వహణకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, ఇటీవల ఆరుద్ర నక్షత్రం సోమవారంతో కలిసి రావడంతో ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారని తెలిపారు. భక్తులు సమర్పించిన అన్నదానం, అభిషేకం టికెట్ల ద్వారా రూ. 5.19 లక్షల ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. భక్తులు సమర్పించిన విరాళాలను పూర్తిగా ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు వినియోగిస్తామని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి భక్తుడికి కృతజ్ఞతలు తెలుపుతూ, నేటి నుంచి ఈ నెల23 వరకు జరిగే వారాహి గుప్త నవరాత్రి ఉత్సవాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని సుధాకర్ యాదవ్ భక్తులకు పిలుపునిచ్చారు.



# నల్ల బ్యాడ్జీలతో విద్యుత్ సిబ్బంది నిరసన



**రాయికల్, జూలై 14(ప్రజావాణి):**తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (తెలంగాణ విద్యుత్ సంస్థ) లో యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ విభాగాలను సమగ్ర అవుట్‌సోర్సింగ్ కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగుల ఉద్యమానికి సంఘీభావం తెలుపుతూ మంగళవారం రాయికల్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏడిఈ సింధు శర్మ మాట్లాడుతూ... ఏహెచ్ పి, సి హెచ్ పి విభాగాలను ప్రైవేటుకరించడం వల్ల యువ ఇంజనీర్లకు లభించే సాంకేతిక క్షేత్రస్థాయి అనుభవం దెబ్బతింటుందని మరియు ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. ప్రభుత్వం సమగ్ర ఔట్సోర్సింగ్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ ఏఈ తుమ్మల నవీన్ కుమార్, రాయికల్,వడ్డేలింగాపూర్ సెక్షన్ల విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డైట్ లో స్పాట్ అడ్మిషన్లు



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా జూలై 14:** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రభుత్వ డైట్ వికారాబాద్ కళాశాలలో మరియు ప్రైవేట్ డీఈడీ కళాశాలల్లో భర్తీ కాకుండా మిగిలిన సీట్లను స్పాట్ అడ్మిషన్ ల ద్వారా స్కీర్ట్ డైరెక్టర్ భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వికారాబాద్ డైట్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ఘని మంగళవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డీసెట్-2026 లో క్వాలిఫై అయిన అభ్యర్థులు డీఎల్ఈడీ, కోర్సులలో నిబంధనల ప్రకారం అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపారు. ఈనెల 16-07-2026 మరియు 17-07-2026 మధ్యాహ్నం సమయం 2 గంటలవరకు వికారాబాద్ ప్రభుత్వ డైట్ కళాశాలలో నిర్వహిస్తారు. అలాగే ప్రైవేట్ డీఈడీ కళాశాలల్లో భర్తీ చేయుటకు 18-07-2026 నుండి 21-07-2026 మధ్యాహ్నం 2 గంటల వరకు సమయంవరకు ప్రైవేట్ డీఈడీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ఖాళీల వివరాలు డీసెట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వివరాల కొరకు సంప్రదించవలసిన నంబర్ 7780740880

# ఆపదలో ఉన్న గుర్తు తెలియని మహిళకు అండగా జిల్లా సంక్షేమ శాఖ

- **వైద్య చికిత్స అనంతరం ఆశ్రమంలో సురక్షితంగా చేర్పింపు**



**ప్రజావాణి జిల్లా ప్రతినిధిపెద్దపల్లి, జూలై 14:** పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి గ్రామ శివారులో మానసిక ఆరోగ్య సమస్యతో సంచరిస్తూ, భిక్షాటన ద్వారా జీవనం సాగిస్తున్న ఓ గుర్తు తెలియని మహిళను జిల్లా సంక్షేమ శాఖ అధికారులు గుర్తించి రక్షించారు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి శ్రీమతి స్వర్ణలత సంఘటన స్థలానికి చేరుకుని మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమెకు అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. వైద్యుల సూచనల మేరకు మహిళ భద్రత, సంరక్షణ, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నల్గొండ జిల్లా చౌటుప్పల్‌లోని అమ్మానాన్న ఆశ్రమంలో సురక్షితంగా చేర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారులు మాట్లాడుతూ, నిరాశ్రయులు, అనాథలు, వృద్ధులు, దివ్యాంగులు లేదా మానసిక ఆరోగ్య సమస్యలతో ఆపదలో ఉన్న వ్యక్తులు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే జిల్లా సంక్షేమ శాఖకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. అలాంటి వారికి అవసరమైన రక్షణ, వైద్య సేవలు, పునరావాసం కల్పించేందుకు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

# రాజకీయ కక్షలు పక్కన పెట్టి రైతుల ప్రయోజనాల కోసం పని చేయాలి



- **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ప్యాకేజీ 1 నార్లాపూర్ లో వెట్ రన్ విజయవంతం కావడం సంతోషకరం కేసీఆర్ హయాంలోనే పూర్తయిన పంపులను రాజకీయ కక్షతో ఇన్నాళ్లు పడావు పెట్టారు 2024, 2025లో పుష్కలంగా వర్షాలు వచ్చాయి ఇప్పటికే పంపులను నడిపి నార్లాపూర్ రిజర్వాయర్ నింపుకుని ఉంటే ఈ ఏడాది కరువు వచ్చిన నేపథ్యంలో నార్లాపూర్ నుండి నీటిని ఎల్లూరుకు మళ్లించి కల్వకుర్తి ఎత్తిపోతల పరిధిలోని రైతుల పంటలకు సాగునీరు అందించే అవకాశం ఉండేది ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా రైతులు నష్టపోతున్నారు ఇప్పటికైనా పెండింగ్ పనులు యుద్ధప్రాతి పదికన పూర్తి చేయాలి కృష్ణా నదిలోకి వరద వచ్చిన వెంటనే కల్వకుర్తి ఎత్తిపోతల, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పరిధిలోని రిజర్వాయర్లు నింపాలి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షలు పక్కనపెట్టి ప్రాంత ప్రయోజనాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని నార్లాపూర్ లో వెట్ రన్ విజయవంతం కావడంపై ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# భవిష్యత్ ఓటరు జాబితాకు ఎస్ఐఆర్ కీలకం

- **ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను సందర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



**గుమ్మడిదల, జూలై 14 (ప్రజావాణి):** భవిష్యత్ ఓటరు జాబితా పారదర్శకంగా, సమగ్రంగా రూపొందేందుకు చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ అత్యంత కీలకమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్ కేంద్రాన్ని ఆయన సందర్శించి, అక్కడ జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందితో మాట్లాడిన ఆయన, అర్హులైన ఒక్క ఓటరికి కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి, వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ప్రజలు కూడా ఎన్నికల అధికారులకు పూర్తి సహకారం అందిస్తూ అవసరమైన పత్రాలు, వివరాలను నిర్ణీత గడువులోపు సమర్పించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును పరిరక్షించుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయడంలో ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

# రిపోర్టర్ గద్దల జయరాజును పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**ప్రజావాణి మిర్యాలగూడ జులై 14** ఇటీవల అనారోగ్యానికి గురైన మిర్యాలగూడ 99 టీవీ రిపోర్టర్ గద్దల జయరాజు,నీస్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా జయరాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అధైర్యపడకుండా త్వరగా కోలుకుని తిరిగి విధుల్లోకి రావాలని జయరాజుకు ధైర్యం కల్పించి జయరాజు కుటుంబ సభ్యులతో మాట్లాడి,తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని,అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు,తోటి విలేకరులు మహేష్, వెంకన్న, సైదులు, నాగభూషణం, శివ, తదితరులు పాల్గొన్నారు.

# మన ప్రజావాణి వార్త కథనానికి స్పందన...!

- **ఆర్డీఓ కార్యాలయంలో మరణ ధ్రువీకరణ పత్రాల ప్రొసీడింగ్స్ కు గ్రీన్ సిగ్నల్**
- **ఆర్డీవో ప్రొసీడింగ్స్ కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కొన్ని కుటుంబాలు...?**
- **కొ ణిజర్ల మండలం పల్లిపాడు దరఖాస్తుకు ముచ్చటగా మూడేళ్లు...!**
- **మన ప్రజావాణి కథనానికి బాధితుల హర్షం**



ఖమ్మం రెవిన్యూ డివిజన్లో చనిపోయిన కుటుంబాలకు దక్కని ఊరట...?





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం "రెవెన్యూ డివిజనల్" పరిధిలోని 15 మండలాలలో చనిపోయిన కుటుంబాల వారసులు ఆర్డిఓ ప్రొసీడింగ్స్ కోసం గత కొంతకాలంగా ఎదురుచూస్తున్నట్లు అందిన సమాచారం మేరకు మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి సమగ్ర వివరాలతో వార్త కథనం ఇటీవల అందించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్పందించిన ఖమ్మం ఆర్డీవో దరఖాస్తులను వేగవంతం చేసేందుకు కార్యాలయం సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. కాగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండు సంవత్సరాలు గడిచిన లేదా సంవత్సరం దాటిన మరణ ధ్రువీకరణ పత్రాలు ఆర్డిఓ ప్రొసీడింగ్స్ ద్వారా పొందాల్సి రావటం ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మరణ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి కావడంతో బాధిత కుటుంబాలు గత కొన్ని నెలలుగా మరికొందరు మూడు సంవత్సరాలు నుండి రెండు సంవత్సరాల వరకు దరఖాస్తులు చేసుకో ని ప్రొసీడింగ్స్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామానికి చెందిన ఓ కుటుంబం లోని భార్యాభర్తలు చనిపోవడం వారికి పిల్లలు లేకపోవడంతో వారి వారసులు ఆర్డీవో ప్రొసీడింగ్స్ మరియు మరణ ధ్రువీకరణ పత్రం కోసం గత రెండున్నర సంవత్సరాలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నట్లు కార్యాలయం సిబ్బంది అంతగా పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఇటీవల మన ప్రజావాణి సమగ్ర కథనానికి స్పందించిన ఖమ్మం ఆర్డిఓ వారసులకు ప్రొసీడింగ్స్ ఇచ్చేందుకు ఆదేశాలు ఇచ్చి వేగవంతం చేయాలని సూచించినట్లు తెలిసింది. ఇటీవల నేలకొండపల్లి మండలం చెరువు మండలం గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి ఆర్డీవో ప్రొసీడింగ్స్ తో పాటు మరణం ధ్రువీకరణ పత్రం మంజూరు కావడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అయినప్పటికీ కార్యాలయంలో కొందరి నిర్వాకం వలన ఆలస్యం జరుగుతోందని కొందరు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ధ్రువీకరణల కోసం రైతులు తోపాటు కుటుంబ సభ్యులు ఎక్కువగా దరఖాస్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యుల దరఖాస్తులను వేగవంతం చేసి ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని బాధితులు రైతులు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలి

- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా ఆనంద్**





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 14 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ఆనంద్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డా. కె. ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫీవర్ సర్వేలు నిర్వహించడం, అనుమానిత కేసులను వెంటనే గుర్తించి చికిత్స అందించడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షయవ్యాధి నియంత్రణ కార్యక్రమంలో టిబి నోటిఫికేషన్, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ అమలు, రోగుల గుర్తింపు వారి ఫాలోఅప్‌ను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమం కింద పోర్టల్‌లో సమాచార నమోదును సకాలంలో పూర్తి చేయడంతో పాటు గర్భిణీల నమోదు పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను మరింత పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యాక్సిన్ ద్వారా నివారించగల వ్యాధుల పర్యవేక్షణను బలోపేతం చేయాలని, అక్యూట్ ఫ్లాసిడ్ ప్యారాలిసిస్ , మీజిల్స్-రుబెల్లా కేసులను తప్పనిసరిగా నోటిఫై చేయాలని తెలిపారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి అన్ని పాఠశాలలను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వైద్యాధికారులు తప్పనిసరిగా పాఠశాలల పేరెంట్స్-టీచర్స్ సమావేశాలకు హాజరై వ్యాక్సిన్‌పై ఉన్న అపోహలను నివృత్తి చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే జిల్లాలోని అర్హులైన పిల్లలందరి వివరాలను యూవిన్ పోర్టల్‌లో సకాలంలో నమోదు చేయాలని ఆదేశించారు. అసంక్రమ వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా రక్తపోటు మధుమేహం, కేసుల గుర్తింపును పెంచడంతో పాటు పోర్టల్ నమోదులను పూర్తిస్థాయిలో నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసి రాష్ట్ర స్థాయిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలపాలని డా. కె. ఆనంద్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కీసర మల్కాజ్గిరి ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, డా గీత డా లావణ్య రెడ్డి జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, డా నాగరాజ్ , డా గీత ,డా చంద్రకళ, డా పవన్ కుమార్ రెడ్డి , డా కౌశిక్, జిల్లాలోని అన్ని ప్రాధమిక పట్టణ ఆరోగ్యకేంద్రల వైద్యాధికారులు సంబంధిత రిపోర్టింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల కు పిఆర్సీ, పెండింగ్ డిఎ లు తక్షణమే ప్రకటించాలి

- **ఆర్.యు.పి.పి.టి.ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్.**



**రాయికల్; జూలై 14 (ప్రజావాణి)** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, తపస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ప్రసాద్ రావు అధ్యక్షతన జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని కోరారు. 51 శాతం పీఆర్సీ అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) ను సమర్థవం తంగా అమలు చేయాలని, డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు ఓపీఎస్ వర్తింపజేయాలని, జీవో 317లో మిగిలిపోయిన స్పౌస్ బదిలీలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు సమగ్ర సర్వీస్ రూల్స్ రూపొందించి అమలు చేయడంతో పాటు, నూతన జిల్లాలకు డీఈవో పోస్టులు మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలని,24 సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసిన ఉపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 1/2005 చట్టాన్ని రద్దు చేసి, భాషోపాధ్యాయులకు నియామక తేదీ నుంచే స్కూల్ అసిస్టెంట్లుగా గుర్తిస్తూ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశం, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నూనావత్ రాజు నాయక్, అయిలేని నరేందర్ రావు, రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య, గడ్డం మహిపాల్ రెడ్డి, కస్తూరి భాగ్యలక్ష్మి, సురేష్, ప్రేమ్ కుమార్, భరత్ యాదవ్, గణేష్, గుర్రాల ప్రేమ్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..





**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా జూలై 14:** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామంలో నిర్మించిన రెండు నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్(సర్ ) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసి,వారి సొంతింటి కల నెరవేరడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత ఏడాది పరిగి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, ఈ ఏడాది మరో 2,500 ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,అలాగే పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అలంపూర్, గద్వాల్ నియోజకవర్గాల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటనలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**జులై 14:** నేడు అలంపూర్, గద్వాల్ నియోజకవర్గాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారి పర్యటనలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ శ్రీ వీర్లపల్లి శంకర్ గారు పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా మొదట వడ్డేపల్లి మండలంలోని జూలెకల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ప్రారంభించారు. అనంతరం మల్దేకల్ మండలంలోని కూర్తిరావాల చెరువు గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా జూలెకల్ గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఒకేసారి రూ. 9,000 కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. రైతులకు ఎలాంటి విద్యుత్ ఇబ్బందులు తలెత్తకుండా అలంపూర్, గద్వాల్ నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున విద్యుత్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 12 నూతన సబ్‌స్టేషన్లు, భారీ సంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు ద్వారా రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గతంలో అసాధ్యమని భావించిన రైతు రుణమాఫీని అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆత్మబంధువుగా నిలిచిందని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు స్పష్టం చేశారు. రాష్ట్ర అబ్కారీ మరియు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, మరియు క్రీడల శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ సరిత తిరుపతయ్య, స్థానిక పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, అలంపూర్ నియోజక ఇంచార్జ్ సంపత్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు బి సి ఐ ఎస్ బీమా పథకమునకునమోదు చేసుకోవాలి ఏవో జీ సత్యనారాయణ.





**వత్సవాయి జూలై 14 మన ప్రజావాణి** మండలంలోని ఈ రోజు మక్కపేట మరియు గోపినేనిపాలెం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి జిసత్యనారాయణ "పోలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు రైతులతో నేరుగా పొలాల్లో సమావేశమై పంటల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు పంటల ప్రత్తిలో యాజమాన్య పద్ధతులు, సమతుల్య ఎరువుల వినియోగం, చీడపీడలు మరియు వ్యాధుల నివారణ చర్యలు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే రైతులు ఖరీఫ్ 2026 వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్ డబ్ల్యు బి సి ఐ ఎస్)లో నమోదు చేసుకుని పంటలకు బీమా రక్షణ పొందాలని సూచించారు. ఏపీ ఏఐఎంఎస్ ద్వారా ఎరువుల పంపిణీ గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శ్రీను నాయక్ మరియు సిబ్బంది, వెంకటరమణ, మక్కపేట గ్రామ సెక్రటరీ చంద్రశేఖర్ , వ్యవసాయ శాఖ ఆర్ ఎస్ కె సిబ్బంది చక్రవర్తి, గోపి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొందుర్గ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు

- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్, హరీశ్ రావుల పై తీవ్ర అభ్యంతరకరమని ఆరోపిస్తూ నిరసిస్తూ...,



**షాద్ నగర్ ప్రజావాణి జులై 14:** బీఆర్ఎస్ నాయకులు కొందుర్గ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజలను రెచ్చగొట్టేలా, రాజకీయ విద్వేషాలను పెంచేలా ఉన్న ఇటువంటి వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు. ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యాఖ్యలను ఎవరూ చేయకూడదని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కొందుర్గ్ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ గారు ,మణయ్య మాజీ ఎంపిటీసీ కొందుర్గ్ ,బందులాల్ గారు మాజీ సర్పంచి రేగడి చిల్కమర్రి ,గోపాల్ నాయక్ మాజీ సర్పంచి అయోధ్యాపూర్ తండ ,ప్రేమ్ కుమార్ మాజీ సర్పంచ్ చెరుకుపల్లి ,జనార్ధన్ గౌడ్ మాజీ సర్పంచి పర్వతపుర్ దర్గా రాంచెంద్రయ్య గారు ,కోరుకొండ యాదయ్య గారు ,లింగం గౌడ్ గారు ,వార్డు మెంబర్ ప్రవీణ్ తంగెళ్లపల్లి ,పర్వత పూర్ వార్డు మెంబర్ యదయ్య గారు , బిఆర్ ఎస్ యుత్ లీడర్ శ్రీకంత్ గౌడ్ గారు ,ముత్పూర్ వార్డు మెంబర్ మల్లేశ్ గారు ,టేకుల పల్లి కృష్ణయ్య గారు మాజీ వార్డు మెంబర్ ముత్పూర్ రవిందర్ గారు ,బుట్ట బలరాజ్ గారు ఉమ్మెంత్యాల్ బిఆర్ ఎస్ నాయకులు శ్రీకంత్ గారు ,కార్తిక్ రెడ్డి గారు పాల్గోన్నారు ,

## రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

- ఆచూకీ తెలిపాలని రైల్వే పోలీసుల విజ్ఞప్తి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** మంగళవారం సాయంత్రం సుమారు 2:35 గంటల ప్రాంతంలో ఖమ్మం సమీపంలోని రైల్వే ట్రాక్ కిలోమీటర్ నెం. 529/30-32 వద్ద గుర్తుతెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించలేదు. అతని ఎత్తు సుమారు 5 అడుగుల 7 అంగుళాలు, గుండ్రటి ముఖం, స్కై బ్లూ రంగు హాఫ్ టీ-షర్ట్, బ్లాక్ కలర్ లోయర్ ధరించి ఉన్నాడు. మెడలో ఎరుపు, నలుపు, పసుపు రంగుల రెండు వరుసల మొలతాడు ఉంది. కేసును రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎస్. వేణుగోపాల్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఖమ్మం అన్నం శ్రీనివాసరావు ఫౌండేషన్ సహకారంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లిమృతుడి ఆచూకీ తెలిసిన వారు 9963641484 లేదా 8712658589 నంబర్లకు సమాచారం అందించాలని రైల్వే పోలీసులు కోరారు.

# ప్రైవేట్ పాఠశాలలో జర్నలిస్టు పిల్లలకు 50% ఫీజు రాయితీ అమలు చేయాలి,.

- బూర్గంపాడు మండల విద్యాశాఖ అధికారికి టీయూడబ్ల్యూజే (ఐజెయు )నేతల వినతి...
- సానుకూలంగా స్పందించిన మండల విద్యాశాఖ అధికారి...యాదు సింహరాజు



**బూర్గంపాడు,మండలం ప్రజావాణి జూలై 14,...** ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అమలు జరిగేలా అధికారులు చూడాలని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) నేతలు కోరారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టు పిల్లలకు మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలో 50% ఫీజు రాయితీ అమలు జరిగేలా చూడాలని భూర్గంపాడు మండల విద్యాశాఖ అధికారి యాదు సింహరాజు గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే(ఐజేయు) పినపాక నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బర్ల జోషి మాట్లాడుతూ ప్రజల కోసం నిత్యం శ్రమిస్తూ సమాజానికి సేవలందిస్తున్న జర్నలిస్ట్ పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఫీజు రాయితీ ప్రయోజనం అందకుండా ఉండడం చాలా బాధాకరమన్నారు. మండలంలోని అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ ఉత్తర్వులను తక్షణమే అమలు చేసి అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితి అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపై సానుకూలంగా స్పందించిన బూర్గంపాడు మండల విద్యాశాఖ అధికారి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ అమలుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బూర్గంపాడు మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో త్వరలోనే సమావేశం నిర్వహించి ప్రభుత్వ ఆదేశాల అమలుపై చర్చించి అర్హులైన జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు ) పినపాక నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బర్ల జోషి , ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ సహాయ కార్యదర్శి సాంబ రెడ్డి, నియోజకవర్గ ఆర్గనైజింగ్ మెంబర్ నర్సింహారెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు శివకుమార్, ఎలక్ట్రానిక్ మీడియా ఈసీ మెంబర్ రవి, సభ్యులు డి శ్రీనివాస్,రాంబాబు,కోట రమేష్, మల్లారెడ్డి, చేతుల శ్రీనివాస్,సుధాకర్,ముజాఫర్ కేసుపాక రాజు తదితర టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేత



**రాయికల్; జూలై 14 (ప్రజావాణి):** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులు మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం అభివృద్ధితో పాటు ఈత వనాల అభివృద్ధికి బోరు ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమస్యను పరిశీలించి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నర్సాగౌడ్, ఉపాధ్యక్షులు సత్యయ్యగౌడ్, కోశాధికారి నేరెళ్ల గంగాధర్,గౌడ నాయకులు మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్,లింబాద్రి గౌడ్, శ్రీనివాస్,మంత్రి అరవింద్, లక్ష్మణ్ గౌడ్,లింబాద్రిగౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతి



**రాయికల్, జూలై 14(ప్రజావాణి):** రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని 8వ వార్డు ఎస్సీ కాలనీలో త్రాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని 8వ వార్డు మెంబర్ నలువాల రాము, కాలనీవాసులు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భ జలాలు అడుగంటడంతో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, అలాగే డ్రైనేజీల నిర్వహణ సరిగా లేక వర్షపు నీటితో పాటు మురికినీరు ఇండ్లలోకి రావడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారని వినతిలో పేర్కొన్నారు. ప్రస్తుతానికి మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమస్యలపై వెంటనే స్పందించి, సానుకూలంగా స్పందించి వెంటనే అమలు చేస్తానని హామీ ఇచ్చినట్లు వార్డు మెంబర్ నలువాల రాము, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కట్కూరి అజయ్, బొల్లి దినేశ్, మారంపెల్లి లక్ష్మీనారాయణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మధిర రైల్వే స్టేషన్ నీటి సమస్యకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణమా...?

- అమృత్ భారత్ నిధుల తో అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం...?
- సంవత్సరంకు పైగా నీటి సమస్యతో ప్రయాణికులు ఉద్యోగులు సతమతం
- పట్టించుకోని ఐ ఓ డబ్ల్యు అధికారులు....?
- మా పరిధిలో ఉండదు అంటున్న స్టేషన్ మాస్టర్లు...?
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం....2

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం మధిర కేంద్రంలో రైల్వే స్టేషన్ లో నీటి సమస్యతో ప్రయాణికులు ఉద్యోగులు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆరోపణలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా 2024 సంవత్సరంలో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ మౌలిక సదుపాయాల కల్పన కోసం కోట్లాది రూపాయలు అమృత్ భారత్ పథకం కింద ఎంపిక చేసి అభివృద్ధి పనులు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. 2024 సంవత్సరంలో అమృత్ భారత్ పథకం కింద మధిర రైల్వే స్టేషన్ ను ఎంపిక చేసి పనులు చేస్తున్న నేపథ్యం. ఆధునికరణ పేరుతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి మంచినీటి పైపులైన్లు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా పనులు చేయటంతో ధ్వంసం అయినట్లు ప్రయాణికులు ఉద్యోగులు సిబ్బంది ఆరోపిస్తున్నారు. దీంతో నీటి సమస్య తో ఇబ్బందులు పడుతున్నట్లు ప్రయాణికులు స్థానికులు ఉద్యోగులు సిబ్బంది ఆరోపిస్తున్నారు. అమృత్ భారత్ పథకంలో పర్యవేక్షిస్తూ వ్యవహరించాల్సిన ఐఓడబ్ల్యు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పెద్దగా పట్టించుకోకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరించడంతో పైపులైన్లు దెబ్బతిన్నట్లు సమాచారం. గత సంవత్సరం కాలం నుండి సమస్యతో ఇబ్బందులు పడుతున్నట్లు ఉద్యోగులు సిబ్బంది



అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మధిర రైల్వే స్టేషన్ లో త్రాగునీరు కరువు...?

- గత మూడు నెలలుగా ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- డివిజనల్ స్థాయి అధికారులు స్పందించాలంటున్న ప్రయాణికులు



ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి మధిర రైల్వే స్టేషన్ నందు త్రాగునీరు గత మూడు నెలలుగా లేకపోవడంతో రైల్ ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కనీసం వాష్ రూమ్ కి వెళ్ళేందుకు కూడా నీళ్లు లేకపోవడంతో అనేక మంది ప్రయాణికులు మీడియా ను సంప్రదించారు. అక్కడున్న రైల్వే స్టేషన్ మాస్టర్ కు ఎన్నిసార్లు తెలియజేసినా కూడా కనీసం స్పందన లేదని, ఉన్నత అధికారులు పట్టించుకోకపోతే నేనేం చేసేదని నిర్లక్ష్యమైన సమాధానాన్ని చెబుతున్నట్లు ప్రయాణికులు తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వేకి సంబంధించి ఇటువంటి దుస్థితి రావడం పైన ప్రయాణికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. జోనల్ స్థాయి అధికారులు స్పందించి మధిర రైల్వే స్టేషన్ లో త్రాగునీటిని అలానే మిగతా కార్యక్రమాలకు ఉపయోగించే నీటిని అందించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. కనీసం నియోజకవర్గ కేంద్రంలో పేద మధ్యతరగతి మహిళా వర్గాలకు ఉద్యోగ వర్గాలకు మంచినీళ్ల కరువుతో అల్లాడుతున్నట్లు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వేల అభివృద్ధికి వేలాది కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలో ఉన్న స్టేషన్లో నీళ్ల కరువుపై ప్రయాణికులు స్థానికులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా డివిజనల్ జోనల్ స్థాయి అధికారులు స్పందించి మధిర రైల్వే ప్రయాణికుల నీటి కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

బహిరంగంగా ఆరోపిస్తున్నారు. సంబంధిత డివిజనల్ జోనల్ అధికారులను పలుమార్లు సంప్రదించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని తెలుస్తోంది. ప్రతిష్టాత్మకమైన పథకాన్ని అమలులో నిరంతరం పర్యవేక్షించాల్సిన ఐఓడబ్ల్యు అధికారులు ఉదాసీనం గా వ్యవహరించడం వలన ప్రయాణికులకు నీటి కష్టాలు అధికమైనట్లు తెలిసింది. ఇటీవల ఓ అధికారి బదిలీపై వెళ్లి మరో అధికారి వచ్చినప్పటికీ కూడా నీటి సమస్య తీరకపోవడంతో ప్రయాణికులు ఉద్యోగులు స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం స్టేషన్ల అభివృద్ధికి కోట్ల రూపాయలు బడ్జెట్ ను కేటాయించి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న అమృత భారత్ పథకం నవీకరణ పనులు మూలంగా స్థానిక ప్రయాణికులకు సిబ్బందికి ఇబ్బందిగా మారిందని ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఐఓ డబ్ల్యూ అధికారులు డివిజనల్ జోనల్ అధికారులు స్పందించి మధిర రైల్వే



స్టేషన్లో నీటి కష్టాలను తొలగించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

మరి కొన్ని వివరాలతో పాటు అధికారుల వివరణతో రేపటి కథనం...3లో

## నాటుసారా అమ్మిన మహిళకు రూ.30 వేల జరిమానా



**రాయికల్, జూలై 14(ప్రజావాణి):** రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన దూలూరి నర్సు, భర్త మల్లయ్య పై కేసు నమోదు చేసి రాయికల్ మండల తహసీల్దార్ నాగార్జున ముందు ఒక సంవత్సర కాలానికి ఎక్సైజ్ అధికారులు బైండోవర్ చేశారు. ఆమె బైండోవర్ నిబంధనలు అతిక్రమిస్తూ మరల గుడుంబా అమ్మడంతో ఆమెపై మళ్ళీ కేసు నమోదు చేసి రాయికల్ తహసీల్దార్ ముందు హాజరుపరచారు. ఈ సందర్భంగా ఆమెకు రూ. 30 వేల రూపాయలు జరిమానా విధించగా, ఆమె మంగళవారం జరిమానా చెల్లించి, జరిమానా కట్టిన రశీదును జగిత్యాల ఎక్సైజ్ సీఐ కి అందించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్ మాట్లాడుతూ, జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చేయడం,కలిగి ఉండటం, అమ్మడం,రవాణా చేయడం మరియు నాటుసారా తయారీకి ముడిసరుకు అయిన బెల్లం,పట్టిక కలిగి ఉన్నట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై స్వప్న, హెడ్ కానిస్టేబుల్ బండి నారాయణ, కానిస్టేబుళ్లు మహేందర్, సంయుక్త పాల్గొన్నారు.

# కలలో స్వామివారి సాక్షాత్కారం- శ్రీనివాస మంగాపురంలో సాక్షాత్కార వైభవోత్సవాలు ఎందుకు నిర్వహిస్తారో తెలుసా?

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అతి ప్రాచీన ఉత్సవమైన సాక్షాత్కార వైభవోత్సవాలు జులై 17 నుంచి జూలై 19 వరకు వైభవంగా జరగనున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి విశేష పూజలు, స్నపన తిరుమంజనం, వివిధ వాహన సేవలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అసలు సాక్షాత్కార వైభవోత్సవాలు అంటే ఏంటి, ఈ ఉత్సవాల విశిష్టత ఏంటి అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.



### సాక్షాత్కార వైభవోత్సవాలు అంటే ఏమిటి?

పూర్వం ఒక అర్చకుడి కలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారు సాక్షాత్కరించి, ఆలయ పరిసరాలను శుభ్రం చేసి పూజలు నిర్వహించాల్సిందిగా ఆదేశించినట్లు స్థల పురాణం చెబుతుంది. స్వామివారు సాక్షాత్కరించిన ఆ పవిత్రమైన రోజును పురస్కరించుకుని ఏటా ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

### సాక్షాత్కార వైభవోత్సవాలు ఎప్పుడు?

జూలై 17, శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే సాక్షాత్కార వైభవోత్సవాలు జూలై 19, ఆదివారంతో ముగియనున్నాయి. ఈ సందర్భంగా స్వామివారికి ఏ రోజు ఎలాంటి సేవలు, ఉత్సవాలు జరగనున్నాయి చూద్దాం.
కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంతో తొలి రోజు కార్యక్రమాలు ప్రారంభంశ్రీనివాస మంగాపురంలో మూడు రోజుల పాటు జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవాలలో భాగంగా జులై 14, మంగళవారం వేకువజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం జరుగుతుంది. తిరిగి మధ్యాహ్నం 12.30 నుంచి భక్తులను యధావిధిగా దర్శనానికి అనుమతిస్తారు.జూలై 20వ తేదీ ఉదయం తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర జరుగుతుంది. ఉదయం 7 నుంచి 11 గంటల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య పార్వేట ఉత్సవం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆస్థానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస మంగాపురం క్షేత్రం గురించి కొన్ని ముఖ్య విషయాలు ప్రస్తావించుకుందాం.

### బుగ్గన చుక్కతో నిత్యపెళ్లికొడుకుగా

సహజంగానే శ్రీ వేంకటేశ్వరస్వామి మహా సౌందర్యవంతుడు. మనోహరమైన ఆయన మూలమూర్తిని చూడగానే మనసు పులకించి పోతుంటుంది. శ్రీనివాసుడు అలంకారప్రియుడు కావడం వల్ల, వివిధ రకాల పూలమాలికలతోను అనేక రకాల ఆభరణాలతోను కనువిందు చేస్తుంటాడు. ఇక పూలమాలికలు ఆభరణాలతో పాటు బుగ్గన చుక్క గల వేంకటేశ్వరుడు ఒక్క శ్రీనివాస మంగాపురంలోనే దర్శనమిస్తూ ఉంటాడు.

### పురాణ ప్రాశస్త్యం

చారిత్రక నేపథ్యం గల శ్రీనివాస మంగాపురం క్షేత్రం తిరుపతి సమీపంలో విలసిల్లుతోంది. కొత్త పెళ్లి కొడుకుగా ఆ వైకుంఠనాథుడిని దర్శించి తరించి పోయే మహద్భాగ్యం భక్తులకు ఒక్క ఈ క్షేత్రంలోనే కలుగుతుంది. ఇక కొత్త పెళ్లి కూతురైన అమ్మవారు ఆయన వక్షస్థలంలోనే కొలువై మురిసిపోతుంటుంది. అమ్మవారికి చీరసారెలు పెట్టి, ఇక్కడి నుంచే పుట్టింటి వారు తిరుమలకు సాగనంపినట్టు తెలుస్తోంది. అందుకే ఈ క్షేత్ర సందర్శనకు వచ్చిన వారు ఇక్కడి పవిత్రమైన నేలను కళ్లకు అద్దుకుని పులకించిపోతారు.

### సుందరమూర్తి

వేంకటేశ్వరస్వామి ఎంతటి అందగాడు అనే విషయం శ్రీనివాసమంగాపురంలో మూలమూర్తిని చూస్తే తెలుస్తుంది. ప్రశాంతమైన వాతావరణంలో అలరారుతోన్న ఈ క్షేత్రంలో గర్భాలయం నిండుగా నిలువెత్తు రూపంలో కనిపించే ఈ స్వామివారిని దర్శించడం మరపురాని అనుభూతి. ఆలయ ప్రాంగణంలో విశాలమైన పుష్కరిణి, స్వామివారిని ఊరేగించే రథం కనిపిస్తుంటాయి. ఇక ఎత్తయిన రాజగోపురం, పొడవైన ప్రాకారాలు, ప్రాకార మంటపాలు ఆలయ వైభవాన్ని ఉంటాయి.

### స్థలపురాణం

ఆలయ నిర్మాణం స్వామి వారి పట్ల ఆనాటి రాజులకు గల భక్తి శ్రద్ధలకు నిదర్శనంగా కనిపిస్తూ ఉంటుంది. స్వామివారు అమ్మవారిని వివాహం చేసుకుని తిరుమల కొండకు వెళుతూ ఇక్కడ కొంతకాలం పాటు విడిది చేసినట్టుగా స్థలపురాణం చెబుతోంది. ఆ సమయంలో ఇంద్రాది దేవతలు మహర్షులు ఈ క్షేత్రానికి వచ్చి శ్రీనివాసుని సేవించుకునేవారంట! ఆ తరువాత శ్రీవారు అమ్మవారిని వెంటబెట్టుకుని తిరుమల కొండపైకి చేరుకున్నాడు.

### నూతన దంపతులు దర్శించాల్సిన క్షేత్రం

శ్రీనివాసుడు, పద్మావతి దేవి నూతన దంపతులుగా విడిది చేసినందున ఆనాటి నుంచి ఈనాటి వరకూ నూతన దంపతులు ముందుగా ఈ క్షేత్రానికి వచ్చి ఇక్కడి వేంకటేశ్వరుడిని అలమేలుమంగమ్మను దర్శించి వారి ఆశీర్వాదాన్ని పొందుతుంటారు. ఆ తరువాతనే తిరుమల కొండపైకి చేరుకుంటూ ఉంటారు. ఈ విధంగా చేయడం వలన సంతాన సౌభాగ్యాలతో, సుఖ సంతోషాలతో వైవాహిక జీవితం సాగిపోతుందని భక్తుల విశ్వాసం.మనం కూడా శ్రీనివాస మంగాపురంలో జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవాలను తిలకించడానికి తరలి వెళ్దాం. శ్రీనివాసుని సకల శుభాలు పొందుదాం.

# శ్రీకృష్ణుడికి ఒక్క నమస్కారం ఎంత విలువైందో తెలుసా? - రోజూ చేశారంటే ఎంతో ఫలం అంటున్న పండితులు!

దేవుడికి, గురువులకు, పెద్దలకు నమస్కారం చేస్తుంటాం. మనలో ఉన్న అహంకారాన్ని తగ్గింపజేసి, పరమాత్మ భావాన్ని అంతటా దర్శించడమే నమస్కారంలో ఉన్న అంతరార్థం అని ఆధ్యాత్మిక ప్రవచనకర్త మాచిరాజు కిరణ్ కుమార్ తెలిపారు. మన సంప్రదాయంలో నమస్కారానికి ఉన్న ప్రాధాన్యత ఏంటి? అవి ఎన్ని రకాలు? రోజూ శ్రీకృష్ణుడికి నమస్కారం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.సంప్రదాయ గ్రంథాల ప్రకారం నమస్కారమునకు ఉన్న ప్రాధాన్యతను పరిశీలిస్తే, నమస్కారము అంటే 'నేను నీకంటే తక్కువ వాడిని, నేను నీకు దాసుడిని' అని అర్థం. మనలో ఉన్నటువంటి అహంకారాన్ని తగ్గింపచేసుకుని పరమాత్మ భావాన్ని అంతటా దర్శించడమే నమస్కారంలో ఉన్న అంతరార్థం. అందుకే ధర్మశాస్త్ర గ్రంథాలు ఏం చెబుతాయంటే, అనేక వేల అశ్వమేథ యాగాలు చేసిన తర్వాత అవభృథ స్నానం అని ఒక ప్రత్యేక స్నానమాచరిస్తారు. ఆ అవభృథ స్నానం అనేది కొన్ని కోట్ల జన్మల పాపాలన్నీ పటాపంచలు చేస్తుందట.

రోజూ శ్రీకృష్ణుడిని పూజిస్తే

అవభృథ స్నానం అనే ప్రత్యేక స్నానం ఎంతటి అద్భుత ఫలితాలను కలిగింపజేస్తుందో శ్రీకృష్ణ పరమాత్మకు ఒక్క నమస్కారం చేస్తే అది అంతటి అద్భుత ఫలితాలను కలిగింపజేస్తుందని ప్రామాణిక గ్రంథాలన్నీ తెలియజేస్తున్నాయి. అందుకే, రోజూ తప్పకుండా శ్రీకృష్ణ పరమాత్మకు ఒక్క నమస్కారం చేసుకుని మన కార్యక్రమాలను ప్రారంభించినట్లయితే అద్భుతమైన శుభ ఫలితాలను సిద్ధింపచేసుకోవచ్చంటున్నారు ఆధ్యాత్మికవేత్త మాచిరాజు. గురువులు, పెద్దలు, ఎవరు కనిపించినా సరే నమస్కరించడం ద్వారా విప్రయోజనాలు చేకూరతాయంటున్నారు.

నమస్కారం ఎన్ని రకాలంటే?

నమస్కారం అనేది 'కాయికం, వాచికం, మానసికం' అని మూడు రకాలుగా ఉంటుంది. కాయికం అంటే శరీరంతో చేసే నమస్కారం అని అర్థం. వాచకం అంటే మాటతో చేసే నమస్కారం. ఇక మానసికం అంటే మనసులో ఎదుటివారికి నమస్కారం చెప్పుకోవడం. వీటిల్లో ఏ నమస్కారమైన ఉత్తమ ప్రయోజనాలను కలిగింపజేస్తుందంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు.మన సంప్రదాయ గ్రంథాల్లో 'కాయికం' అనే నమస్కారాన్ని మళ్లీ నాలుగు రకాలుగా చెప్పారు. అవేంటంటే, ఏకాంగ నమస్కారం, త్రయాంగ నమస్కారం, పంచాంగ నమస్కారం, సాష్టాంగ నమస్కారం.



ఏకాంగ నమస్కారం అంటే ఏమిటంటే, ఎవరైనా పెద్దలు కానీ, గురువులు కానీ కనిపించినప్పుడు కేవలం శిరస్సు వంచి నమస్కారం చేయడం. ఇది కూడా ఉత్తమ ఫలితాలను కలిగింపజేస్తుందంటున్నారు.
త్రయాంగ నమస్కారం అంటే ఏమిటనగా, పెద్దలు, గురువులు కనిపించినప్పుడు శిరస్సు వంచి రెండు చేతులు శిరస్సు మీద ఉంచి చేసే నమస్కారం. అయితే, ఏకాంగ నమస్కారం, త్రయాంగ నమస్కారం కంటే పంచాంగ నమస్కారం, సాష్టాంగ నమస్కారం అద్భుతమైన శుభఫలితాలను కలిగింపజేస్తాయని చెబుతున్నారు.పంచాంగ నమస్కారం విషయానికొస్తే, శిరస్సు, రెండు చేతులు, రెండు భుజాలు మోకాళ్ల మీద ఉంచి మోకాళ్ల మీద చేసే నమస్కారంను 'పంచాంగ నమస్కారం' అనే పేరుతో పిలుస్తారు."పూజ" చేసేటప్పుడు నేల మీద కూర్చోకూడదంటారు ఎందుకు? - మరి ఎలా చేస్తే మంచి ఫలితాలు?సాష్టాంగ నమస్కారం అంటే ఏమిటంటే, రెండు చేతులు, రెండు భుజాలు, శిరస్సు, గడ్డం, రెండు చెవులు వీటన్నింటిని కూడా నేల మీద ఉంచి మోకరిల్లి చేసే నమస్కారాన్ని "సాష్టాంగ నమస్కారం" అంటారు. అన్ని నమస్కారాల కంటే ఇది చాలా శక్తివంతమైనది, గొప్పదిగా చెబుతారు.
శరీరంలో ఉన్నటువంటి ఎనిమిది అవయవాలతో చేసే నమస్కారం అని అర్థం. పెద్ద పెద్ద గురువులకు, దైవానికి సాష్టాంగ నమస్కారం చేస్తే ఫలితం అనేది చాలా అద్భుతంగా ఉంటుంది. అయితే, పురుషులు మాత్రమే సాష్టాంగ నమస్కారం చేయాలి. స్త్రీలు ఈ నమస్కారం చేయరాదు. మహిళలు పంచాంగ నమస్కారం మాత్రమే చేయాలి.
ఎటువంటి నమస్కారం చేయటానికి వీలుకానీ పక్షంలో అంజలి బంధం చూపించాలని చెబుతున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. దేవాలయానికి వెళ్లినప్పుడు అక్కడ భగవంతుడే గొప్పవాడు. అందుకే, దేవాలయంలో పెద్ద పెద్ద గురువులు, పీఠాధిపతులు దేవాలయంలో కనిపించినప్పటికీ అక్కడ వారికి సాష్టాంగ నమస్కారం చేయకూడదు.దేవాలయం దాటి బయటకు వచ్చాకే వారికి సాష్టాంగ నమస్కారం చేయాలి. అటువంటప్పుడు దైవస్వరూపమైనవారు, పీఠాధిపతులు, గురువులు, యతులు దేవాలయంలో కనిపించినప్పుడు వాళ్లకి అంజలి బంధం చూపించాలి.
అంజలి బంధం అంటే ఏమిటంటే, అరచేతులను పూర్తిగా మూసి ఉంచకుండా కొద్దిగా ఓపెన్ చేసి ఉంటే దాన్ని అంజలి బంధం అంటారు. అలా అంజలి బంధంతో గురువులకు నమస్కార భావన చూపించినట్లయితే నీ పట్ల నేను దాసుడిగా ఉన్నాననే అర్థం వస్తుంది.
అలాగే, ఎప్పుడైనా సరే గురువుల పాద పద్మాలకు నమస్కరించేటప్పుడు లేదా పెద్ద పెద్ద వారి పాద పద్మాలకు నమస్కరించేటప్పుడు మన కుడి చేయి వారి కుడి పాదం మీద, ఎడమ చేయి ఎడమ పాదం మీద ఉండాలి. అలా ఉంచేటప్పుడు కూడా కుడి చేయి పైన ఉండాలి. ఎడమ చేయి కింద ఉండాలి. ఆవిధంగా చేతులను ఉంచి నమస్కారం చేసినట్లయితే దాని వల్ల గురువుల సంపూర్ణమైన అనుగ్రహం కలుగుతుంది. గురు బలాన్ని పెంపొందింపచేసుకోవచ్చంటున్నారు . ఇలా మీరూ నమస్కారంలో ఉన్న ప్రత్యేక విధివిధానాలు పాటిస్తూ నమస్కార భావనతో మెలగండి. అంతటా ఉన్నటువంటి భగవంతుడి అనుగ్రహానికి సులభంగా పాత్రులు అవ్వండి అని చెబుతున్నారు ఆధ్యాత్మిక ప్రవచనకర్త మాచిరాజు కిరణ్ కుమార్.
ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు

# బద్ధకాన్ని తగ్గించుకోవాలంటున్నారా?

ఉదయం అలారం మోగినప్పుడు నిద్రలేవకుండా 'ఇంకొక్క 5 నిమిషాలు' అని స్నూజ్ నొక్కడం లేదా పరీక్షలు దగ్గరపడుతున్న 'రేపు చదవచ్చులే' అని పుస్తకాన్ని పక్కన పెట్టడం లాంటివి మనలో చాలామంది చేస్తుంటారు. ఈ వాయిదా వేసే అలవాటు వల్ల సమయం వృథా అవ్వడమే కాకుండా, చివరకు మానసిక ఒత్తిడి పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇవన్నీ బద్ధకం లక్షణాలే అని చెబుతున్నారు. దీన్ని తగ్గించుకోకపోతే మనం వ్యక్తిగత జీవితం, పర్సనల్ లైఫ్ రెండూ కూడా ఇబ్బందుల్లో పడతాయని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో బద్ధకం తగ్గించుకోవడానికి ఏం చేయాలనో ఇప్పుడు తెలుసుకుందాం!



5 సెకన్ల రూల్ : ఒక పని చేయడానికి ఇంట్రెస్ట్ లేనప్పుడు, వాయిదా వేయాలని అనిపిస్తుంది. ఇలాంటప్పుడు 5 సెకన్ల రూల్ ఫాలో అవ్వామంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా మనసులో 5 అంకెలు లెక్కపెట్టమని చెబుతున్నారు. దీనివల్ల పనిచేయాలనే ఆసక్తి వస్తుందని వివరిస్తున్నారు.
కొద్దికొద్దిగా పనులు చేయడం : ఈ పద్ధతిని కైజెన్ అంటారు. ఇది జపనీస్ జీవన విధానం. ఎలాగంటే, మీకు ఏదైనా పని చేయడం చాలా బద్ధకంగా ఉంటే.. ఆ పనిని ప్రతిరోజూ కచ్చితంగా ఒకే సమయానికి కేవలం ఒక్క నిమిషం పాటు మాత్రమే చేయాలట. 'ఒక్క నిమిషమే కదా' అని మన మెదడు చాలా సులభంగా ఒప్పుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. తద్వారా బద్ధకాన్ని తగ్గించుకోవచ్చంటున్నారు.
తెల్ల జుట్టుతో ఇబ్బంది పడుతున్నారా? - ఈ "ఇన్స్టంట్ హెయిర్ కేర్"తో సమస్య సాల్వ్?!
2 నిమిషాల రూల్ : ఏదైనా ఒక పని 2 నిమిషాల కంటే తక్కువ సేపులో పూర్తి అయితే ఆ పనిని వెంటనే చేయమంటున్నారు నిపుణులు. అటువంటి పనిని వాయిదా వేయవద్దట. దీనివల్ల బద్ధకం తగ్గుతుందని తెలియజేస్తున్నారు.10 నిమిషాల టైమర్ : మీకు ఇష్టం లేని పని చేయాల్సి వచ్చినప్పుడు మీ మనసులో ఈ పనిని కేవలం 10 నిమిషాలు మాత్రమే చేస్తాను అని అనుకొని మొదలు పెట్టమని నిపుణులు సూచిస్తున్నారు. తర్వాత ఆటోమేటిక్?గా పని కంటిన్యూ అవుతుందని తెలియజేస్తున్నారు.ఇలా కూడా బద్ధకం తగ్గించుకోవచ్చుట :స్ట్రెచింగ్స్ : రోజులో అప్పుడప్పుడు స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, తద్వారా బద్ధకం తగ్గుతుందంటున్నారు.నిద్రలేచిన వెంటనే : ఉదయం నిద్రలేచిన వెంటనే పడకగదిని సర్దుకోమంటున్నారు నిపుణులు. దుప్పట్లు మడతపెట్టడం లాంటివి చేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల బద్ధకం అదుపులోకి వస్తుందని సలహా ఇస్తున్నారు.
గదిని క్లీన్ చేసుకోవడం : మీ గదిని నిత్యం క్లీన్?గా ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. కేవలం మూడు నుంచి ఐదు నిమిషాల్లో గదిని క్లీన్ చేయాలని మీకు మీరే టార్గెట్ పెట్టుకోమని చెబుతున్నారు. దీనివల్ల బద్ధకం తగ్గుతుందని పేర్కొంటున్నారు.గడువు పెట్టుకోవడం : ప్రతి పనికి ఒక డెడ్?లైన్ పెట్టుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఆఫీస్ వర్క్ లేదా ఇంటి పని ఫలానా టైం లోపల పూర్తి చేయాలని అనుకోవాలని సూచిస్తున్నారు. దీనివల్ల నిర్దేశించిన గడువులోపే పనిని పూర్తి చేయడం అలవాటు అవుతుందని, ఫలితంగా బద్ధకం ఎగిరిపోతుందని చెబుతున్నారు.గ్లాసు నీరు : ఉదయం నిద్రలేవగానే ఒక గ్లాసు నీరు తాగడం ఆరోగ్యానికి మంచిదని అందరికి తెలిసిందే. దీనివల్ల బద్ధకం కూడా తగ్గుతుందని

# టీనేజర్ల ఆలోచనలను పేరెంట్స్ - తల్లిదండ్రుల ప్రేమను పిల్లలు అర్థం చేసుకుంటే అన్నీ హ్యాపీడేసే!



టీనేజీలో ఉన్న పిల్లలు .. రెక్కలు తొడుకున్న పక్షుల్లా, రంగు రంగుల సీతాకోక చిలుకల్లా స్వేచ్ఛగా తమ లోకంలో విహరించాలనుకుంటున్నారు. దీంతో నిన్నటి వరకూ తమ చాటున పెరిగిన వాళ్ల వ్యవహారశైలి తల్లిదండ్రులకు ఓ పట్టాన మింగుడుపడదు. అలాగని తప్పంతా ఒకరిదే అనుకోవద్దంటున్నారు నిపుణులు. మరి, ఈ సమస్యకు పరిష్కారం తెలియాలంటే ఇరువర్గాలూ అర్థం చేసుకోవాల్సిన కొన్ని విషయాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి,అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పేరెంట్స్ గమనించండి :వాదించకండి : పిల్లల్ని దారికి తెచ్చుకోవడానికి మొండితనం వద్దంటున్నారు నిపుణులు. వాదనలకు అసలే దిగొద్దట. వాళ్లేం చెబుతున్నారో వినడానికి మీరు సిద్ధంగా ఉండాలని చెబుతున్నారు. ఏదైనా విషయాన్ని ముక్కు సూటిగా కుదరదంటే కుదరదని చెప్పవద్దని సూచిస్తున్నారు. ఒకవేళ మీకు ఇష్టం లేకపోతే కొన్నాళ్లు వాయిదా వేయామని చెప్పాలట. అవసరమైతే కొన్ని షరతులతో ఒప్పుకోమని సలహా ఇస్తున్నారు. ఒప్పుకొంటే అందుకు వారిపై ఉన్న ప్రేమే కారణమని వారికి అర్థమయ్యే విధంగా వ్యవహరించాలట.
బలవంతంగా వద్దు : పిల్లలతో ఏదైనా పనిని బలవంతంగా చేయించాలనుకునే కొద్దీ మరింతగా ప్రతిఘటిస్తారట. అలాగని వదిలేయమని కాదు. నెమ్మదిగా నచ్చజెప్పామంటున్నారు నిపుణులు. ఎందుకు ఇష్టపడటం లేదో తెలుసుకోమని చెబుతున్నారు. ఆ పనిలో అలవాటు పడే వరకూ మీరు తోడుగా ఉండమని సలహా ఇస్తున్నారు. ఎక్కడైనా తగ్గాల్సి వస్తే మీరే ముందుకు రావాలని పేర్కొంటున్నారు. అలాగైనా మీకు వారిపై ఉన్న ప్రేమని అర్థం చేసుకుంటారట.
వయస్సు పెరిగే కొద్దీ వేధించే చర్మ సమస్యలు - ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చుట!
ప్రత్యామ్నాయాలు ఇవ్వండి : ఎదిగే పిల్లలు, అభిప్రాయాలు, తెలుసుకోవాలంటున్నారు నిపుణులు. అలా కాకుండా ప్రతి పనిలోనూ ఇలా చేయి, అలా చేయి అని చెబుతుంటే అయిష్టత పెంచుకుంటారని హెచ్చరిస్తున్నారు. ఆ పనులు చేయకుండా ఉండేందుకు ప్రయత్నించడం లేదా వాళ్లకి నచ్చినట్లు చేయడం లాంటివి చేస్తారని తెలియజేస్తున్నారు. అందుకే, ప్రతి పనికీ కొన్ని ప్రత్యామ్నాయాలు ఇస్తే సరిపోతుందని సూచిస్తున్నారు. వారికి ఆప్షన్ ఇచ్చినట్లూ ఉంటుందని సలహా ఇస్తున్నారు. దీంతో మీరు కోరుకున్నదీ జరుగుతుందట.అజమాయిషీ వద్దు : అజమాయిషీ చేయడం వల్ల తమ ఆలోచనలకి, ఇష్టాయిష్టాలకు మీరు అడ్డుపడుతున్నారని పిల్లలు భ్రమపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అలా కాకుండా, ఓ ఫ్రెండ్?గా వారితో గడపాలని సూచిస్తున్నారు. అప్పుడే, మనసు విప్పి మాట్లాడతారని తెలియజేస్తున్నారు. ఏదైనా వారికి అదే పనిగా ఉపన్యాసంలా కాకుండా సలహాలు, సూచనలు ఇస్తున్నట్లే ఏ విషయమైనా చెప్పాలని సలహా ఇస్తున్నారు. ఇంట్లో పనులు లేదా ఉద్యోగం రీత్యా మీరు టైం లేకున్నా.. రోజులో కొంత సమయం వాళ్లకు కేటాయించామంటున్నారు. ఇది మీ మధ్య బంధాన్ని బలపరుస్తుందని వివరిస్తున్నారు.
పిల్లలూ ఆలోచించండి :ఆ ఉద్దేశం తెలుసుకోండి : పేరెంట్స్ అనుభవంతో చెబుతారు. సలహాలు ఇవ్వడం, ఆంక్షలు పెట్టడం వెనుక ఉద్దేశం మీ సంక్షేమమే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, వాళ్లేం చెబుతున్నారో ఓ సారి వినాలంటున్నారు. వారి బాధ, ఆందోళనల్ని అర్థం చేసుకోమని పేర్కొంటున్నారు. ఆ తర్వాత వాళ్లకు ఏం చెప్పాలి? ఎలాంటి భరోసా ఇవ్వాలనేది మీకే తెలుస్తుందని వివరిస్తున్నారు.ఉక్రోషం వద్దు : అనుకున్నది సాధించాలనే పంతం ఉండటం మంచిదే. కానీ, ఈ ఉక్రోషం కాస్తా కోపంగా మారితే.. మాటలే తూటాలవుతాయంటున్నారు నిపుణులు. ఆ ఒత్తిడిలో ఎదుటివారు నొచ్చుకునేలా దూసుకెళ్తాయని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎదిరించడం, వాదించడం వల్ల సమస్య మరింత పెద్దది అవుతుందని పేర్కొంటున్నారు. మీరు చెప్పాలనుకున్న విషయం ఏదైనా శాంతంగా చెప్పామని సూచిస్తున్నారు. మీరు కోరింది ఏదైనా ఇప్పడే కావాలని తెలియజేస్తున్నారు. ఈ రోజే చేయాలని అనొద్దట. వారికి ఆలోచించుకునే అవకాశం ఇవ్వలని చెబుతున్నారు. మీరు టైం తీసుకోమంటున్నారు. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పితే.. కచ్చితంగా మిమ్మల్ని అర్థం చేసుకుంటారట.స్పష్టంగా చెప్పండి : మీ మనసులో వంద కోరికలు, ఆలోచనలు ఉండొచ్చు. వాటిని లోపలే ఉంచుకుని బయటికి మాత్రం వేరే విషయాలపై గొడవపడటం వల్ల ఉపయోగం ఉండదంటున్నారు నిపుణులు. మీరేం అనుకుంటున్నారో వారితో ధైర్యంగా చెప్పామని చెబుతున్నారు. అంతేకాదు, ఆ పని చేయడం వల్ల మీ హద్దుల్ని మరిచిపోననే విషయంలో వారికి భరోసా ఇవ్వమంటున్నారు. అప్పుడు వాళ్లూ మిమ్మల్ని నమ్ముతారని వివరిస్తున్నారు.రాజీ పడాల్సిందే : పేరెంట్స్, టీనేజర్లు ఇద్దరూ కొన్నిసార్లు రాజీ పడాలంటున్నారు నిపుణులు. ఎలాగంటే, ఫ్రెండ్స్?తో ఎక్కువ సమయం గడపాలనుకుంటే.. పేరెంట్స్ పెట్టిన సమయ పరిమితిని అంగీంచాలని సలహా ఇస్తున్నారు. ఎలాంటి బంధంలోనైనా సర్దుకుపోయినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొంటున్నారు. సలహా తీసుకోండి : ప్రతి సమస్యనూ మేమే పరిష్కరించుకోగలమని అనుకోవద్దంటున్నారు నిపుణులు. కొన్నింటికి అనుభవం అవసరమని చెబుతున్నారు. అందుకే, కష్టాన్ని, ఇబ్బందుల్ని మనసులో పెట్టుకోవద్దని తెలియజేస్తున్నారు. అమ్మానాన్నలతో మనసు విప్పి మాట్లాడటం, సలహా తీసుకోవడం మంచిదట.టీనేజీ పిల్లలు స్వతంత్రంగా ఉండాలనుకోవడం, ఫ్రెండ్స్?తో గడపాలనుకోవడం సర్వసాధారణం. ఆ మార్పుని పేరెంట్స్? గుర్తించడమే కాదు, అంగీకరించాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీ పిల్లలు చేసే పనులు మీకు నచ్చకపోవచ్చుట. కానీ, అవి హానికరం కానంత వరకూ చూసి చూడనట్లు వదిలేయడమే మేలని చెబుతున్నారు. అదే సమయంలో పొరపాటు జరిగినా సరే, పిల్లలు వచ్చి చెప్పుకొనే కమ్యూనికేషన్ మీ మధ్య ఉండాలని సూచిస్తున్నారు. అలాగే, పిల్లలు కూడా ఓ విషయాన్ని అర్థం చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ వయసులో ఉత్సాహం, ఉద్రేకం అన్నీ ఎక్కువగానే ఉంటాయట. మీరు చేసే పని ఏదైనా సరే.. మీ కల్చర్, విలువలు, కుటుంబ పరిస్థితులకి సరిపడుతుందా? మీ ఫ్యామిలీ అంగీకరిస్తుందా అన్నది ఆలోచించుకోవాలని పేర్కొంటున్నారు. అలా కాకుండా ఇతరుల్లా మీరు ఉండాలనుకోవడం, పీర్ ప్రెజర్?లో పడి ఎదుటి వారిలా మీరూ ఉండాలని ప్రయత్నించడం మంచిది కాదని తెలియజేస్తున్నారు. ఏ సమస్య ఉన్న పేరెంట్స్?తో చెబితే సరిపోతుందని సూచిస్తున్నారు. వాళ్లు అర్థం చేసుకోవడం లేదనిపిస్తే అవసరాన్ని బట్టి మానసిక నిపుణుల సాయం తీసుకోవడం మంచిదట.

# వన్డేలను 40 ఓవర్లకు కుదిస్తే ఒప్పుకునేది లేదు

## ఇండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్

టి20 ల హవా, రకరకాల ఫ్రాంచైజీ లీగుల ఎఫెక్ట్ వల్ల వన్డే క్రికెట్ ప్రెజెంట్ తీవ్ర సంక్షోభాన్ని ఫేస్ చేస్తోంది. రీసెంట్ గా ఎడిన్‌బర్గ్‌లో జరిగిన ఐసీసీ యాన్యువల్ కాన్ఫరెన్స్ లో వన్డే మ్యాచులను 50 ఓవర్ల నుంచి 40 ఓవర్లకు కుదించేలా మేజర్ డిస్కషన్స్ జరిగాయి. ఈ హాట్ టాపిక్ పై మంగళవారం ఇంగ్లాండ్‌తో జరగబోయే ఫస్ట్ వన్డే మ్యాచ్ కు ముందు జరిగిన ప్రెస్ మీట్ లో ఇండియా వన్డే, టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చాలా స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యాడు. వన్డేలను 40 ఓవర్లకు మార్చాలనే ఐడియాను గిల్ కంప్లీట్ గా రిజెక్ట్ చేశాడు. వన్డే ఫార్మాట్ ను మళ్లీ ఇంట్రెస్టింగ్ గా మార్చడానికి బైలాటరల్ సిరీస్ ల కంటే పాత రోజుల్లో లాగా ట్రయాంగులర్ లేదా క్వాడ్రాంగులర్ సిరీస్ లను మళ్లీ స్టార్ట్ చేయాలని గిల్ ఒక క్రేజీ ఐడియాను ఐసీసీ ముందుకు తెచ్చాడు. "వన్డేలను 40 ఓవర్లకు తగ్గించాల్సిన అవసరం అస్సలు లేదు. మేము చిన్నప్పుడు ఆస్ట్రేలియా, ఇండియా, శ్రీలంక జట్ల మధ్య జరిగే ట్రయాంగులర్ సిరీస్ లను విపరీతంగా ఎంజాయ్ చేసేవాళ్ళం. రెండు వేర్వేరు బలమైన జట్లతో డిఫరెంట్ వెన్యూస్ లో తలపడటం వల్ల చూసే ఆడియన్స్ కు, ఆడే ప్లేయర్లకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ దొరుకుతుంది" అని 26 ఏళ్ల గిల్ అభిప్రాయపడ్డాడు. తన చిన్నతనం అంతా 50 ఓవర్ల క్రికెట్ తోనే సాగిందని, వరల్డ్ కప్ అనగానే ప్రతీ ఒక్కరికీ గుర్తొచ్చేది 50 ఓవర్ల మెగా ఈవెంట్ మాత్రమేనని చెప్పాడు. క్రికెట్ లో ప్రతీ ఒక్కరూ గెలవాలని కలలు కనే మోస్ట్ ప్రెస్టీజియస్ ట్రోఫీ 50 ఓవర్ల వరల్డ్ కప్పేనని గిల్ ఎమోషనల్ గా గుర్తుచేసుకున్నాడు. ఈ వన్డేల భవిష్యత్తు ముచ్చట్లలోనే 2027 లో సౌతాఫ్రికా



వేదికగా జరగబోయే వన్డే వరల్డ్ కప్ ప్లాన్స్ పై గిల్ ఓపెన్ అయ్యాడు. "సౌతాఫ్రికాలో ఉండే వికెట్లు ప్రెజెంట్ ఇంగ్లాండ్ లో మేము ఆడే వికెట్లకు చాలా సిమిలర్ గా ఉంటాయి. కాబట్టి మాకు ఏ కాంబినేషన్ బెస్ట్ గా సెట్ అవుతుందో టెస్ట్ చేయడానికి ఈ ఇంగ్లాండ్ సిరీస్ ఒక పర్ఫెక్ట్ ల్యాండ్‌మార్క్ లాంటిది. వరల్డ్ కప్ ప్రిపరేషన్ లో ఈ మ్యాచ్ లు చాలా కీ రోల్ ప్లే చేస్తాయి" అని కెప్టెన్ చెప్పాడు. ఈ త్రీ-మ్యాచ్ సిరీస్ ద్వారా తన లీడర్‌షిప్ ఎక్స్‌పీరియన్స్ ను మరింత బిల్డ్ చేసుకోవాలని చూస్తున్నట్లు, ప్రతీ మ్యాచ్ నుంచి నేర్చుకునే విషయాలు వరల్డ్ కప్ లో ఎంతో క్రూషియల్ అవుతాయని గిల్ క్లారిటీ ఇచ్చాడు. టీమ్ లో మాటిమాటికీ ప్లేయర్లను మార్చడం వల్ల అన్‌సెటిల్డ్ ఎలెవన్ అనే ఫీలింగ్ రావడం లేదని, యంగ్ ప్లేయర్లకు ప్రెజర్ సిట్యుయేషన్స్ లో ఛాన్సులు ఇస్తేనే వాళ్లు వరల్డ్ కప్ కల్లా పక్కాగా సెట్ అవుతారని గిల్ అన్నాడు. "మేము కొంత అన్‌లక్కీ అని చెప్పాలి. సిరీస్ స్టార్ట్ అవ్వకముందే నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా లాంటి కీ ప్లేయర్లు గాయాల బారిన పడ్డారు. వాళ్లకు ఎక్కువ మ్యాచులు ఆడించి సెటిల్ చేద్దాం అనుకున్నా కుదరలేదు. అందువల్లే డిఫరెంట్ కాంబినేషన్స్ ట్రై చేయాల్సి వచ్చింది తప్ప టీమ్ లో ఎలాంటి ఇన్-స్టెబిలిటీ లేదు" అని గిల్ పక్కాగా చెప్పాడు. వరల్డ్ కప్ లో 11 మ్యాచులు ఆడాల్సి ఉంటుందని, కాబట్టి ఇంగ్లాండ్, న్యూజిలాండ్ లాంటి బిగ్ సిరీస్ లలో యంగ్ ప్లేయర్లు ఒత్తిడిని తట్టుకుని బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వడం మోస్ట్ ఇంపార్టెంట్ అని కెప్టెన్ గిల్ స్పష్టం చేశాడు.



# మళ్లీ గంభీర్ X కోహ్లీ డిష్యూం డిష్యూం...

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మధ్య మళ్లీ విభేదాలు తలెత్తాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ప్రారంభానికి ముందు ఈ ఇద్దరు మాట్లాడుకోవడం లేదనే వార్తలు అభిమానులను ఆందోళనకు గురి చేస్తున్నాయి.బర్మింగ్‌హామ్ వేదికగా జరిగే తొలి వన్డేలో ఆతిథ్య ఇంగ్లండ్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ కోసం భారత ఆటగాళ్లు బాగా సన్నదమయ్యారు. నెట్స్‌లో గంటల తరబడి చెమటోడ్చారు. అయితే ప్రాక్టీస్ సెషన్స్‌లో కోహ్లీ, గంభీర్ ఒక్కసారి కూడా మాట్లాడుకోలేదనే పోస్టులు సోషల్ మీడియా వేదికగా హల్‌చల్ చేస్తున్నాయి.విరాట్ కోహ్లీ నెట్ ప్రాక్టీస్ సెషన్‌ను ప్రత్యేకంగా గమనించిన గంభీర్.. అతనితో నేరుగా మాట్లాడకుండా బ్యాటింగ్ కోచ్ సితాన్ష్ కోటక్‌కు చెప్పి మరీ మాట్లాడించడం ప్రశ్నార్థకంగా మారింది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియోలో అనవసర షాట్స్ ఆడబోయిన కోహ్లీ పలుమార్లు క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ప్రాక్టీస్ సెషన్ ముగిసిన తర్వాత కోహ్లీతో గంభీర్ నేరుగా మాట్లాడకుండా బ్యాటింగ్ కోచ్‌తో మాట్లాడించడం ఈ విభేదాల వార్తలకు బలం చేకూరుస్తోంది.ప్రాక్టీస్ సెషన్స్ సందర్భంగా గంభీర్ తరుచూ శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్‌లతో మాట్లాడినట్లు తెలుస్తోంది. నేరుగా కోహ్లీతో గంభీర్ మాట్లాడిన సందర్భం ఒక్కటి కూడా లేదని ఓ జాతీయ మీడియా పేర్కొంది. ఫైనల్ ప్రాక్టీస్ సెషన్‌లో జట్టులోని ఇతర ఆటగాళ్లందరితో మాట్లాడిన గంభీర్.. కోహ్లీతో మాత్రం మాట్లాడకపోవడం చర్చనీయాంశమైంది. కోహ్లీ కూడా గంభీర్‌తో మాట్లాడే ప్రయత్నం చేయలేదు. దాంతో జట్టులో వాతావరణం అంతా సవ్యంగానే ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఐపీఎల్ సందర్భంగా పలుమార్లు ఈ ఇద్దరూ గొడవపడ్డారు. కానీ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రొఫెషనల్ ప్లేయర్లలా కలిసి మెలిసి పనిచేశారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ.. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు ఈ ఇద్దరూ మాట్లాడుకోవడం లేదనే వార్తలు అభిమానులను గందరగోళానికి గురి చేస్తున్నాయి. ఇప్పటికే టీ20ల్లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా.. కనీసం వన్డేల్లోనైనా గెలవాలని భావిస్తుంది. ఈ క్రమంలో కోహ్లీ, గంభీర్ మధ్య విభేదాలు మ్యాచ్‌ల ఫలితాలపై ఏ మేర ప్రభావం చూపుతాయోననే ఆందోళన అభిమానుల్లో నెలకొంది.

# కెప్టెన్సీలో ధోని రికార్డును సమం చేసిన శ్రేయస్ అయ్యర్

టి20 ప్రపంచకప్ 2026 నెగ్గిన తర్వాత నుంచి భారత జట్టుకు దరిద్రం పట్టుకున్నట్లు ఉంది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో జరిగిన టి20 సిరీస్‌ల్లో భారత జట్టు ఘోర పరభవాన్ని మూటగట్టుకుంది. మొత్తం 7 మ్యాచ్‌లు జరిగితే.. ఆరింటిలో ఓడింది. మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. ఈ రెండు పర్యటనల్లో భారత జట్టు ఏ మాత్రం ఫైటింగ్ చేయలేకపోయింది. చివరికి ఐర్లాండ్ చేతిలో కూడా ఘోరంగా ఓడింది. తొలిసారి ఐర్లాండ్ చేతిలో సిరీస్‌ను కోల్పోయింది. టి20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత భారత జట్టులో మార్పులు జరిగాయి. సూర్యకుమార్ యాదవ్‌పై వేటు పడింది. ఫలితంగా శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పారు. ఈ క్రమంలో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా ధోని రికార్డును సమం చేశాడు. భారత కెప్టెన్‌గా ఒక్క మ్యాచ్ గెలవని శ్రేయస్ అయ్యర్.. ధోని రికార్డును సమం చేయడం ఏంటంటూ మీరు ఆశ్చర్యపోవచ్చు. అయితే అది నిజం. శ్రేయస్



అయ్యర్ కెప్టెన్సీలో భారత జట్టు 7 టి20లను ఆడింది. ఇందులో ఒక మ్యాచ్ రద్దు కాగా.. మిగిలిన 6 మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి. అయితే ఈ 7 మ్యాచ్‌ల్లోనూ టాస్ శ్రేయస్ అయ్యరే గెలిచాడు.వరుసగా 7 టాస్‌లు గెలిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. గతంలో భారత జట్టు వరుసగా టాస్‌లను ఓడిపోయింది. గతేడాది జరిగిన ఆసియా కప్‌లో అయితే సూర్యకుమార్ యాదవ్ టాస్ గెలవడం కోసం లెఫ్టాండ్ తో కూడా స్పిన్ చేశాడు. కానీ, ఓడాడు. అయితే శ్రేయస్ అయ్యర్ మాత్రం కెప్టెన్‌గా 7 టాస్‌ల్లోనూ గెలిచాడు.గతంలో మహేంద్ర సింగ్ ధోని వరుసగా 7 సార్లు టాస్ నెగ్గాడు. ఆ తర్వాత మరో భారత కెప్టెన్ ఇలా చేయలేకపోయాడు. తాజాగా శ్రేయస్ అయ్యర్ ఈ ఘనతను అందుకున్నాడు. అయితే భారత కెప్టెన్‌గా ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్‌లో కూడా విజయం సాధించలేకపోయాడు.టి20 సిరీస్‌లో ఘోర ఓటమి తర్వాత భారత జట్టు వన్డే సిరీస్‌కు సిద్ధమైంది. మంగళవారం నుంచి ఆరంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఇంగ్లండ్‌ను ఎదుర్కోనుంది. అయితే ఈ సిరీస్ కోసం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ ప్రీత్ బుమ్రా, శుబ్‌మన్ గిల్‌లు భారత జట్టులోకి రానున్నారు. వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్ కోసం ఈ సిరీస్‌తో సన్నాహకాలు ఆరంభం కానున్నాయి. రోహిత్ శర్మ, కోహ్లీలు ఎంట్రీ ఇవ్వడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొని ఉంది. ఈ మూడు వన్డేల్లో భారత్ గెలుస్తుందో.. లేదంటే టి20 సిరీస్ ప్రదర్శననే కొనసాగిస్తుందో చూడాలి.

# యువ ఫుట్‌బాల్ మ్యాచ్‌ల్లో భారత క్లబ్‌లు అద్భుత ప్రదర్శన

### • పంజాబ్ ఎఫ్‌సీకి 5-0 భారీ విజయం




జపాన్‌లో జరుగుతున్న యువ ఫుట్‌బాల్ మ్యాచ్‌లలో భారత అభివృద్ధి జట్లు (డెవలప్‌మెంట్ స్క్వాడ్స్) ఆకట్టుకునే ప్రదర్శన కనబర్చాయి. జూలై 14, 2027న కురాటే (జపాన్) వేదికగా జరిగిన పోటీల్లో భారత క్లబ్‌లు జపాన్ జే-లీగ్‌కు చెందిన జట్లతో తలపడగా, రెండు జట్లు విజయాలు నమోదు చేయగా, మరో జట్టు తృటిలో ఓటమి చవిచూసింది. రోజంతా జరిగిన మ్యాచ్‌ల్లో అత్యంత ఏకపక్ష విజయాన్ని పంజాబ్ ఎఫ్‌సీ నమోదు చేసింది. అవిస్పా ఫుకుఓకాపై 5-0 తేడాతో ఘన విజయం సాధించి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మ్యాచ్ ప్రారంభమైన మూడు నిమిషాల్లోనే సింగమయుమ్ షామి తొలి గోల్ నమోదు చేయగా, 28వ నిమిషంలో మరోసారి గోల్ చేసి జట్టుకు బలమైన ఆధిక్యం అందించాడు. తొలి అర్ధభాగం ముగిసే సమయానికి 42వ నిమిషంలో ఒమాంగ్ డోడుమ్ మరో గోల్ సాధించాడు. రెండో అర్ధభాగంలో 55వ నిమిషంలో నగారిన్ షైజా స్కోరు పెంచగా, ఇంజరీ టైమ్ (90o2)లో విశాల్ యాదవ్ ఐదో గోల్ చేసి పంజాబ్ ఎఫ్‌సీ విజయాన్ని మరింత ఘనంగా నిలిపాడు. మరో ఆసక్తికర మ్యాచ్‌లో బెంగళూరు ఎఫ్‌సీ 3-2 తేడాతో గిరావాంజ్ కిటాక్యూషుపై విజయం సాధించింది. తొలి అర్ధభాగంలో 40వ నిమిషంలో ర్యునోసుకే ఇమై గోల్ చేయడంతో జపాన్ జట్టు ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే రెండో అర్ధభాగంలో బెంగళూరు ఎఫ్‌సీ అద్భుతంగా పుంజుకుంది. 61వ నిమిషంలో రక్షిత్ రక్షిత్ ప్రియా అనిల్ సమం చేసే గోల్ నమోదు చేశాడు. ఒక స్వీయ గోల్ కారణంగా మ్యాచ్ ఉత్కంఠభరితంగా మారినప్పటికీ, 75వ నిమిషంలో సెర్టో వోర్నీలెన్ కోమ్ కీలక గోల్ సాధించాడు. చివరి నిమిషాల్లో జట్టు సమిష్టి రక్షణ ఆకట్టుకోగా, 90వ నిమిషంలో ఎండీ అర్బాష్ గోల్ చేసినప్పటికీ బెంగళూరు ఎఫ్‌సీ విజయాన్ని కాపాడుకుంది. మరో మ్యాచ్‌లో ఎఫ్‌సీ గోవా జపాన్‌కు చెందిన సాగన్ టోసుతో హోరాహోరీగా పోరాడినా 1-0 తేడాతో ఓటమి పాలైంది. మ్యాచ్ ఆరో నిమిషంలోనే జెన్ర్యూ ఓనో చేసిన గోల్ ఆతిథ్య జట్టుకు విజయాన్ని అందించింది. ఆ తర్వాత ఎక్కువసేపు బంతిపై ఆధిపత్యం ప్రదర్శించిన గోవా, రెండో అర్ధభాగంలో పలు అవకాశాలు సృష్టించినా వాటిని గోల్స్‌గా మలచలేకపోయింది. జపాన్ జట్టు క్రమశిక్షణతో కూడిన రక్షణను ఛేదించడంలో విఫలమవడంతో గోవా ఖాళీ చేతులతో మ్యాచ్ ముగించింది.

# రెండో వన్డేలో విండీస్‌ను ఓడించిన న్యూజిలాండ్



రెండో మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలిచిన న్యూజిలాండ్ ఐదు వన్డేల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. కివీస్ ఎడమచేతి వాటం స్పిన్నర్ జేడెన్ లెనాక్స్ అద్భుత ప్రదర్శనతో వెస్టిండీస్ కుప్పకూలింది. లెనాక్స్ 19 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో కరేబియన్ జట్టు 138 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం న్యూజిలాండ్ 104 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. వెస్టిండీస్‌లోని గయానా వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలుత వెస్టిండీస్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు రాణించడంతో విండీస్ ఓ దశలో 10.3 ఓవర్లకు 63/0తో నిలిచింది. ఇక్కడే అసలు కథ మొదలైంది. లెనాక్స్ అద్భుతమైన బౌలింగ్‌తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. 8 ఓవర్లలో 19 రన్స్ ఇచ్చి.. 5 వికెట్లు తీశాడు. దీంతో ఆతిథ్య జట్టు కేవలం 75 పరుగుల వ్యవధిలో 10 వికెట్లు కోల్పోయి 138 పరుగులకే ఆలౌట్ అయింది. వెస్టిండీస్ బ్యాటర్లలో జాన్ క్యాంప్‌బెల్ 43 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. వెస్టిండీస్ కేవలం 10 ఓవర్లలోనే తమ చివరి 5 వికెట్లు కోల్పోయింది. 31 ఏళ్ల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన లెనాక్స్.. తన ఏడో వన్డేలో కెరీర్‌లో తొలిసారిగా ఐదు వికెట్ల ప్రదర్శనను నమోదు చేశాడు. ఎనిమిది ఓవర్లలో 19 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో వన్డే క్రికెట్‌లో న్యూజిలాండ్ స్పిన్నర్లలో మూడో అత్యుత్తమ బెస్ట్ నమోదు చేశాడు. ఎక్కువగా టర్న్ అవుతున్న పిచ్‌పై న్యూజిలాండ్ బ్యాటర్లు కూడా ఇబ్బంది పడ్డారు. 96 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది కివీస్. ఈ సమయంలో టామ్ లాథమ్ 37 రన్స్‌తో అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు. మైకెల్ బ్రేస్ వెల్ (24) కూడా రాణించడంతో న్యూజిలాండ్.. 32.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి.. ఛేజ్ పూర్తి చేసింది. వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లలో న్యూజిలాండ్‌కు ఇది 400వ విజయం కావడం గమనార్హం. ఐదు మ్యాచులో సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్ ఏడు వికెట్ల తేడాతో గెలుపొందగా, న్యూజిలాండ్ తాజా విజయంతో సిరీస్ 1-1తో సమమైంది. మూడో వన్డే జులై 17న గయానా వేదికగా జరగనుంది. గయానా వేదికగా జరిగిన రెండో వన్డేలో వెస్టిండీస్‌పై న్యూజిలాండ్ ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. కివీస్ స్పిన్నర్ ఐదు వికెట్లతో చెలరేగడంతో ఈ మ్యాచ్ గురించి తెలుసుకోవడానికి భారత క్రికెట్ అభిమానులు ఆసక్తి కనబర్చారు. దీంతో కీవర్డ్ 2 లక్షలకుపైగా సెర్చ్ వాల్యూమ్‌తో గూగుల్ ట్రెండ్స్‌లో టాప్‌లో నిలిచింది.

# ఇంగ్లాండ్ నయా ఓపెనర్‌గా జాకబ్ బెథెల్ ప్రమోషన్..

ఇండియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగబోయే త్రీ-మ్యాచ్ వన్డే సిరీస్ కోసం క్రేజీ సమరానికి టైమ్ ఫిక్స్ అయింది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా మంగళవారం జరగబోయే ఫస్ట్ వన్డే మ్యాచ్ కోసం హోస్ట్ టీమ్ ఇంగ్లాండ్ తమ స్ట్రాంగ్ ప్లేయింగ్ ఎలెవన్ ను అఫీషియల్ గా అనౌన్స్ చేసింది. ఈ మ్యాచ్ లో యంగ్ అండ్ డైనమిక్ ఆల్‌రౌండర్ జాకబ్ బెథెల్, సీనియర్ బ్యాటర్ బెన్ డకెట్‌తో కలిసి ఓపెనర్ గా బరిలోకి దిగబోతున్నట్లు మేనేజ్‌మెంట్ కన్ఫర్మ్ చేసింది. ఈ మ్యాచ్ ఇంగ్లాండ్ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ జోస్ బట్లర్ కెరీర్ లో ఒక మైండ్ బ్లాకింగ్ పర్సనల్ మైల్‌స్టోన్ గా నిలవబోతోంది. బట్లర్ తన ఇంటర్నేషనల్ కెరీర్ లో 200వ వన్డే మ్యాచ్ ఆడబోతున్నాడు. ఇంగ్లాండ్ వైట్ బాల్ సెటప్ లో మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ అయిన జోస్ బట్లర్, ఫిబ్రవరి 21, 2012 న దుబాయ్ వేదికగా పాకిస్తాన్‌పై తన ఫస్ట్ వన్డే డెబ్యూ ఇచ్చాడు. అప్పటి నుంచి ప్రెజెంట్ వరకు వన్డే ఫార్మాట్ లో 39.11 యావరేజ్ తో ఏకంగా 5,515 రన్స్ స్కోర్ చేశాడు. ఇందులో 11 సెంచరీలు, 29 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

టీ20 సిరీస్ ను 4-0 తో క్లీన్ స్వీప్ చేసిన జోష్ లో ఉన్న ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్, లాస్ట్ నవంబర్ తర్వాత ఫస్ట్ టైమ్ వన్డే సెటప్ లోకి గ్రాండ్ గా కంబ్యాక్ ఇచ్చాడు. ఆర్చర్ తో పాటు జోష్ టంగ్ పేస్ బాధ్యతలు చూసుకోనుండటంతో గస్ అట్కిన్సన్ కు ప్లేయింగ్ ఎలెవన్ లో ప్లేస్ దక్కలేదు. ఎడ్జ్‌బాస్టన్ మ్యాచ్ తర్వాత కార్డిఫ్ (జూలై 16), లార్డ్స్ (జూలై 19) వేదికల్లో మిగతా మ్యాచులు జరగనున్నాయి. ఫస్ట్ వన్డే కోసం ఇంగ్లాండ్ అఫీషియల్ స్క్వాడ్ లో జాకబ్ బెథెల్, బెన్ డకెట్, జో రూట్, హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జోస్ బట్లర్ (వికెట్ కీపర్), సామ్ కరన్, విల్ జాక్స్, జోఫ్రా ఆర్చర్, లియామ్ డాసన్, జోష్ టంగ్, అదిల్ రషీద్ బరిలోకి దిగుతున్నారు.

బుధవారం, జూలై 15, 2026 | ప్రజావాణి | 15




## వేంకటేశ్వర స్వామిగా రాజేంద్రప్రసాద్

రాజేందప్రసాద్, శ్రీకాంత్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'మిస్టర్ మిడిల్ క్లాస్' . జి.నాగేశ్వరరావు దర్శకత్వం వహించిన ఈ సినిమా జులై 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో వేంకటేశ్వర స్వామిగా రాజేందప్రసాద్ నటించగా.. భక్తుడిగా శ్రీకాంత్ కనిపించనున్నారు.

-------

## రావ్ బహద్దూర్ అందరూ చూడాల్సిన మూవీ

### ప్రశంసలు కురిపించిన దర్శకుడు సందీప్ వంగా

ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఇటీవలే విడుదలైన 'రావ్ బహదూర్' చిత్రంపై ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా తన రివ్యూను పంచుకున్నారు. సినిమాను గొప్పగా తీసిన చిత్ర బృందాన్ని అభినందించారు. మనం సినిమాను ఎందుకు అంతగా ప్రేమిస్తామో మరోసారి గుర్తుచేసే అరుదైన చిత్రాల్లో 'రావు బహదూర్' ఒకటి. సినిమా ప్రేమికుడికి నాదొక చిన్న విన్నపం.. మీ జీవితంలోని మూడు గంటల సమయాన్ని 'రావ్ బహదూర్'కు ఇవ్వండి. కచ్చితంగా మీకు నచ్చుతుంది. అన్ని ప్రశంసలు అందుకునేందుకు దీనికి పూర్తి అర్హత ఉంది. వెంకటేశ్ మహా తక్కువ బడ్జెట్‌లో అద్భుతంగా రూపొందించారు. ఎంతో ధైర్యం, తనపై తనకు బలమైన నమ్మకం ఉన్న వాళ్లు మాత్రమే ఇలా తెరకెక్కించగలరు. ఇక సత్యదేవ్ తన నటనతో అదరగొట్టారు. ఇందులో ఎలాంటి అనవసరమైన హడావుడి లేదు, షార్ట్‌కట్‌లు లేవు. కేవలం స్వచ్ఛమైన కథ మాత్రమే కనిపిస్తుంది' అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇలాంటి సినిమాలను కచ్చితంగా సెలబ్రేట్ చేసుకోవాలని అన్నారు.

----------



# తదుపరి ప్రాజెక్టులపై నాగచైతన్య దృష్టి

### సోషల్ మీడియా ప్రచారాలను తిప్పికొట్టిన టీమ్

అక్కినేని నాగచైతన్య తదుపరి ప్రాజెక్టులపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. అధికారిక ప్రకటన ఏదీ లేకపోయినా, ఆయన కొత్త సినిమాల లైనప్ గురించి ఎంటర్‌టైన్‌మెంట్ పేజీలు, సినీ వర్గాలకు చెందిన సోషల్ మీడియా ఖాతాల్లో వరుస పోస్టులు దర్శనమివ్వ డంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఇద్దరు కొత్త దర్శకులతో చైతన్య సినిమాలు చేయబోతున్నారనే ప్రచారం హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం 'వృషకర్మ' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న నాగచైతన్య, ఆ తర్వాత పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్‌లో నటించనున్నట్లు ప్రచారం జరిగింది. మసూద చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సాయి కిరణ్ చెప్పిన కథను చైతన్య ఇప్పటికే విన్నారని, ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ బ్యానర్‌పై ఈ సినిమా రూపొందే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొట్టాయి. కథ నచ్చడంతో కేవలం తుది నిర్ణయం మాత్రమే మిగిలి ఉందని కూడా సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అంతేకాకుండా బెదురులంక దర్శకుడు క్లాక్స్ దర్శకత్వంలోనూ నాగచైతన్య ఓ కొత్త కాన్సెప్ట్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనే వార్తలు కూడా వైరల్ అయ్యాయి. 'వృషకర్మ' షూటింగ్ పూర్తయ్యాక ఈ ఏడాది చివర్లో ఆ సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశముందని పలు కథనాలు పేర్కొన్నాయి. వరుసగా ఇద్దరు కొత్త తరహా దర్శకుల పేర్లు వినిపించడంతో అభిమానులు ఈ ప్రాజెక్టులపై ఆసక్తి చూపడం ప్రారంభించారు. అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారానికి నాగచైతన్య టీమ్ స్పష్టత ఇచ్చింది. మసూద దర్శకుడు సాయి కిరణ్‌తో సినిమా ఖరారైందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని వెల్లడించింది. ఇప్పటివరకు ఇద్దరి మధ్య స్క్రిప్ట్ చర్చలు గానీ, అధికారిక సమావేశాలు గానీ జరగలేదని స్పష్టం చేసినట్లు సమాచారం. అలాగే క్లాక్స్‌తో సినిమా విషయంలో కూడా ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. కొత్త దర్శకుల నుంచి కథలు వింటున్న మాట నిజమే అయినప్పటికీ, ఏ ప్రాజెక్ట్‌కూ ఇంకా తుది ఆమోదం ఇవ్వలేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.






## తుంబాడ్-2 లో ఆలియా

భారతీయ చలనచిత్ర రంగంలో అద్భుతమైన విజువల్స్, అద్భుతమైన కథాంశంతో కల్ట్ క్లాసిక్‌గా నిలిచిన హారర్ థ్రిల్లర్ చిత్రం 'తుంబాడ్'. ఈ సినిమా సీక్వెల్ 'తుంబాడ్ 2' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించి చిత్ర పరిశ్రమలో ఒక భారీ సంచలన అప్‌డేట్ వెలువడింది. బాలీవుడ్ స్టార్ నటి ఆలియా భట్ అధికారికంగా 'తుంబాడ్ 2' చిత్రబృందంలో చేరింది. ఈ విషయాన్ని సినిమా హీరో మరియు నిర్మాత సోహుమ్ షా సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడిస్తూ ఆలియాకు ఘన స్వాగతం పలికారు. ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది.. 'తుంబాడ్ 2' లోకి స్వాగతం ఆలియా భట్. ప్రళయం రాబోతోంది' అంటూ సోహుమ్ షా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆలియాతో దిగిన ఫోటోలను పంచుకున్నారు. ఈ సినిమాలో భాగం కావడంపై ఆలియా భట్ సైతం హర్షం వ్యక్తం చేసింది. తాను మొదటిసారి 'తుంబాడ్' చూసినప్పటి నుంచి ఆ చిత్రం తన మనసులోనే ఉండిపోయిందని, ఇంతటి ప్రత్యేకమైన ప్రపంచంలోకి అడుగుపెట్టడం చాలా సంతోషంగా ఉందని ఆమె పేర్కొంది. సోహుమ్ షా, నవాజుద్దీన్ సిద్ధిఖీ వంటి అద్భుతమైన నటులతో కలిసి పనిచేయడానికి తాను ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు తెలిపింది. ఇక 'తుంబాడ్ 2' లో ఆలియా భట్ పాత్ర కేవలం అతిథి పాత్రగా కాకుండా కథను మలుపు తిప్పే కీలకమైన రోల్‌గా ఉండబోతోంది. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సీక్వెల్‌కు ఆదేశ్ ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 3, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

----



## తండ్రి విజయ్ కోసం సంజయ్ త్యాగం

### జననాయగన్ కోసం సిగ్మా మూవీ వాయిదా




విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ 'సిగ్మా'తో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విజయ్ సినిమా కోసం సంజయ్ తన సినిమాను వాయిదా వేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'జన నాయగన్' జులై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఏడు నెలల నిరీక్షణ అనంతరం వస్తోన్న ఈ సినిమా కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. దీనికి లైన్ క్లియర్ చేయడం కోసం సంజయ్ తన సినిమాను వాయిదా వేసుకుంటున్నారని సమాచారం.సందీప్ కిషన్ కథానాయకుడిగా రూపొందిన 'సిగ్మా' చిత్రాన్ని జులై 31న విడుదల చేయాలని మొదట భావించారు. 'జన నాయగన్' జులై చివరి వారంలో వస్తుండటంతో.. ఈ సినిమా విడుదలను ఆగస్టుకు వాయిదా వేసినట్లు సమాచారం. గతంలో సంజయ్ ఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. ఇది తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైన సినిమా అని చెప్పారు. ఆగస్టులో పెద్ద సినిమాలేవీ లేకపోవడంతో అప్పుడు రావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక అప్‌డేట్ రావాల్సి ఉంది. ఇక విజయ్ కుమారుడు సంజయ్‌కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కేవలం దర్శకుడిగానే కాకుండా త్వరలోనే నటుడిగా కూడా వెండితెరకు పరిచయం కానున్నట్లు సమాచారం. ప్రముఖ నిర్మాత జీకేఎమ్ తమిళ్ కుమారన్ తన సొంత బ్యానర్‌పై సంజయ్‌ను హీరోగా పరిచయం చేయనున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. విజయ్ సినిమాల నుంచి వైదొలగిన నేపథ్యంలో ఆయన కుమారుడు వెండితెరకు పరిచయం కానున్నట్లు వార్తలు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## 'తెలుగు సినిమా.. హిందీ సినిమా' ఇదేం విభజన? - అడివి శేష్



భాషల ఆధారంగా సినిమాలను విభజించే విధానంలో మార్పు రావాల్సిన సమయం ఆసన్నమైందని హీరో అడివి శేష్ అభిప్రాయపడ్డాడు. దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకునే సినిమాలను ఒకే భాషకు పరిమితం చేయడం సరైన విధానం కాదన్నాడు. దేశమంతా ఆదరించే కథలకు భాష అడ్డంకిగా మారకూడదని అభిప్రాయపడ్డాడు.ఇప్పటికీ 'హిందీ సినిమా', 'తెలుగు సినిమా', 'తమిళ సినిమా' అంటూ వేర్వేరుగా పిలుస్తూనే, మరోవైపు 'పాన్ ఇండియా సినిమా' అనే పదాన్ని ఉపయోగించడం ఆసక్తికరంగా అనిపిస్తోందని శేష్ చెప్పాడు. ఒక సినిమా దేశవ్యాప్తంగా ప్రేక్షకులతో భావోద్వేగ అనుబంధాన్ని ఏర్పరచగలిగితే దాని గుర్తింపును భాషతో ఎందుకు పరిమితం చేయాలని ప్రశ్నించాడు. కథలను భాషల గీతల్లో కాకుండా భారతీయ కథలుగా స్వీకరించినప్పుడే నిజమైన పాన్ ఇండియా సినిమా ఆవిష్కృతమవుతుందని అన్నాడు.

భాష అనేది భావాలను వ్యక్తీకరించే సాధనం మాత్రమేనని, అది ఎప్పుడూ పరిమితిగా మారకూడదని అడివి శేష్ పేర్కొన్నాడు. ఇప్పుడు ప్రేక్షకులు గతంతో పోలిస్తే ఎంతో మారిపోయారని చెప్పాడు. మంచి కథ ఎక్కడి నుంచి వచ్చినా ఆదరిస్తున్నారని, ప్రేక్షకుల ఆలోచనా విధానానికి తగ్గట్టు సినీ పరిశ్రమ కూడా మారాల్సిన అవసరం ఉందన్నాడు.సినీ సృష్టికర్తల బాధ్యత నిజాయతీతో కూడిన కథలను అందరికీ చేరేలా రూపొందించడమేనని శేష్ అన్నాడు. ఒక భాష మార్కెట్‌ను మాత్రమే లక్ష్యంగా పెట్టుకోకుండా దేశం మొత్తం సొంతం చేసుకునే సినిమాలను రూపొందించాలన్నదే తమ లక్ష్యమని చెప్పాడు.ప్రస్తుతం అడివి శేష్ నటించిన 'డెకాయిట్: ఏ లవ్ స్టోరీ' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటించింది. అనురాగ్ కశ్యప్, ప్రకాశ్‌రాజ్, సునీల్, జైన్ మేరీ ఖాన్, అతుల్ కులకర్ణి కీలక పాత్రలు పోషించారు. అలాగే 'గూఢచారి'కి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న 'జీ2' చిత్రంలో కూడా అడివి శేష్ నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, వామికా, మధు శాలిని ఇతర ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com